ఇప్పుడు... మీ చర్మ సమస్యలను కడిగి పారవెయ్యండి...
మీ చర్మానికి శుభ్రమైన, ఆరోగ్యవంతమైన నిగనిగ ఇవ్వండి.



Godrej నిమిన్

శుద్ధమైన వేపనూనె యొక్క సహజ
సద్గుణాలు కలిగినది.

నీమ్, మర్గోసా అన్న పేర్లతో పిలువబడే వేపచెట్టు, చర్మ సంబంధ సమస్యలకై
మానవజాతికి ప్రకృతి ప్రసాదించిన వరాలలో ఒకటి. వేపనూనెను క్రమం తప్పకుండా వాడితే,
అది మీ చర్మం నునుపుగా, తేటగా ఉండడానికి తోడ్పడుతుంది

గోద్రెజ్, శుద్ధమైన వేపనూనెను చేర్చి రూపొందించిన సబ్బు, నిమిన్ — మీ చర్మ
సమస్యలను కడిగి పారవేసే లగ్జరీ టాయిలెట్ సోపు. ఈ గోద్రెజ్ నిమిన్ మరింతకాలం మన్నుతుంది.
ఎందుకంటే ఇది ఇతర కొన్ని మర్గోసా సబ్బులవలె మెత్తబడిపోదు



నిమిన్ — మీ అంత శ్రద్ధగా మీ చర్మాన్ని కాపాడే సబ్బు.

CHAITRA-B G 230 TEL

తీరని లోటు

1984 అక్టోబరు 31 భారత దేశానికి చెడ్డ రోజు ఈ రోజు దేశ ప్రజలకు జరిగిన లోటు ఎవరూ తీర్చలేనిది మన ప్రియతమ నాయకురాలు స్వర్గీయ ప్రధాని, శ్రీమతి ఇందిరాగాంధీ ముఖ చిత్రాన్ని మా అబిమాన ఆంధ్రసచిత్ర వారపత్రికకు వెంటనే వేసి, నాలాంటి పాఠకురాండ్రకు కాస్త ఊరట కలిగించ మనవి

శ్రీమతి పరాగిత్ (పులివెందుల)

న్యూఢిల్లీ లేఖ

26 10 84 సంచికలో డా జయ దుబాషి గారి లేఖలో 'రాష్ట్రాల అభ్యు - కి కేంద్ర సహాయమే ప్రాతిపదికకాదని చక్కగా వివరించారు ఆచార్య తిరుమలగారి నోట్‌బుక్‌లో చెరువుమీద అలిగిన కళాకారులకే చురక వేయడం సమంజసంగా, సహేతుకంగా ఉంది కవితలు, 'వ్యక్తిగతం కూడా ఆలోచింపచేసేవిగా ఉన్నాయి ఎప్పటిలాగే ముఖ చిత్ర ముద్రణలో మీ ప్రత్యేకత ఈ వారం ముఖ చిత్రంలో కూడా కొట్టొచ్చినట్టు కన్పించింది

పణి హైదరాబాద్

◆ ◆ ◆ ◆ ◆

రాష్ట్రాలు అభివృద్ధి - కేంద్రం సహాయం గురించి డా జయ్ దుబాషీగారు చాలా చక్కగా వర్ణించారు కమ్యునిజం వ్యవస్థలో కార్మికుడు వికసించలేడు అని చక్కగా తెలిపారు

జి కరుణాకరరెడ్డి దాదితోట

శ్రావణి

శ్రావణి సీరియల్ మాకు నచ్చింది డా జయ్ దుబాషీగారి రాష్ట్రాల అబివృద్ధి - కేంద్రం సహాయం అనే వ్యాసం చాల బాగుంది

ఆర్ వేణు, మిర్యాలగూడ


కొందరైనా ఉండవచ్చు

కాకినాడ నుంచి ఉదయగారు రాసిన ఉత్తరం (ఆం స వా ప 9 11 84) చదివాను ఇందిరాప్రియ-దర్శిని గాంధీ 70 కోట్ల భారతీయులకీ ఏకైక ప్రతినిధి అని నేను అనలేదు 31 10 1984 నాడు జరిగిన ఉదంతాన్నిబట్టి ఆమెకి ఆస్థానం ఇవ్వని వారు కొంద రయినా ఉంటారని మాత్రం అనుకుంటున్నాను

గంటి రామలింగం మదరాసు

హైదరాబాద్ నోట్‌బుక్

ఈ మధ్య కొన్ని నెలలుగా హైదరాబాద్ నోట్‌బుక్ ఆంధ్ర పత్రిక పట్ల ప్రజల అభిప్రాయానికి భిన్నంగా ఉంటోంది అక్టోబర్ 26వ తేదీ వారపత్రికలోని నోట్‌బుక్ చదివాక, ఒక ప్రసిద్ధ తెలుగు పండితుడు ఇంత దిగజారిపోవడం ఆశ్చర్యం వేసింది ఆయనకు అంత అవసరం ఎందుకు వచ్చిందో మరి ఈ నోట్‌బుక్‌లో కళాకారుని విమర్శిసూ్త ఆయన



పేరు వ్రాయక పోయినా ఆ విమర్శ ఎవరిని నుద్దే-శించిందో స్పష్టంగా తెలుసూ్తనే ఉంది ప్రపంచ ప్రసిద్ధి పొందిన కళాకారు డాయన ఆయన ఎవరి దయా ధర్మాల పైన ఆధారపడిలేడు ఆయన ఆస్థాన విద్వాంసుడుగా నియమించబడిన తరువాతనే ఆయనకు ప్రభుత్వంతో సంబంధం అంతకు ముందు ప్రభుత్వంతో ఆయనకుగాని ఆయనతో ప్రభుత్వానికి గాని సన్నిహిత సంబంధం లేదు ఆ పదవిని రద్దు చేసే అధికారం ఏ ముఖ్యమంత్రికైనా ఉంది కాని ఆ విషయం ఆయనకు తెలియజేయడం ముఖ్యమంత్రి నైతిక బాధ్యత అందులోనూ కళా-కారుడైన ముఖ్యమంత్రికి కనీస ధర్మం అలా చేయక పోవడం కళాకారునికి- అందులోనూ ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్న, ప్రపంచ ప్రసిద్ధి కెక్కిన వారిని- అవమాన పరచడమే కళాకారునికి ఆత్మ గౌరవం, ఆత్మాబిమానం ఉన్నాయి కనుక యీ ముఖ్యమంత్రి ఆహ్వానిస్తే ప్రభుత్వ కార్య-క్రమాలలో పాల్గొంటానని చెప్పారు ఆ విధంగా చెప్పె ధైర్యం ఎంత మందికి ఉంది? నోట్‌బుక్ రచయితే ఇలాంటి అవమానం జగితే ఎలా వ్యవహరించేవారు?

'తత్వవేత్త, ప్రజా సేవకుడు, సంఘ సేవకుడు జనాన్ని ముందుకు నడిపారు కవి, తదితర కళా-కారులు వారికి వంత పాడారు అని వ్రాయడంలో రచయిత తమ సహజ నైజగుణాన్ని వ్యక్తం చేసా-రనుకోవలసి వస్తోంది కవులు, కళాకారులు అందరూ గులాములుగా, భజనపరులుగా ఉన్నారని చెప్పడం యదార్థాన్ని కప్పి పుచ్చడమే కాక, కవులను, కళాకారులను అవమాన పరచడమే ఈ విషయం రచయితకు నిజంగా తెలియదా?

(66వపేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు

(1938-1972)

శుక్రవారం 30-11-84

శ్రీరక్తాక్షినామ సం మార్గశిర శు అష్టమి

సంపుటము 77 : సంచిక 13

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	2-00
ఆరు మా సాల చందా	రు	5?-90
పోస్టులో ఏడాది చందా	రు	111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం విజయవాడ-520 003


విషయానుక్రమణిక

ముఖచిత్రం

'అగ్ని పర్వతం లో

విజయశాంతి

న్యూఢిల్లీ లేఖ



డా. జయధుభాషి

మాతృభాషనే వదులుకున్న మహానుభావులు

ఇండియా అంటే ఇండియాయే. భారత దేశం అంటే భారత దేశమే ఇప్పుడే గనుక రుడ్యార్డ్ కిప్లింగ్ బతికి ఉంటే ఈ రెండూ కలవనే కలవవు అనే వాడు (ఆయన తూర్పు పడమరలు కలవవని ఒక పద్యం రాశాడు) కిప్లింగ్ సమాధి ఇంగ్లాండులో ఉంది భారత దేశం, ఇండియా కలుసుకుంటున్నాయి ముందు బ్రిటిషు వాళ్ళూ! తర్వాత నెహ్రూ కుటుంబం వాళ్ళూ ఈ రెండింటినీ దూరంగా ఉంచటానికి ప్రయత్నించినా బారత దేశం నిజ స్వరూపాన్ని గుర్తించకుండా ఎవరు ఆపగలరు? నన్నడిగితే ఇండియా అనే పేరు కన్నా బారత దేశం అన్న పేరు కొంచెమే ఉత్తమమయినది ఈ దేశం అసలు పేరు హిందూస్తాన్ ఇప్పటకి 10 20, 30ఏళ్ళ అనంతరం మన దేశానికి ఆ పేరే స్థిరపడగలదని నేను సందేహం తేకుండా చెబుతున్నాను 500 సంవత్సరాల చరిత్ర యొక్క శిదిలాల నుంచి అసలు ఇండియా బయటికి వచ్చి తీరుతుంది

ఇక్కడ ఈ దేశంలో కొందరు ఉన్నారు వాళ్ళు హిందువులే కాని తాము హిందువులమని ఒప్పుకోరు పోయిన ఆదివారం ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆదివారం సంచికలో జార్జి మెనెజిస్ అనే ఆయన ఒక వ్యాసం రాస్తే వేశారు ఈయన హాస్య ధోరణిలో రాస్తూ ఉండేవాడు హఠాత్తుగా ఆయన దోరణి మారిపోయింది ఇప్పుడు గంభీరంగా రాస్తున్నారు ఆయన


ఇండియాకి పరిష్కారం ఒకటి కావాలంటున్నారు సంతోషం ఈ పరిష్కారం పని చేసేదిగా వుండాలి హిట్లర్ అన్నట్లు ఈ పరిష్కారం ఒక 'పాలక జాతి ని గురించి చెప్ప కూడదు ఇటువంటి జాతిని గురించి మాట్లాడటం అహంకారం తప్ప వేరే ఏమీ కాదు నేనూ భారత దేశం సమస్యలో అంతర్భాగాన్నే అందుకనే నన్ను వదిలి సమస్య ఏమిటని అడుగుతారు నేను హిందువుని కాకపోయినా సరే అడుగుతాను

వచ్చిన చిక్కు ఇదీ- మెనెజిస్ సయితం హిందువే నాలాంటి హిందువే ఆయన మాత్రం తాను హిందువు కానంటాడు తను ఒక ఇండియన్ అంటాడు ఇంగ్లీషులో ఈ మాట అంటే ఫరవాలేదు ఇంగ్లీషు ఒక భారతీయ భాష కాదు భారత దేశంలో ఉండే 90 శాతం ఇండియన్‌లకి ఈ భాష అర్థం కాదు ఆయన (మెనెజెస్) పోర్చుగీసు ఫ్రెంచి భాషలు వచ్చు ఆయనే ఒక ఫ్రాన్సు దేశస్తుడిని కలుసుకున్నాడనుకోండి తనని ఏ విధంగా పరిచయం చేసుకుంటాడు? ఫ్రెంచి భాషలో బారతీయులందరినీ హిందూ' అనే అంటారు కదా?

ఫ్రాన్సులో హిందువుగా చెలామణి అయ్యేవాడు ఇండియాలో హిందువు కాలేడా? మెనెజిస్ ఒక చోట ఇలాగ రాశాడు "నన్ను హిందూ క్రయిస్తవుడని పిలవండి, సికందర్ భక్తని హిందూ ముస్లిమ్ అనండి నాకు అభ్యంతరం లేదు హిందూ అంటే ఇండియన్‌తో సమానమే కాని న్యూయార్కుకి చెందిన నా స్నేహితుడు విలియమ్ లాపోర్ట్‌ని ఏమని పిలుస్తారు? అతను హైందవ మతాన్ని పుచ్చుకున్నాడు అమెరికన్ ఇండియన్ అంటారా? వీలు లేదు కదా? అతన్ని అమెరికన్ హిందూ అంటారు-ఎందుకంటే, ఆయన అమెరికా దేశస్తుడు హైందవ మతస్తుడు "

మనం ముఖ్యంగా గమనించవలసింది ఏమిటంటే మెనెజిస్ 'హిందు' అన్న మాట 'ఇండియన్' అన్న మాటతో సమానం అని ఒప్పుకుంటున్నాడు 'హిందు' అన్న మాట ఇండియన్ అన్న మాటతో సమానం అయితే (కాదని ఎవరు మాత్రం అనగలరు?) 'ఇండియన్ అన్న మాట 'హిందు'తో సమానమే కదా? సికందర్ బక్త హిందువే చాగ్లా హిందువే. మెనెజిస్ హిందువే నేనూ హిందువునే మా మతాలు ఏవయినా మేమంతా హిందువులమే నేను హైందవ పద్ధతులని అనుసరించి ఆరాదనలు చేస్తూ ఉంటాను నా మతం హైందవ మతమే కాని ఇదంతా అంత ముఖ్యం కాదు ఎప్పుడో ఆయన పూర్వీకుడు ఒకాయన హిందువుగానే అరాదనలు చేసే ఉంటాడు అయనే క్రయిస్తవ పద్ధతి ఆరాదనకి మారి ఉంటాడు ఈ మార్పు జరిగినంత మాత్రాన ఆయన హైందవ జాతికి చెందకుండా పోతాడా?ఆయన హైందవ జాతి మారదుకదా? రేపు నా కుమారుడు క్రయిస్తవ మతం తీసుకుంటే అతను హైందవ జాతికి చెందినవాడుగా కాకుండా పోతాడా?జార్జి మెనెజిస్ పూర్వీకుడు ఏసుక్రీస్తుని అనుసరించటానికి నిశ్చయిస్తే ఆయన హిందువు కాడా ఏమిటి?

మెనెజిస్ గోవా వాడు నేనూ గోవా వాడినే ఆయన త్రిస్తావో బ్రగాంచా దాకున్‌హా అన్న గొప్ప దేశ భక్తుడిని గురించి వినే ఉంటాడు ఆయన (అంటే త్రిస్తావో) గోవా వారిని జాతి రహితులుగా చేస్తున్నారంటూ ఒక కరపత్రాన్ని రాశారు పోర్చుగీసు వాళ్ళు గోవాకి చెందిన వాళ్ళని ఇండియా జాతీయ స్రవంతికి దూరం చెయ్యటానికి ప్రయత్నించారని ఆయన చాలా చక్కగా వాదించారు ఈ కర



వ్యక్తిగతం



పైకి అత్యంత గౌరవనీయురాలైన మహిళగా కనిపిస్తూ చాటుగా వ్యభిచరించే స్త్రీని గురించి తెలిసినప్పుడు ఎవరికైనా ఆశ్చర్యం సహజం షీలాడేవిన్ అనే ఆమెని ఇటీవల మన్‌హట్టన్ అపార్ట్‌మెంట్స్‌లో పోలీసులు అరెస్టు చేశారు పగటిపూట సిడ్నీబిడిల్ బ్యారోస్‌గా వ్యవహరించే ఈమె వయసు 32, న్యూజెర్సీ బిడిల్స్‌కి చెందిన గౌరవనీయమైన కుటుంబం లోని వ్యక్తి మే ఫ్లవర్ మేడమ్'గా రకరకాల వర్ణనలతో పత్రికలు ఈమె కధని ఏకరువు పెట్టాయి ఈమె నగ్న చిత్రాలని మరీ అసహ్యంగా ఉండటం వల్ల తమ పత్రికలో వెయ్యలేకపోతున్నట్లు న్యూయార్క్ పోస్ట్ వివరించింది కొన్ని పత్రికలు కొన్ని పోటోలు వేశాయి ఈమె 20మంది అమ్మాయిలతో వ్యబిచారం నడుపుతూ సాలుకి 10లక్షల డాలర్ల వ్యాపారం చేస్తున్నదట ఈ అమ్మాయిలలో మోడల్స్, సినీ తారలు కొంత మంది గృహిణులు విద్యార్థినులు ఉన్నారట ఒక్క అందమే కాక మంచి తెలివి అంతకన్నా చక్కని వాక్చాతుర్యం కల కొద్ది మంది అమ్మాయిలనే ఈమె తన వ్యాపారానికి ఎన్నుకుంటుంది వారిని మూడు వర్గాలుగా విభజించి చివరిశ్రేణి అయితే గంటకి 125 డాలర్లు మొదటిశ్రేణి అమ్మాయికి గంటకి 400 డాలర్లు వసూలు చేస్తుందట రాత్రికి వెయ్యి డాలర్లు, బోజనం సినిమా వినోదం నృత్యంతో సహా అయితే ఒక రాత్రి 10 గంటలు గడపటానికి 2వేల డాలర్లు కూడ వసూలు చేస్తుందట ఈ అమ్మాయిలు తమతో పాటు ఖాతాదార్ల సౌకర్యం కోసం బాంక్ క్రెడిట్ కార్డ్లు తీసుకువెళ్తారట వీరికి తమ సంపాదనలో 40 శాతం ముడుతుంది బరువు ఒక పౌను పెరిగితే రెండు రోజులు పని చెయ్యడానికి వీలు లేదనే నియమం ఖచ్చితంగా అమలు జరుగుతుందట ముఖ్యమైన ఖాతాదార్ల పుస్తకం ఒకటి బ్యారోస్ దగ్గర ఉంది దాంట్లో 3వేల మంది పేర్లు వాళ్ల అభిరుచులు, ఇష్టాయిష్టాలు రాసి వున్నాయి వీరిలో అధికారులు, క్రీడాకారులు అరబ్‌షేక్‌లు విదేశీ అధికారులు, సినీ నటులు సంఘంలో లబ్ధ ప్రతిష్ఠులైన ప్రముఖులు ఉన్నారు బ్యారోస్ తన దగ్గర పని చేస్తున్న అమ్మాయిలకి ఖాతాదార్లకి స్వంత ఖర్చుతో పార్టీలని ఏర్పాటు చేస్తుందట జనవరి 1వ తేదీన ఆ అమ్మాయిలు సంపాదనలో సంగం, ఆ రాత్రంతా పని చేస్తే 60 శాతం ఇస్తుంది ఇరుగు పొరుగు వారికి సహాయ పడటం, సత్కార్యాలకి విరాళాలు ఇవ్వటం బ్యారోస్ అలవాటు ఈమె స్టోన్‌లీ-బర్న్‌హామ్ బోర్డింగ్ స్కూలు వదిలిన తర్వాత మన్‌హట్టన్ పాషన్ ఇన్‌స్టిట్యూట్ ఆప్ టెక్నాలజీలో చదివి మొదటి తరగతిలో ఉత్తీర్ణురాలైంది పై చదువు కోసం వచ్చిన వెయ్యి డాలర్ల స్కాలర్‌షిప్‌ని తన స్నేహితుడు స్టీవ్ రోజన్‌స్కీతో ఐరోపా చుట్టి రావటానికి ఖర్చు పెట్టింది అతనే ఇప్పుడు ఆమె నగ్న చిత్రాలని పత్రికలకి అమ్మాడు ఆమె ఏ పని చేసినా మంచి అబిరుచి, చక్కని నైపుణ్యం కనపరుస్తుందని అతను అన్నాడట బిడిల్ బారోస్ నలుగురు ఉన్నతాధికారులు కల అటార్నీల సహాయంతో, 7 500 డాలర్ల బెయిల్‌పై విడుదలైంది ... ☐

పత్రంలో ఇండియా జాతీయ స్రవంతి అంటే హైందవ జాతీయ స్రవంతే కదా? త్రిస్తావో ఒక గొప్ప హిందువు ఆయన ఒక గొప్ప గోవా రాష్ట్రీయుడు ఆయన గోవాకి చెందిన ఒక గొప్ప బ్రాహ్మణ వంశానికి చెందిన వాడు పోర్చుగీసు వాళ్లలాగే బ్రిటిషు వాళ్ళు కూడా ఇండియన్‌లని జాతి రహితులుగా చెయ్యటానికి ప్రయత్నించారు వారి ప్రయత్నాలు కొంత వరకు నెగ్గాయనే అనాలి కొన్ని ఇండియన్ వర్గాలు తమ హైందవ జాతీయతని కోల్పోయాయి మీరు ఒక ఇండియన్ అనుకోండి, ఇండియాలో ఉంటున్నారనుకోండి మీరు మిమ్మల్ని ఒక హిందువుగా పరిగణించుకోరనుకోండి అంటే ఇండియా అనే ఈ మహత్తర సాంస్కృతిక స్రవంతికి చెందమని అనుకున్నారనుకోండి- అప్పుడు మీరు నేను ఇండియన్ జాతికి చెందిన వాడిని కాను అంటున్నారనే కదా అర్థం? బ్రిటిషువాళ్ళు జాతి-రాహిత్యం కోసం చేసిన ప్రయత్నం కొంత అయినా ఫలించినట్లే కదా? మహమ్మదీయులలో ఒక పెద్ద బాగం కూడా జాతి రాహిత్యం చెందింది ఈ బాగానికి చెందిన వాళ్ళు ఇండియా నుంచి వేరు పడిపోయారు జాతి రాహిత్యం జరిగితే ఇలాగ జరగక తప్పదు ముసల్మానుల అనంతరం బింద్రన్‌వాలే సిక్కులు వచ్చారు వీళ్ళు కూడా మహమ్మద్ అలీ జిన్నా వాడిన వాదాలే వాడి ఇండియా నుంచి విడిపోతామంటూ వచ్చారు హైందవులు కానివాళ్ళు జాతి వ్యతిరేకులు కావచ్చు కాకపోవచ్చు కాని పోయిన ఏబయి సంవత్సరాలుగా జరిగినదంతా- అందులోనూ ఈమధ్య జరిగినదంతా- వాళ్లలో ఒక పెద్ద బయాన్ని కలిగించినా ఆశ్చర్యం ఏమి ఉంటుంది? ఈ పెద్ద బయం ఏమిటి? జాతి రాహిత్యం ఫలితంగా మాతృ దేశం మరింత చీలిపోతుందన్న బయమే

భింద్రన్‌వాలే మనుషులు పంజాబులో ఎందరో హైందవులని చిత్రహింస చేశారు చంపారు పంజాబులోనే కాదు తక్కిన చోట్ల కూడాను ఇంతకీ ఈ హైందవుల నేరం ఏమిటి? వాళ్ళు హైందవులు కావటం అంతే

హైందవులు చిత్రవధలు జరిగినందుకు పగతు తీర్చుకోలేదు అయితే ఎవరో కొందరు సిక్కులు (పోనీ సిక్కులలో ఎక్కువ మందే) పంజాబులో పెద్ద భాగాన్ని బారత దేశం నుంచి వేరు చేస్తామంటే చూస్తూ ఊరుకుంటారని ఎవరయినా అనుకుంటే వాళ్ళు ఆత్మ వంచన చేసుకుంటున్నారన్న మాట భారత దేశం యొక్క విభజన విషయంలో ఆధ్వర్యం వహించిన రాజకీయవాదులలో చివరి వాళ్ళు గాంధీ నెహ్రూలు శ్రీమతి గాంధీ కూడా అంత పని చెయ్యలేదు ఇప్పుడు

మళ్లీ మెనెజిస్ సమస్యకి వస్తాను అసలు ఈ సమస్య ఏమిటో నాకు తెలియదు ఈనాడు దేశ భక్తులలాగా మాట్లాడే కొందరు గోవా క్రయిస్తవులు కొన్ని తరాలపాటు తాము ఇండియన్‌లమని చెప్పుకోవటానికి సిగ్గుపడే వాళ్ళు వీళ్ళు తమ మాతృ భాష అయిన కొంకణినే వదులుకొన్నారు తమ ఇంట్లో పని మనుషులతో మాత్రమే ఈ భాష మాట్లాడేవాళ్ళు ఈ మహానుభావులు తమలో తాము పోర్చుగీసు భాష మాట్లాడుకునే వాళ్ళు నేటి ఈ దేశభక్తులు లాటిన్ భాషలో తప్ప మాట్లాడని ఒకటి రెండు కుటుంబాలు నాకు తెలుసు! పోర్చుగీసు వాళ్ళు అక్కడ ఉన్నంత కాలమూ హైందవులము అందరమూ చచ్చినట్లు ఊరుకున్నాము గోవా క్రయిస్తవులు మాత్రం తమని సర్ రిస్బన్ పోర్చుగీసు పాలకులని మించిపోయారు నేను పంజిమ్‌లో ఒక బడిలో చదువుకుంటున్నప్పుడు ఒక పోర్చుగీసు ఆవిడ మాకు ఫ్రెంచి భాష నేర్పేది ఆవిడ పేరు ఫ్లోరా అని నాకు గుర్తు ఆవిడ నాతో వచ్చీ రాని కొంకణిలో మాట్లాడేది కొంకణిలో సంభాషణ జరపటం న్యూనతకి చిహ్నం కాదు ఈ పోర్చుగీసు అధ్యాపకురాలికి కాని స్థానిక క్రయిస్తవులు మాత్రం కొంకణి వింటే బిగుసుకుపోయే వాళ్ళు తాము కొంకణిలమని చెప్పుకోవటానికి వాళ్లకి సిగ్గుగా ఉండేది హైందవులని కొన్‌హానో అని అవజ్ఞతో పిలిచేవాళ్ళు పాశ్చాత్య ప్రభావాలకి లోనయిన హైందవేతరులు తమ పూర్వీకులు హైందవులని చెప్పుకోవటానికి సిగ్గు పడటం లేదూ?

ఏమయితేనేమి, మనది హిందూ దేశం, మనం అందరం హిందువులవే- ఏ విధంగా ఆరాధన చేసుకున్నా సరే అందరం హిందువులం కాబట్టే మనం ఈ దేశంలో ఉన్నాము ఈ దేశాన్ని ఇండియా అని పిలవండి, భారత దేశం అని పిలవండి, ఇంకేదయినా పేరు పెట్టి పిలవండి- ఇది మాత్రం హిందూస్తాన్ తప్ప ఇంకేదీ కాదు ఈ దేశం ప్రజలందరూ హిదువులే కొన్ని వేల ఏళ్లగా వాళ్ళు హిందువులుగానే ఉంటూ వచ్చారు, ఇంకా హిందువులుగానే ఉంటున్నారు ☐

సమ్మానమొద్దు దేముడోయ్!

పోస్టుమ్యాన్ యిచ్చిన కవరు విప్పి చదివిన లోకనాథానికి షాక్ తిన్నంత పనయింది తేరుకునే-లోగా లోపలనుండి వెంకాయమ్మ రివ్వున వచ్చి "ఏందయ్యోయ్ జాబొచ్చినట్టుండాదె'యాడ్నుంచి? అనడిగింది

సమాధాన మేమని యివ్వాలో లోకనాథానికి పాలుపోలేదు 'ఇప్పుడెం చెయ్యాలా!' అని ఆలో-చిస్తున్నాడు

బర్త ఏ మాటా చెప్పకపోయేసరికి యిదేదో అశుభవార్త అయి ఉంటుందనుకొని వెంకాయమ్మ స్వరం పూరించి శోకం ప్రారంభించింది

వెంకాయమ్మ శోకం అంటే అదేదో మామూలు ఏడుపు కాదు అరడజను సైరన్‌లు కలిసి ఏకదాటిగా ఘీంకరించినట్టుంటుంది

ముల్లు విరిగిన చోటనే తేలు కుట్టినంత పనయింది లోకనాథానికి, అదిరిపడి సతీమణిని ఓదార్చటానికి ప్రయత్నించాడు

ఏడవకే, నీకో శుభవార్త!'

ఆదేందో తొందరగ సెప్పు

నీ కథకి ప్రయిజు వచ్చింది' తొందరపడి అనేశాడు

ఇదుగో యిటు సూడు' నీకేమన్నా మతి తప్పిందా ఏంది' నాకు ప్రయిజు రావటమేంది, నీకు కవరు రావటమేంది, అంతా తిక్క తిక్కగా ఉందే'

వెంకాయమ్మ గద్దించింది

ఇక్కడ లోకనాదం వెంకాయమ్మల విషయం కొంత చెప్పుకోవాలి

లోకనాథం తండ్రి గ్రామ రాజకీయాల్లో తల దూర్చి కోర్టుల చుట్టూరా ప్రదక్షిణలు చేసి, సంవత్సరానికి నాలుగ ఎకరాల చొప్పున పదేళ్లలో ఆస్తి అంతా క్షవరం చేయించుకున్నాడు అంతే కాకుండా త్రాగుడు, వ్యబిచారం, పేకాటలాంటి కొన్ని అడిషనల్ క్వాలిపికేషన్స్ అతని వంశ మర్యాదను మట్టం చేశాయి చివరకు టి బి సంక్రమించి బొందె కూడ మిగలకుండ చేసింది

ఆరేళ్ల లోకనాథాన్ని తీసుకొని తల్లి అన్నయ్య పంచ చేరింది తండ్రి అతీతుడుగ లోకనాథం తయా-రయ్యాడు చక్కగా ఎం ఏ చదువు ని కాలేజి లెక్చరర్ అయ్యాడు మామయ్య ఏకైక కొమరిక వెంకాయమ్మతో వివాహమయింది

వెంకాయమ్మకు చదువు లేదు సరిగదా పాతికేళ్ళు వచ్చినా మనసు మాత్రం పదేళ్ల పాప కంటే పెరగ-లేదు


దీన్ని చేసుకొని ఎక్కడ తంటాలు పడతావురా' నువ్వు ఏదైనా సంబందం చేసుకో' అమ్మాయికి వేరే ఎక్కడన్నా చూద్దాం' అన్నాడు మామయ్య

కాని లోకనాథం కావాలనే వెంకాయమ్మను పెళ్లి చేసుకున్నాడు ధీనికి కారణం అమ్మ బలవంతం కాదు ఆస్తి కోసరం అంత కంటే కాదు పోనీ ప్రేమిం-చాడా అంటె, అసలే కాదు

మామయ్య తనను చదివించకపోతే తన పరిస్థితి ఎలా ఉండేదని తర్కించుకున్నాడు ఏ ఆధారం లేని తను ఏ శరీర కష్టం మీదో బ్రతకవలసి వచ్చేది అప్పుడు వెంకాయమ్మ సంబంధం తనకు దక్కేదా' పోనీ వేరే సంబందం చూసి వెంకాయమ్మకు పెళ్లి చేస్తే భర్త నిజంగ సుఖపెట్టగలడా? అంత ఔదార్యం, సహనం బయటవాడికి ఉంటాయని నమ్మకం ఏమిటి? అందుకే మామయ్యకు అన్ని వివరాలు చెప్పి వెంకాయమ్మ మెడలో తాళి కట్టాడు

కుమారుని ప్రయోజకత్వానికి తల్లి పొంగి-పోయింది లోకనాథం సంస్కారానికి గ్రామస్తు-లంతా సంతోషించారు పెళ్ళయి వారం రోజులు తిరక్కుండానే ఉద్యోగం వచ్చిందతనికి

అద్దె యిళ్లలో నానా యిబ్బందులు పడాల్సి వస్తుందని ఒక లక్ష రూపాయలు పెట్టి స్థలం కొని



కెప్టెన్ షేక్ మౌలాలీ

మరో రెండు లక్షలు వెచ్చించి యిల్లు కట్టించాడు మామయ్య. మొత్తం మీద లోకనాథం జీవితం ఎలాంటి ఒడుదుడుకులులేకుండా సాగిపోతుంది.

ఒక రోజు ఓ పత్రికలో "కొత్త రచయిత్రులకు సదవకాశము..." అంటూ ఒక ప్రకటన లోకనాథం దృష్టినాకర్షించింది. ఒక మహిళామండలి నిర్వహించే 'కథలపోటీ' అది. స్త్రీలే రచనలు చేయాలి. ఇంత వరకు వారి పేరు మీద ఏ రచన ప్రచురించబడి ఉండకూడదు. మొత్తము ఐదు బహుమతులుంటాయి.

ప్రకటన విషయమై లోకనాథం చాలసేపు ఆలోచించాడు. తను కూడ అడపాతడపా రాస్తుంటాడు. కొందరు పురుషపుంగవులు తమ భార్యల పేర రచనలు చేస్తుంటారని సాటి లెక్చరర్లు అనుకుంటుండగా చాలసార్లు విన్నాడు.

ఈనాటి స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇతివృత్తంగ తీసుకొని వాటికి కారణాలు వెతికాడు. పురుషులు ప్రత్యక్ష కారణమైతే స్త్రీలు పరోక్ష కారణంగ ఒక చక్కని కథను మలిచి వెంకాయమ్మ పేరు మీద పంపాడు.

దాదాపు మూడు నెలలు గడిచాయి. దాని సంగతే మరిచాడు. కాని బహుమతి సంకేతం అందాక కలవరం మొదలైంది. రచయిత్రి వివరాలు పంపమన్నారు. పంపితే ఏ గొడవ వస్తుందోనని కంగారు పడుతున్నారు.

మరో రెండు రోజుల తర్వాత పోస్టులో పత్రిక అందింది. తను వ్రాసిన కథ, వెంకాయమ్మను గూర్చి కల్పిత సంక్షిప్త పరిచయం ప్రచురించబడినాయి. లోకనాథానికి చెమటలు పట్టాయి. 'ఎవరైనా నిలదీసి అడిగితే సమాధానమేమిటి?' అనే ప్రశ్న వేధించసాగింది.

'మృత్యునీడ'

నీ కనుసన్నల నీడలో
నిశ్చింతగా
సేద తీరుతున్న
మా బ్రతుకులు-
హఠాత్తుగా
మృత్యువు వడిలోకి
విసిరివేయబడ్డాయ్-
మేమేం చెయ్యాలి తల్లీ?
మేమేం కావాలి తల్లీ?

-కొలపల్లి ఈశ్వరరావు

సన్మానమొద్దు దేముడోయ్!

నాలుగు రోజులు గడిచాయి. లోకనాథం యింటికి రోజుకో పాతిక ఉత్తరాలు రాసాగాయి. ఇతివృత్తం, సామాజిక స్థితిగతులు సహజంగ ఉన్నాయన్నారు కొందరు. భాష మధురమైతే, శైలి అద్భుతమన్నారు మరి కొందరు. చరిత్ర చిత్రణ తీరు కొత్త పంథాలో నడిచిందని కొందరు వ్రాశారు. ఇలాంటి కథలు నేటి సమాజంలో కొల్లలుగా రావాలని ప్రశంసిస్తూ ఎందరెందరో ఉత్తరాలు వ్రాశారు.

మరో పది రోజులు దొర్లాయి. ఓ ఉదయం ఎనిమిది గంటల సమయాన కాలింగ్‌బెల్ మోగింది. లోకనాథం తలుపు తెరిచి నిర్ఘాంతపోయాడు. దాదాపు డజనుకు పైగా మహిళలు వ్యానిటీ బ్యాగులు వగయిరాలతో చిరు నవ్వులొలికిస్తూ "రచయిత్రిగారున్నారండి?" అనడిగారు.

"ధ్యానం చేసుకుంటుంది... దయచేసి మెల్లగా మాట్లాడండి?" అన్నాడు.

"అందుకే అంత గొప్ప కథ రాయ కలిగారు!" అందో మహిళ.

"ఒరిజినాలిటీ కథలు రాయాలంటే వెంకాయమ్మగారిలాంటి వారికి సాధ్యం!" ప్రశంసించింది మరో వనిత.

"ఇంతకు ధ్యానం ఎంత సేపుంటుంది?" అడిగిందొకామె.

"చెప్పలేంమండీ! కనీసం గంట పడుతుంది. ఒకోసారి మధ్యాహ్నం వరకు లేవదు. వచ్చిన పనేమిటో నాతో చెప్పండి నేనామెకు చెప్తాను... వేరుగా భావించకండి!" ప్రార్ధనాపూర్వకంగా సమాధానమిచ్చాడు.

లోకనాథం పడే కంగారును అర్థం చేసుకున్నామనుకొనిన మహిళలు రెండు నిముషాల్లో విషయం తెమిల్చి వెళ్లారు. కాంపౌండు గేటు వేసి వెను తిరిగి 'అమ్మయ్య!' అనుకున్నాడు లోకనాథం.

"ఏంది సంగతి! ఆడోళ్లంతా వచ్చారు!" అడిగింది, అప్పుడే తలస్నానం ముగించి వచ్చిన వెంకాయమ్మ.

"ఏం లేదు వెంకాయ్! నీకు సన్మానం చేస్తారట. ఎంత చెప్పినా వినలేదు!" అన్నాడు.

"సన్మానమంటే?"

స్టేజి, పూలదండలు, శాలువాలు, పట్టుచీరలు, సన్మాన పత్రాలు,....వగయిరా గురించి చెప్పాడు.

అది విన్న వెంకాయమ్మ ముఖం చేటంత అయింది. లోకనాథం గుండెల్లో రాకెట్లు పరుగెత్తాయి.

"ఇంతకు ఎందుకు ఒద్దన్నావు?" భర్తనడిగింది.

అదిరి పడ్డాడు లోకనాథం.

"అదికాదే! కథ నువ్వు రాశావనుకొని నిన్ను గౌరవించాలను కుంటున్నారు... నీ పేర కథ పంపటమే మొదటి తప్పు...పదిమందిలో రహస్యం బయటపడితే అసహ్యంగా ఉంటుంది."

"నువ్వూరకుండు.... కత రాసింది నేనేనని సెప్తా!"

చెమటలు పట్టాయి లోకనాథానికి.

"సన్మానికి నేను కూడ ఒప్పుకున్నాను లే! వాళ్లంతా వచ్చినప్పుడు అదృష్టవశాత్తు నువ్వు స్నానాల గదిలో ఉండిపోయావు.ఇక జరగబోయే కార్యక్రమమంతా నే చూసుకుంటాను.... అక్కడ నిన్ను అనేకమంది చుట్టు ముట్టి...."

"నా సుట్టు మూగితే ఊరకుంటానేంది? ఒక్క తోపు తోసెయ్యనూ!" మధ్యలో అడ్డొచ్చింది.

"అబ్బ! నే చెప్పినట్లు వినవే! లేకపోతే నగుబాట్ల పాలవుతాము. పదిమందిలో పరువు పోకుండ చూసుకోవాలి!"


"మరేం సెయ్యమంటావో సెప్పు!"

"సమాజం దృష్టిలో నీవొ గొప్ప రచయిత్రివి. చాలమంది వివిధ ప్రశ్నలు అనేక విధాల ప్రశంసిస్తారు!"

"అప్పుడు నేనేం సెయ్యాల?"

ఇటీవల హైదరాబాద్, చిక్కడపల్లిలో "చైతన్య ఆర్ట్ థియేటర్స్," సాహితీ మరియు సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవ సందర్భంగా మిమిక్రీ కళాకారుడు శ్రీ సిల్వర్‌స్టార్‌ను అభినందిస్తున్న కళాభారతి శ్రీమతి జమున, డా. శ్రీమాల కొండారెడ్డి, శ్రీ పి. లక్ష్మణరావులని చిత్రంలో చూడవచ్చు.





"అదేగా చెపుతుంది! నువ్వు మాటాడకు. నీ తరఫున నేను సమాధాన మిస్తుంటాను. నీకు ఏదైనా కావాలనుకున్నా, ఏదైనా అనుమానం వచ్చినా, నావైపు చూడు. మిగిలిన తతంగం నేను చూసుకుంటాను.... మరో విషయం గుర్తుంచుకో! అక్కడ నెను చెబితే బావుండదు!"

ఏందది?"

'నీ మెడలో చాలమంది దండలు వేస్తారు వాన్నింటిని అలాగే ఉంచుకోకు. తీసి ఎదురుగా మేజామీద ఉంచు. నేను సర్దేస్తాను... ఇంకో విషయం!"

అబ్బ! ఏందయ్యా ఒకటే సొద పెడుతున్నావు!"

విసుక్కోకుండ విననే! నాకంగారు నీకు అర్థంకాదు మేజామీద కూల్‌డ్రింక్ సీసాలు పెడతారు. అది తాగకు

ఎందుకు?"

సీసా ఎత్తితే నీకు ఒక్క గుక్కకు సరిపోదు! అంతా నవ్వుతారు! బావుండదు....నీకు కావాలంటే ఇంటికి వచ్చాక నాలుగు తాగుదవు కాని!"

ఈ విధంగ వోమగామిని పైకి పంపేటప్పుడు సాంకేతిక నిపుణులు తీసుకున్నంత జాగ్రత్త వహించాడు లోకనాథం భార్యామణి సన్మాన విషయమై!

సన్మానంరోజు రానే వచ్చింది. లోకనాథం అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు. కాని భయంగానే ఉంది.

ఐదు గంటలకు కారు వస్తుంది. తయారవు" అన్నాడు

ముస్తాబయి వరండాలోకి వచ్చింది వెంకాయమ్మ. పాపిట బిళ్ల, నాగరము, చామంతి బిళ్ల, రవ్వల నక్లెసు, గజ్జెల పట్టెడ, వంకీలు, వడ్డాణం, జడకుచ్చులు, కడియాలు, వంకుల గొలుసు ఇంకా మొత్తం ఐదు కిలోలకు తక్కువ కాకండ పెట్టుకుంది.

భార్యకేసి చూసిన లోకనాథానికి అంత హడావిడిలో కూడ నువ్వు వచ్చింది. అవన్నీ అక్కర్లేదని చెబ్దామనుకున్న లోపలే కారు వచ్చేసింది. పల్లెటూళ్లో ఏ వేడుక వచ్చినా అవన్నీ పెట్టుకునే అలవాటు. ముందుగా చెప్పక పోవటం తనదే పొరపాటనుకున్నాడు.

ఇద్దరూ కారులో కూర్చున్నారు.

ఆడిటోరియం జనంతో కిటకిటలాడుతుంది. ఇంతమంది వస్తారనుకుంటే ఓపెన్ ఎయిర్‌లో సభ ఏర్పాటు చేసే వారనుకున్నారు కార్యకర్తలు.

ఒక పల్లెటూరునుండి అధిక విద్యార్హతలు లేకుండా వచ్చిన రచయిత్రి వెంకాయమ్మ ప్రతిభను ప్రశంసించనివారు లేరు. పైపెచ్చు కలంపేరు లేకుండ పాతకాలపు పేరును అలాగే పెట్టుకొని రచనలు చేయటం రచయిత్రి హుందాతనం తెల్పుతుందన్నారు. రచయిత్రి భర్తగా లోకనాథానికి కూడ స్టేజిమీద ఓ కుర్చీ లభించింది.

వెంకాయమ్మ మెడలో పాతికకు మించి దండలు పడినయి. కొంచెం బెరుకుగా ఉన్నప్పటికి ఉల్లాసంగనే ఉంది. భర్త మెల్లమెల్లగ దండలన్నీ సర్దిప్రక్కన పెడుతున్నాడు. ఫొటోలు తీస్తున్నప్పుడు ఫ్లాష్ మెరవటం కొంచెం యిబ్బందిని పించింది. రచయిత్రికి. మెల్లగా ధైర్యం చెప్పాడు భర్త.

ప్రశంసాపత్రం చదువుతున్నారు. లోకనాథం భార్య ప్రక్కనే కూర్చుని ఆమె వైపే చూస్తున్నాడు.

ఉన్నట్టుండి ఎడమచేయి చిటికెనవేలు చూపింది వెంకాయమ్మ. మెల్లగా లేచి బాత్‌రూం వైపుదారి చూపాడు.

సభలో అలజడి మొదలైంది. పరకాయించి చూశాడు. దాదాపు రెండువందల మంది ఆటోగ్రాఫ్‌ల కోసరం నెట్టుకుంటున్నారు.

> **గ మ ని క**
>
> గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు తిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది. —సం.

లోకనాథం మైకు అందుకున్నాడు."సభకు నమస్కారం! రచయితల మనస్సు చాల సున్నితంగ ఉంటుంది. వారు సదా భావనా లోకాల్లో విహరిస్తుంటారు. ఈ సభకు చాల బలవంతం మీద ఒప్పుకోవలసి వచ్చింది. మీలో నలుగురు ఆటోగ్రాఫ్‌లు సేకరించి తెస్తే మా ఆవిడ అంటే రచయిత్రిగారు తప్పక అన్నింటిమీద సంతకాలు చేస్తారు." అన్నాడు.

కరతాళ ధ్వనులు పైన సీలింగు నంటాయి. 'అమ్మయ్య! ప్రస్తుతం గండం గడిచిందనుకున్నాడు.

లోకనాథం భార్య కిస్తున్న సహకారాన్ని సభలో అందరూ తెగమెచ్చుకున్నారు. మహిళలకైతే సున్నితంగ అసూయ కూడ కలిగింది. తమ భర్తలు యింతటి సంస్కారవంతులైతే తామంతా యీపాటికి విశ్వవిఖ్యాత రచయిత్రులయి ఉండేవాళ్ల మనుకున్నారు కొందరు మహిళలు.

సన్మానం చివరి ఘట్టం వచ్చింది. రచయిత్రిని మాట్లాడమన్నారు.

లోకనాథం లేచి "ఈరోజు రచయిత్రిగారి ఆరోగ్యం ఏమంత బాగులేదు. సభ ముందుగ నిర్ణయించబడినది కనుక రావలసి వచ్చింది." అన్నాడు.

సభ్యులు వినలేదు. రెండు ముక్కలు మాట్లాడమన్నారు. వెంకాయమ్మ భర్త వైపు చూసింది. లోకనాథం తలదించుకున్నాడు.

సభలో రభస మొదలయింది "వెంకాయమ్మ మాట్లాడాలి! రచయిత్రి మాట్లాడాలి!" నినాదాలు ఆడిటోరియంలో ప్రతిధ్వనించాయి.

వెంకాయమ్మకు చెమటలు పట్టాయి. లేచి మెల్లగా మైకు దగ్గరకు వచ్చింది. గుండె దడ మొదలయింది. కాళ్ళు వణుకుతన్నయి. కళ్ళు భైర్లు కమ్మాయి. గట్టిగా మైకు స్టాండును పట్టుకుంది. అంతే మైకుతో సహా నేలమీద ధామ్మని పడిపోయింది.

రెండు గంటలు గడిచాయి. ఆసుపత్రిలో బెడ్ మీద వెంకాయమ్మ "నాకు సమ్మాన మొద్దు దేముడోయ్!" అంటూ కలవరిస్తుంది.

లోకనాథంలో పశ్చాత్తాపం నిండుకుంది. □

నిరాడంబర వ్యక్తి బాబూ రాజేంద్ర ప్రసాదు

"అజాత శత్రువు అనే పదం బాబుకు వర్తించినంతగా ఆధునిక రాజకీయకులలో మరెవ్వరికిను వర్తించదు ఆయనను చూడగానే నిండైన విగ్రహం గుబురు మీసాలు నిరాడంబరత కారుణ్యం అత్యున్నత మానవతా దృష్టి బయల్పడే కనులు కలిగిన ఒక ప్రత్యేకతను పొందిన మానవతామూర్తి యని చెప్పవచ్చు పన్నెండు సంవత్సరములు తాను అధిష్ఠించిన రాష్ట్రపతి పదవికి తన యొక్క రాజకీయ నైపుణ్యంతో హుందాతనంతో పాటు విశిష్టతను కూడా చేకూర్చిన మహానుబావులలో ఒకరు శతాబ్దాల చరిత్ర గల మన బరత భూమికి రాజ్యాంగాదినేతగా ఆయన దేశ గౌరవాన్ని, జాతి ప్రతిష్ఠతను ఇనుమడింప జేశారు

డాక్టరు రాజేంద్ర ప్రసాదు బీహార్ రాష్ట్రంలోని సారన్ జిల్లాలో గల బీరాదేయి అనే గ్రామంలో 1884 డిసెంబరు 3 వ తేదీన జన్మించినారు

విద్యార్థిగా

పువ్వు పుట్టగానే పరిమళించినట్లుగా చిన్నతనంలోనే అందరియొక్క అబిమానం చూరగొనినాడు విద్యార్థిగా నున్నప్పుడు తన విశేషమైన ప్రతిబా విశేషాలను ప్రదర్శించారు చిన్నప్పటినుంచి ఆయన మానవతా దృష్టి నిరాడంబరత్వము సచ్ఛీలత మొదలగు సద్గుణాలకే ప్రాముఖ్యత ఇచ్చారు ఆయన ఈ మూడు గుణముల వలనే భావి బారతంలో ఒక ప్రముఖ వ్యక్తి కాగలరని ఉపాధ్యాయులు బావించినారు ఆ ఆశను ఆయనగారు ఫలింప చేసినారు

రాజేంద్ర ప్రసాదు కలకత్తా విశ్వ విద్యాలయంనుండి న్యాయ శాస్త్ర పట్టాను స్వీకరించినాడు బీహార్‌లోని చంపారన్ రైతులు జరిపిన నీలి మందు సత్యాగ్రహంలో బాబు ప్రముఖ పాత్ర వహించినారు ఈ పోరాటం తరువాతనే గాంధీజికి అంతరంగికులలో బాబు ఒకరైనారు

పురపాలక సంఘాధ్యక్షులుగా

పాట్నా పురపాలక సంఘాధ్యక్షుడుగా ఆయన స్థానిక సంస్థలు ఆదర్శంగా ఎలా నిర్వహించబడాలో నిరూపించారు 1934 లో కాంగ్రెస్ సంస్థకు ఆయన చేసిన సేవలకు గాను బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ మహాసబకు ఆయనను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఆ సంవత్సరం ఆయన దేశమంతా పర్యటించి కాంగ్రెసు సందేశాన్ని ఊరూరా వాడ వాడలా వినిపించారు


1934 లో వచ్చిన బీహారు భూకంపం సందర్భంలో ఆయన బాధితులకు ఎనలేని సేవ చేశారు ఇల్లు వాకిళ్ళు, గొడ్డూ, గోదా కోల్పోయి నిరాశ్రయులై అల్లాడుతున్న వేలాది ప్రజానీకానికి ఆయన ఉపన్యాసాలు సేవా సక్తి ఉపశమనంతో పాటు ధైర్యాన్ని కూడా కలిగించాయి నిరాశ్రయులై హాహాకారాలు చేస్తున్న భూకంప బాదితులకు పునరావాస కార్యక్రమానికి విరివిగా విరాళాలివ్వాలని ఆయన చేసిన విజ్ఞప్తి విని దేశం నుంచి ధన వర్షం కురిసింది భూకంప బాదితుల పునరావాస కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మహనీయుడు ఈయన

కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎప్పుడు ఖాళీ వచ్చినా అజాత శత్రువైన రాజేంద్ర ప్రసాదే తాత్కాలికంగా ఆ బాధ్యతను స్వీకరించేవారు 1939 లో శ్రీ సుబాష్ చంద్రబోసు కాంగ్రెసు పదవికి రాజీనామా చేసినప్పుడు 1947 లో ఆచార్య కృపలాని రాజీనామా చేసినపుడు కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించి విజయవంతంగా నిర్వహించారు

గాంధీజీ నాయకత్వాన రాజేంద్ర ప్రసాదు అనేకసార్లు జైలుకు వెళ్ళి పెక్కు సంవత్సరములు కారాగార శిక్ష అనుభవించినారు

రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడిగా

1946 లో రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడి, ఆ పదవిని అత్యంత



ప్రతిభావంతంగాను, దక్షతతోను నిర్వహించి ఈ దేశ చరిత్రలో శాశ్వతమైన స్థానాన్ని సంపాదించుకున్నారు


దేశాధ్యక్షుడిగా

1950 జనవరి 26 వ తేదీన ఇండియా రిపబ్లిక్‌గా అవతరించినది అత్యంత ప్రతిబా విశేషాలతో రాజ్యాంగ పరిషత్తు అధ్యక్ష పదవిని నిర్వహించిన రాజేంద్ర ప్రసాదునే ఈ పదవిని అధిష్ఠించాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్ణయించినది 1950, 1952 1957 సంవత్సరాలలో వరుసగా మూడు సార్లు ఆయన బారత రిపబ్లిక్ అధ్యక్ష పదవిని అలంకరించినారు తన తరువాత ఆ పదవిని అధిష్ఠించే వారికి మార్గదర్శకంగా వుండ గల అనేక ఉత్తమ సంప్రదాయాలను ఒరవడులను ఆయన నెలకొల్పారు సుమారు పన్నెండు సంవత్సరాలు బారత రాజ్యాంగ ఆదినేతగా ఆయన ప్రధాని నెహ్రూకు సలహాదారుగా తోడు నీడగా ఉన్నారు

పదవి విరమణ చేసిన డాక్టరు రాజేంద్ర ప్రసాదును కొత్త రాష్ట్రపతి భారత రత్న బిరుదుతో ఘనంగా సత్కరించారు

రాజేంద్ర ప్రసాదు నిజంగా బారత రత్నమే ఆయన 1963 ఫిబ్రవరి 28 న ఈ భూమి నుండి మనలను విడిచి వెళ్ళినారు ఆయన ఒక అసమాన స్వాతంత్ర్య యోధుడుగా, రాజనీతిజ్ఞుడుగా, మహా మనిషిగా మన బారత జాతి కలకాలం స్మరించుకో గలదు

—మువ్వల ఉమా మహేశ్వరరావు



బోర్న్‌విటాతో పెరిగే ప్రాయం యిది యిక

వాళ్ళు మిమ్మల్ని మెచ్చుకునే రోజొకటి వస్తుందిక!

పెరిగే వయస్సులోని పిల్లలు మరే మాల్టెడ్ ఆహార పానీయమూ కాకుండా బోర్న్‌విటాయే ఎందుకు కావాలంటారు? రెండు తరాల్లోని తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలకి యిక మరేదీ కుదరదని ఎందుకు పట్టుబడతారు?

కేవలం ఘుమ్ అనిపించే రుచి మాత్రమే కాదు. మరి కేవలం బోర్న్‌విటా పేరు చూసీ కాదు. ఉంది అందులో మరేదో. ఉంది యింకా మరెంతో. అదే మరి బోర్న్‌విటా, పెరిగేందుకు తోడ్పడే ఆహార పానీయం.

క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా
పిల్లలు సరిగ్గా పెరగడం.
అందుకే మరి బోర్న్‌విటా యివ్వడం.



OBM/3784 TEL

సీరియల్

కౌగితప్ప పడవలు

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

రామారావు కొత్తవలస స్టేషను నుండి జయలక్ష్మితో మాట్లాడుతూ స్టేషనుకు దగ్గరలోనే ఉన్న ఆమె ఇంటికి చేరేడు ఇంట్లోని వాళ్లందర్కి ముందుగానే తెల్సిపోయింది ఇంటికి అక్క స్నేహితుడు ఓ ముఖ్యమైన అతిథి వస్తున్నాడని వాళ్లంతా శుభ్రమైన బట్టల్ని కట్టుకుని వేచి ఉన్నారు

ఇతను మా నాన్నగారు- ఇతను నాతో విశాఖపట్నంలో టెలిఫోను ఆఫీసులో పని చేస్తున్నారు- రామారావుగారు

నమస్కారమండి

మీ ఇంటి పేరు ఏమిటి బాబూ?

కొల్లేటి వారండి- మాది కంటకాపల్లి గ్రామం మా నాన్నగారు కొల్లేటి జనార్ధనయ్యగారు మీకు తెల్సుననుకుంటాను

"పేరు విన్నానుగాని పరిచయంలేదు

ఈమె మా పెద్దక్కయ్య కమలమ్మ- మాకు తల్లి కూడ ఈమె అని ఎంతో అనురాగంతో అక్కయ్యను పరిచయం చేసింది జయలక్ష్మి

నమస్కారమండి

అలా తమ్ముడు కృష్ణని చెల్లెలు సుమతిని పరిచయం చేసింది వాళ్ల చదువులను తెల్సుకున్నాడు

మంచి పని చేసేవు- ఈ బి ఏ -బి కాంల కన్న పోలిటెక్నిక్ చదవు చాల ఉత్తమం అంత ప్రయాసపడకుండ ఉద్యోగం దొరుకుతుంది మనకు స్టీలు ప్లాంటువస్తే అందులో టెక్నికల్ వాళ్లకి మంచి అవకాశాలుంటాయి అని కృష్ణరావుని మెచ్చుకున్నాడు

ఏమమ్మా సుమతి ప్రయివేటుగ ఇంటర్మీడియెటుకి కట్టకూడదు? శ్రద్ధగచదువుతే బి ఏ కూడ పాసవొచ్చు

జరిగిన కథ 4 : రామారావు చెల్లెలు పార్వతి పెళ్లి మోహన రావుతో కుదురుతుంది జయలక్ష్మి రామారావుని తన ఇంటికి ఆహ్వానిస్తుంది

నాకు చదవాలని లేదండి ఇంతకీ చదివి ఏం ప్రయోజనం?

"మీ అక్కగారిలా ఉద్యోగం చెయ్యొచ్చు

"నాకు భయమండి- అక్కయ్యలా ధైర్యంగ అంతమంది మొగాళ్ల మధ్యన కూర్చుని ఉద్యోగం చెయ్యలేనండి

జవాబుగా రామారావు నవ్వేడు

"రామారావుగారు! మా చెల్లెలికి చదువబ్బలేదు అందుకే స్కూలు ఫైనల్ అవగానే మాన్పించేసేం ఎక్కడేనా మంచి వరుడుంటే చూడండి త్వరగాపెండ్లి చేసి ఇంట్లోనుంచి తరిమేద్దాం

"పో అక్కా , అని బోలెడంత సిగ్గు పడిపోయి మరోగదిలోకి పోయింది అందరితో మాటలయేక భోజనానికి కూర్చున్నారు

"నువ్వు కూర్చోవే జయా అని కమలమ్మ అంది

"లేదు నేను తరువాత బోజనం చేస్తాలే అని జయలక్ష్మి తనూ ఆప్యాయంగ వడ్డన చేయడం మొదలెట్టింది

"ఏమండీ ఇన్ని వంటకాలు చేసేరు జయలక్ష్మిగారు ఏ ఆర్భాటం లేక సాధారణమ్మైన బోజనం పెడ్తామని మాటిచ్చేరు మరి మీరేమో చాలా శ్రమ తీసుకుని ఇన్ని చేసి పెట్టేరు

ఎన్నని? అతిది వచ్చినప్పుడు ఒక స్వీటు, హాటు లేకుండ పెట్టడం ఎలా- ఫరవాలేదు ఈ వంటకాలు చేయడంలో మా జయ సహాయం చేసింది శ్రమేమిలేదు- తీసుకోండి

కమలమ్మ తల్లిలా కొసరంటు అతడు వద్దంటున్నా బలవంతంచేసి మరీ వడ్డించింది రామారావు వాళ్ల ఆప్యాయతకు సంతోషించేడు

జయలక్ష్మి తండ్రి కుటుంబరావు మదిలో ఓ ఆశ వెలిగింది అబ్బాయి చూస్తే చాలామంచివాడు ఇద్దరు ప్రేమించుకున్నట్టున్నారు సాదారణంగ ప్రేమ వివాహాలకు కట్న కానుకల ప్రశక్తి ఉండదు ఇద్దరు వివాహం చేసుకుంటే బాగుంటుంది - అన్నబావన కల్గింది

వెను వెంటనే చిన్న ముల్లు గుచ్చుకుంటున్నట్లయింది జయలక్ష్మి పెండ్లి చేసుకుని అత్తవారింటికి పోతే ఈ ఇల్లు గడిచేదెట్లా? ఆమె జీతంపైనే ఈ కుటుంబం బ్రతకుతుంది అందుచేత జయలక్ష్మి ఇప్పుడు-వివాహం చేసుకుందికి వీలులేదు తను అనుమతించకూడదు తనతో ఆ ప్రస్తావన జయలక్ష్మిగాని, రామారావుగాని తెచ్చినప్పుడు తను ఖచ్చితంగా చెప్పేయాలి ఇప్పట్లో వీలులేదని తన కొడుకు కృష్ణ ఉద్యోగం సంపాదించి ఈ కుటుంబ భారాన్ని స్వీకరిస్తేగాని తను జయలక్ష్మి పెండ్లికి అంగీకరించ-లేడు

చిన్న వయస్సులోనే వైదవ్యం పొంది కొడుకుని తీసుకొని పుట్టింటిలో గడుపుతున్న కమలమ్మను ఆమె చక్కదనాన్ని ఆమె అమృతంలాంటి-హృదయాన్ని గమనించిన తరువాత, ఆమెయందు సానుభూతితో రామారావు కండ్లు చెమర్చేయి కృష్ణరావు శ్రద్ధ, మాటల్లోతీరు, పెద్దవాళ్లయెందు అతడు వ్యక్తపరుస్తున్న గౌరీవాబిమానాలు చూసేసరికి రామారావుకి నమ్మకం కుదిరింది- తన తమ్ముడిలా జులాయి మనిషికాడని చాలాతెలివైన వాడని ఏనాటికైన మంచి ఉద్యోగాన్ని పొంది ఈ కుటుంబాన్ని సంరక్షిస్తాడని ఆ అమ్మాయి సుమతి అందమ్మైన పిల్లగాని స్థిమితం తక్కువ ధైర్యంగా ఎదురు ఉండి మాట్లాడటంలేదు- ఎందకో జంకుతుంది అంత సిగ్గెంధుకు? రామారావుకి సుమతి అర్ధంకాలేదు ఆ చిన్నపిల్లడు మురళి ఆ తల్లి ఆశాదీపం పాపం! కొందరి బ్రతుకులు ఏ ముద్దూ ముచ్చట లేకుండా గడచిపోవలసిందే ఆనందదాయకమ్మైన విషయమేమంటే ఆ చిన్నపిల్లడు మురళి అంటే అందరికి ఆప్యాయతే

ఆ తండ్రికి ఆ కుటుంబం మీద అంత శ్రద్ధ ఉన్నట్టు కనిపించడంలేదు ఏదో జీవితం గడిచిపోతుంది- గడిచిపోనీ అన్న దోరణి స్పురిస్తుంది పెద్దతనంలో బార్యలేకపోతే కొందరి బ్రతుకులు ఇలాగే గట్టిపడిపోతాయి ఆర్ద్రత లోపిస్తుంది హృదయం కుచించుకుపోతుంది జీవితంలో రక్తి, ఉత్సాహం లోపిస్తుంది

అందరికి రామారావు బాగానచ్చేడు ఎవరో దగ్గర బంధువు వాళ్ళింటికి-వచ్చి ఆతిధ్యాన్ని పొందినట్లయింది ఆ ఇంట్లో అందరికి

8

అమ్మా! ఈవిడే నేను చెప్పిన జయలక్ష్మిగారు– ఇన్సూరెన్సు ఆఫీసులో పని చేస్తున్నారు'

"నమస్కారమండి

"రా అమ్మా రా– లోన గదిలో కూర్చుందాం. అని ఎంతో ఆప్యాయతతో కామేశ్వరమ్మ జయలక్ష్మిని లోనికి తీసుకునివెళ్ళింది ఆమెకూతుర్లు ఆమె వెంట వెళ్లేరు కూతూహలంతో



తెలుగు సానెట్లు-3

తిమిరపథం

రాత్రి తర్వాత రాత్రిగా ఒకే దీర్ఘ ధ్వాంతం
సన్నగానైనా కరుణించదు వేవెలుగులపగలు....
సంకుల జలద పటవిఘూర్ణితమై సమసిన పగలు...
రెండు గంభీర విషాద గీతాల భీతి నడుమ
పీలగా తారట్లాడే ఆనంద తంత్రీ స్వనం సొమ్మసిల్లింది
సాయుధ భయంకరులు కింకరులు భటులతో
మత్త కంజర యూధ ఘీంఘీంకార్భటులతో
శత శతఘ్నులు క్రక్కు అగ్ని గీలల భంగి
ప్రళయ తాండవ భీషణోల్లాసములతో
విద్యుధాఘాల చటుల దుస్స్వప్నాలు!
శోకార్తమై ధరణి దిశలతో మొరబెట్ట
దిశలు జారెను దిగంతాల అగడ్తల యిరుల...
భీకరార శకలు షదుర్గాంత మార్గాల
పీగకోనడవాలి ఇప్పుడే ముందుకే!

—సోమసుందర్

కాగితపు పడవలు

'ఈమె నా పెద్దకూతురు సుభద్ర, నా రెండవకూతురు పార్వతి—ఇద్దరు స్కూలు ఫైనలు పాసయ్యేరు ఈమె నాఆఖరుపిల్ల కనకం

తీరుగానున్న ఆ పిల్లల్ని చూడగానే జయలక్ష్మికి ఆదరణ కల్గింది పెద్దకూతురు సౌమ్యురాలని రెండవది కాస్త గడుసుదని మూడవది చదువు-మీదతప్ప దేనియందు ఆసక్తిలేదని వాళ్ల మాటల్నిబట్టి తెల్సుకుంది జయలక్ష్మి

'మీ అబ్బాయి వెంకటరమణ ఏడి?

అప్పుడేగదిలోకివచ్చిన రామారావు- వాడ సంగతి నేను మీకు వివరంగ చెప్పలేదనుకుంటాను వాడో పెద్ద పొలిటీషియన్ ఈ ఊరి గొడవలేగాక పక్క గ్రామాల్లో గొడవల్లోనూ వాడుకల్పించుకోవల్సిందే చదువుమీదతప్ప అన్నింటియందు వాడికి ఆసక్తే మా ఇంట్లో బోజనంతప్ప మిగతావన్నిపైనే మా ఇంట్లో ఆ వేళకే దొరుకుతాడు నవ్వుతూ చెప్పేడు అక్కడున్న అతడి చెల్లెళ్లు నవ్వుకున్నారు

రామారావు తల్లిని బయటకు పిల్చేడు

ఆ అమ్మాయికి ఏదైనా టిపిను కాపీ ఇచ్చేవా—వర్కిమాటలేనా!

కామేశ్వరమ్మ గడుసుగ కొడుకు ముఖంలోకి చూసింది

నీకేం ఎటూకాని వేళప్పుడు వస్తే కాపీలు టిపిన్లుఎలా వస్తాయను-కున్నావు?

రామారావు గతుక్కుమన్నాడు ఆమె దోరణికి

వాళ్లింట్లో నాకు పిండివంటలతో భోజనం పెట్టేరు తెల్సా— నువ్వు కాఫీ కూడ ఇవ్వలేనంటున్నావు

ఏమిటో నురా— ఆ అమ్మాయి మాటలు తీరు నాకంత నచ్చడంలేదు

రామారావు మనస్సు చివుక్కుమంది తను ఎంతో గౌరవిస్తూ తన మనస్సులో స్థానమిచ్చిన జయలక్ష్మిని తల్లి అలా అనడం బాదగానే ఉంది

అదేమిటమ్మా అలా అంటున్నావు ఆ అమ్మాయి చాలా మంచిది ఉత్తమురాలు ఆ కుటుంబ బారమంతా ఏ విసుగులేకుండాతను ఒక్కర్తే భరిస్తూంది పిల్లలందర్ని తల్లిలా చూసుకుంటూంది

తల్లి ముభావంగ— అయితే ఇప్పుడేమంటావు?" అంది

కాస్త కాఫీయేనా ఇవ్వమ్మా— ఆమె ఏమనుకుంటుంది చెప్పు?"

సరేలే ఏదో చేస్తాలే— నువ్వెళ్ళి నాన్నగారు పొలం మీద ఉంటారు ఒకసారి వెంటనే నేనురమ్మన్నానని చెప్పు. అని కొడుకుని వీధిలోకి పంపింది

జయలక్ష్మిమాట, తీరు చాలా పొందికగ ఉంటాయి ఆమె మంచి మనసు ఆమె ప్రతిమాటలోను ప్రతిబింబిస్తుంది అట్లాంటిది అమ్మఅలా అనేస్తుంది ఏమిటి? జయలక్ష్మి అందరికి తప్పక నచ్చుతుందని, అందరు ఆమెను ఎంతో ఆదరిస్తారని తను ఆశించేడు— గాని అమ్మకు నచ్చ-లేనట్లుందే— ఇలా ఏవేవో తలపోస్తు పొలం వైపుకి వెళ్లేడు రామారావు అతడు తిరిగివచ్చి ఇంట్లోని ఆ దృశ్యం చూసేసరికి నిర్ఘాంత పోయేడు

జయలక్ష్మి ఒక కుర్చీలో కూర్చునుంది ఆమె ముందు ఓ స్టూలువేసేరు ఒక ప్లేట్లో నాలుగు జిలేబీలు రెండు కాజాలు మరో ప్లేట్లో ఇంట్లో చేసిన వంకాయబజ్జీలు పెట్టియున్నాయి తన తల్లి కామేశ్వరమ్మ ఎంతో ఆదరంతో— తినమ్మా— ఈపాటిదానికే— కనీసం మా తృప్తికేనా అన్నీ తినేయాలి అసలు నిన్ను ఈ రాత్రికి ఉండమనిచెప్పి భోజనం పెడ్తామను-కున్నాను గాని నువ్వేమో రేప్రొద్దున్న ఆఫీసుకు పోవాలంటున్నావు సరే మరో ఆదివారం తప్పకవచ్చి రోజంతా గడపాలి ఈ ఇల్లు పరాయి ఇల్లేమీకాదు— ఏమోనమ్మా నిన్ను చూసిందగ్గర్నుండి— నువ్వు మా పిల్లల్లో ఒకర్తివేనన్న భావన కల్గుతుంది

ఇలా ఏమేమో తల్లి చెప్పుకుంటూ జయలక్ష్మిచేత అవన్ని ప్రేమతో తినిపిస్తుంటే రామారావు హృదయం తేలికైంది అయితే అమ్మ తనని ఏడిపించడానికి అలా అని ఉంటుందని రామారావు గ్రహించి సన్నగా నవ్వుకున్నాడు

రామారావు చెల్లెళ్లు కుతూహలంగా జయలక్ష్మిని గమనించేరు ఆమె తమ అన్నకు కాబోయే బార్యగా వాళ్లు ఊహించుకున్నారు జయలక్ష్మి చక్కగా నుంది మాటలు చాలా తియ్యగా, సౌమ్యంగా నున్నాయి ఆమెవదిన అయితే చాల బాగుండును అని మనసులో కోరుకున్నారు

ఆఖరికి మనస్సులోని మాట కనకం అనేసింది

ఏమండి మిమ్మల్ని ఏమని పిలవమన్నారు, అని పెంకిగా అడిగింది జయలక్ష్మి ఆశ్చర్యంగా చూసింది

నిన్ను నేను కనకం అని పిలుస్తాను నువ్వు నన్ను జయలక్ష్మి అని పిలు

ఊహు! అలా పిలవడం నాకు బాగులేదు ఎవరో పరాయివాళ్లను పిలిచినట్లు ఆ పిలుపేమిటి? మీరు అనుమతిస్తే 'వదినా అని పిలుస్తాను

మిగతా ఆడపిల్లలు వంతపాడేరు మేము అలాగే పిలుస్తాము

జయలక్ష్మి ముఖం సిగ్గుతో ఎర్రనైంది రామారావు గదిలోనుంచి పారిపోయేడు జయలక్ష్మి కాస్సేపటికి తేరుకుని—

అలా పిలవకూడదమ్మా— వరసలు పెట్టకూడదు అంది

పార్వతి అందుకుంది అందులో తప్పేమిలేదే వదినా అని పిలచినంత-మాత్రాన మా అన్నకు భార్య అని అర్థం రానక్కర్లేదు మీ నాన్నగారు మా అమ్మకు సోదరుడనుకుందాం అప్పుడు మీరు మామ కూతురు వదినేగా అయేది

అమ్మ పెంకీ— నీకు పెళ్లైతేగాని ఈగడుసుదనంపోదు అని హాస్యంగా ఆ సంఘటనను మార్చేసింది జయలక్ష్మి

తరువాత కబుర్లు పార్వతి పెండ్లి వైపుకు పోయేయి

మా పార్వతి అదృష్టమనుకో అమ్మా ఈ సంబంధం కుదరడం అబ్బాయి బహుయోగ్యుడు బుద్ధిమంతుడు పెద్ద చదువు చదువుకుని మంచి ఉదోగం చేస్తున్నాడు నెలకు ఏడువందలకు పైగానే జీతం వస్తుంది వాళ్లది

లంకంత కొంప పెద్దాపురంలో మావారు వెళ్ళి చూసొచ్చేరు ఎటొచ్చి పెండ్లి-కొడుకు తల్లే కాస్త గయ్యాళి వియ్యంకుడు అబ్బాయికిమల్లే బహు నెమ్మదస్తుడు కొన్నాళ్ళుపోతే మా పార్వతి మంచితనం పనితనం తెలుస్తే అత్తా కోడళ్ళు ఒకటైపోతారన్న నమ్మకం నాకుంది

కామేశ్వరమ్మ గుక్క త్రిప్పుకోకుండా ఆ సంబంధం కుదిరినందుకు తన ఆనందాన్ని వ్యక్తపరిచింది మధ్యతరగతికుటుంబాలకి పిల్లకి పెండ్లి కుదరడంకన్న గొప్ప అదృష్టం ఏం కల్గుతుంది!

ఇంతలో పొలం నుండి జనార్ధనయ్య వచ్చేడు

ఈ అమ్మాయి జయలక్ష్మి విశాఖపట్నంలో అబ్బాయి పక్క ఆఫీసులో పనిచేస్తుంది అబ్బాయి స్నేహితురాలు అని కామేశ్వరమ్మ జయలక్ష్మిని తన భర్తకు పరిచయం చేసింది ఆ సరికి రామారావు అక్కడే ఉన్నాడు

"అమ్మా మీ తండ్రిగారి పేరేమిటో – మీదేవూరు?

'మాది కొత్తవలసండి– మా తండ్రిగారి పేరు కుటుంబరావు'

"ఆయిల్ మిల్లులో పెద్ద గుమాస్తాగా పని చేసేవారు ఆ కుటుంబరావు-గారేనా?

'అవునండి

"మీ నాన్నగారు బహు యోగ్యులమ్మా– నే నెరుగుదును అతనికి నాకు పెద్ద పరిచయం లేదనుకో ఏ ఆఫీసులో పని చేస్తున్నావమ్మా?

ఇన్సూరెన్సు ఆఫీసులోనండి'

సంతోషం"

'మన పార్వతి పెండ్లికి సహాయం చెయ్యమని చెప్పేను,' అన్నాడు రామారావు తనూ ఏదో మాట్లాడాలికదా అని

నేనే సహాయం చేస్తానన్నాను వడ్డనలో నేను ఎక్స్‌పర్ట్‌ని" అందరూ నవ్వుకున్నారు

తరువాత జయలక్ష్మిని బస్సు ఎక్కించి వచ్చేడు రామారావు

పార్వతి అన్నగదిలోకి వచ్చి– అన్నయ్యా! వదిన చాల బాగుంది, అంది

ఏమిటా మాటలు– ఇంటికి ఆడపిల్ల రాగానే వరుస కట్టేయడమేనా? తప్పుకాదు?

అలాగా– అయితే మనింటికి మీ ఆఫీసులో పని చేస్తున్నమరో ఆడపిల్లను తేగలవా? అప్పుడు నా తప్పు తెల్సుకుంటాను'

రామారావు మరి జవాబు చెప్పలేక పోయేడు

పోనీవ్ అన్నయ్యా– నిన్ను ఇబ్బంది చెయ్యడమెందుకు మరి కొన్నాళ్ళు వేచి చూస్తాం అప్పుడు నువ్వే మమ్మల్ని ప్రాధేయపడవల్సి వస్తుంది

దేనికి!

"అమ్మా నేను జయలక్ష్మి చాలా రోజుల నుండి ప్రేమించుకుంటున్నాం ఇప్పుడు వివాహం చేసుకుందా మనుకుంటున్నాం చెల్లెలు పెండ్లి అన్న అడ్డంకు తొలగింది కదా మా పెండ్లి చేయండి అని'

"అడ్డంకు ఎక్కడ తొలగి పోయింది ఇంకా సుభద్రపెండ్లి కావాలి తరువాత కనకం పెండ్లి కావాలి– అప్పుడు నీ పెండ్లి సంగతి'

'చూడు అన్నయ్య, అందరి పెండ్లి అయేక నువ్వు ముసలి అయిపోతావు అప్పుడు ఈ జయలక్ష్మి కాదు కదా ఎవ్వరూ నిన్ను చేసుకోరు

పోతే పోనీ హాయిగా ఒకడ్ని ఉంటాను

చాలులే కబుర్లు నా పెండ్లి ఇంకా సెటిల్ అయిందో లేదో ఇంటికి ఓ స్నేహితురాలనుతెచ్చి అమ్మకు, నాన్నకు పరిచయం చేసేవు– అదంతా ముందు ప్లాను కాపోతే మరేమిటి చెప్పు?

చూడమ్మా పార్వతి! నీపెండ్లి గొడవేదో నువ్వుపడు– నాపెండ్లి గొడవ నాకు వదిలేయి

'అదెలాగవుతుంది నా పెండ్లి గొడవ నువ్వుతీసుకుని కష్టపడి సెటిల్ చేసేవు మరి మేము నీ పెండ్లి సెటిల్ చేయొద్దూ?

ఏమిరా ఏమి గొడవపడుతున్నారు? అంటూ కామేశ్వరమ్మ ఆ గదిలోకి వచ్చింది

స్మృతిగా మిగిలిన పుణ్య ఫలం

ఘర్ష సాహసాలలో నేతాజీ-
ప్రజా హృదయ చౌర్యంలో నెహ్రూజీ
సాత్విక హింసలలో బాపూజీ-
త్యాగ నిరతిలో ధీరోదాత్తతలో
అతి రథ మహారథులందరినీ
తనలోనే నిలుపుకున్న అద్భుత శక్తి
ఆమె ఆమె ప్రియేందిర!
జీవితమే ఒక సమర స్థలిగా
భారత రాజకీయ రంగాన
అరి వీర భయంకరయై
వెలుగొందిన అమర దీప్తి
స్వతంత్ర భారతి మురిపెంపు ముద్దు బిడ్డ
ఆమె ఆమె భారతేందిర!
సద్య నవనీత సమమైన
హెంతు మనము-
మధుర పరిష్కృత ప్రియ వచనం
... తర కమనీయ భాషణం

ఆమె వాక్కు- భారతావనికి బ్రహ్మ వాక్కు
ఆమె ఆమె అమరేందిర!
రాజకీయ సమరాంగణాన అగ్రేసరియై
ఒకటిన్నర దశాబ్దాలకు పైగా
శాంతి సముపార్జనకు బద్ధ హృదయమై
బాహ్యాంతర్ శత్రు శక్తులతో
నిర్విరామ పోరాటం నెరపిన
దిగంత విశ్రాంత కీర్తి
ఆమె ఆమె 'విజయేందిర
భరత జాతి కీర్తి చంద్రికలు
దిగ్ దిగంత పరివ్యాప్తం చేసిన
శాంతి దూత- ఆశాజ్యోతి
మహోన్నత రాజనీతిజ్ఞ
ఆమె ఆమె సాహసేందిర!

ఆమె వ్యక్తి కాదు- మహా శక్తి
ఆ మహా శక్తినే- జాతి సర్వస్వాన్నే
కాటు వేసింది మతోన్మాదం-
యావత్భారతాన్ని శోకానల కీలల్లో పడత్రోసి-
బాపూజీ, జవహరల దివ్య సన్నిధికి
పయనించింది మన ప్రియతమ!
నేడు భరత మాత ముద్దు బిడ్డను కోల్పోయి
ఆక్రోశిస్తోంది-
శాంతి దూతను పోగొట్టుకొని
యావత్ప్రపంచమే ఖిన్నమైంది-
జాతీయ పతాకం కాదు కాదు
మన విజయ పతాకమే తల ఎత్తుకోలేక
అవనతమైంది
మత పిశాచుల మారణ కాండకు
జాతి చైతన్యమే మంట కలిసింది!

—యర్రమిల్లి విజయలక్ష్మి

కాగితపు పడవలు

ఏమిలేదమ్మా ఆ అమ్మాయిని నేను వదిన బాగుంది అంటే అన్నయ్య దెబ్బలాటకు వస్తున్నాడు

రామం—నిజంగానే ఆ పిల్ల బాగుందిరా చాల మంచి పిల్లకూడ

చచ్చాంపో! నువ్వూ మొదలెట్టేవు?

నా ఇష్టంరా, అని కూతుర్ని రమ్మని ఆ గదిలోంచి కామేశ్వరమ్మ వెళ్ళిపోయింది రామారావు నిట్టూర్చేడు

9

ఆ తరువాత పదిహేను రోజులకోమారు జయలక్ష్మి రామారావు ఇంటికి రావడమో లేక రామారావు జయలక్ష్మి ఇంటికి వెళ్లడమో జరుగుతుండేది రామారావు జయలక్ష్మి మరింత సన్నిహితులయ్యేరు పార్వతి పెండ్లి జరిగిపోయింది పార్వతి పెండ్లిలో జయలక్ష్మి, సుభద్ర చాలా శ్రమపడ్డారు ఎంతో సహాయపడ్డారు కామేశ్వరమ్మ మనస్సు ఆనందంగాలేదు రెండవ కుమార్తెకు మంచి సంబంధం చవక్కా కుదిరిందన్న సంతోషంకన్న పెద్ద పిల్ల సుభద్రకు పెండ్లి చేయకుండ, రెండవపిల్లకు పెండ్లి చేసేము పెద్ద పిల్లకు మరి పెండ్లి అవుతుందా అన్న విచారం ఎక్కువైంది

పెండ్లి కొచ్చిన చాలామంది ముత్తైయిదులు పని కట్టుకుని మరీ అడిగేరు — ఏవమ్మా పెద్ద పిల్లకు చెయ్యకుండా రెండవ పిల్లకు చేసేరు మరి పెద్ద పిల్లకు చెయ్యరా?

ఎందుకు చెయ్యమమ్మా— తప్పక చేస్తాము మీ యెరిగినవిద్దైన మంచి సంబంధముంటే చెప్పండి

మరి కొంతమంది వేరే విధంగా వ్యాఖ్యానించేవారు

రెండవ పిల్ల పెద్దమ్మాయికన్న చాయలోను రూపులోను చాల మెరుగు అందుకే ముందుగా ఆమెకు పెండ్లి కుదిరింది ఇంకా వయస్సు ముదిరితే పెద్దమ్మాయికి పెండ్లి అయినట్లే!

ఈ మాటలు చెవిన పడినప్పుడు కామేశ్వరమ్మ చాల బాధపడింది ఇక పెండ్లిలో వియ్యపురాలు కామాక్షమ్మ చేసిన గొడవ ఇంతంతకాదు ప్రతి విషయానికి పేచీయే కంటకాపల్లి రాగానే విడిది ఇల్లు బాగులేదని, సెప్టిక్ దొడ్డిలేదని గొంతు పారేసింది ఆమె పుట్టింటి వారిది గోదావరి జిల్లాలో ద్రాక్షారామం దగ్గరున్న ఓ కుగ్రామం అక్కడ పొలాలు తప్ప పెరటి దొడ్లులేవు

తరువాత పెండ్లిలో మర్యాదలు సరిగ్గా చేయలేదని కాఫీలు చల్లారిపోయేయని, ఉప్మాలో ఉప్పు తక్కువని, మొగ పెండ్లి వారంత భోజనం చేయకుండానే ఆడపెండ్లివారు కొందరు ముందుగా భోజనం చేసేరని— ఇలా ప్రతివిషయానికి ఆమె అలిగేది ఆమెను ప్రసన్నురాలను చేసుకునేసరికి కామేశ్వరమ్మకు కండ్లనీళ్ళు పర్యంతమయింది

జనార్దనయ్య మరబొమ్మలా ఇటు అటు తిరగడం తప్ప మరేమీ చేయలేకపోయేడు రామారావే అందరికి సౌమ్యంగా నచ్చచెప్పేడు ఆఖరికి అన్ని కార్య క్రమాలు ముగిసి పార్వతి అత్తవారింటికి చేరేసరికి అందరికి యెంతో భారం తగ్గినట్టయింది తుపాను అనంతరం వచ్చే ప్రశాంతత యేర్పడింది

పెండ్లికి కట్నం అయిదువేలు పోను పెండ్లి ఖర్చులకు అతి జాగ్రత్తగ చేస్తే మరో అయిదు వేలయేయి అమ్మాయి గొప్పింటికి వెళ్ళిందని కాస్త ఖరీదైన బట్టల్నే కొని పంపవలసి వచ్చింది ప్రతిచోట వియ్యాలవారిక వారి అంతస్తుకి తగినట్టు ఖరీదైన బట్టల్నే పెట్టాల్సి వచ్చింది మగ పెండ్లివారు అమ్మాయికి ఆరుతులాల చంద్రహారాన్ని పెండ్లిలో పెట్టేరు ఆ వియ్యపురాలు కామాక్షమ్మ పెండ్లిలో చెప్పనే చెప్పింది

"చూడండి పెద్ద కట్నం అడిగేమని మీరు తెగ బాధ పడిపోయి- ముష్టి అయిదువేలు మా ముఖాన్న కొట్టేరుగాని మేము ఆ డబ్బుకు మరో వెయ్యి చేర్చి ఆరు తులాల గొలుసే పెట్టేం అంటే మీరు మీ అమ్మాయికి ఇచ్చుకున్నట్లే మా అబ్బాయికి ముట్టిందేమీలేదు తెలుసుకోండి

చేసేదేమిలేక కామేశ్వరమ్మ జనార్దనయ్య మూతి ముడుచుకుని కూర్చున్నారు కామాక్షమ్మకేం తెల్సు ఈ పెండ్లి ఇలా చేయడానికి ఆడపెళ్ళివారు యెంత యాతన పడ్డారో

రామారావు ఆఫీసులో తను కూడబెట్టుకున్న ప్రావిడెంటుఫండులో నుంచి రెండువేలు రూపాయల్ని తీసేసేడు పైగా భూమి మీద మరో మూడు వేలు అప్పు చేసేడు ఇన్ని విధాల ప్రయాసపడితే ఒక పిల్ల పెండ్లి అతి కష్టం మీద జరిగింది

(ఇంకావుంది)



శరీర సౌష్టవం వికసిస్తుంది-అన్నీ సమకూర్చుకున్నట్టు.

ఒయాసిస్ సోప్.
ఇది మీ జీవితంలో విశ్వాసాన్ని
నింపుతుంది పాల తెలుపు, స్వచ్ఛమైన
ఆకుపచ్చ, లైట్ పింక్ రంగుల్లో



భారతదేశపు
ఒకే ఒక ప్రసిద్ధి
చెందిన సోప్,
పాల తెలుపు
రంగులో.

ఒయాసిస్

టాయ్‌లెట్ సబ్బు.

ప్రతి క్షణంలో జీవితాన్ని అనుభవిస్తున్నట్టు,
మీలో విశ్వాసాన్ని రేకెత్తిస్తుంది

ఓస్వాల్ ఆగ్రో మిల్స్ లిమిటెడ్,
న్యూ ఢిల్లీ వారి నాణ్యమైన ఉత్పాదన

ULKA-D-OAM-955 TEL

ప్రెషర్ కుక్కర్ ఎఫ్ఫాయల్

'నెలకి ముప్పయి రోజులు, రోజుకు ఇరవై నాలుగ్గంటలు గంటకి అరవై నిమిషాలూ అయితే — నిమిషం ఒక యుగంలా గడిస్తే ఒక నెలకీ ఎన్ని యుగాలవుతుంది వాయ్'

అన్న ప్రశ్నకి టక్కున జవాబు చెప్పగల కొత్త జంట వెంకట్రావూ సుబ్బులక్ష్మీ

అది ఆషాఢమాసం కాదు తప్పనిసరిగా విరహంతో వేగిపోటానికి

ఫిబ్రవరి నెలన్నా కాదు రొండ్రోజులు తగ్గుతుందని ఆశ పడటానికి

ఎండలు మండే ఏప్రిల్ నెల!

ముందుంది ముసళ్ల పండగ 'అని వార్నింగిస్తోంది రోహిణీ కార్తె!

కొత్త దంపతులకు కోటి పరిమళాలందించే మల్లె పూలొక పక్క సగం సగం కలిసి తింటే రుచి పెంచే రసాలొక పక్క

పగలంతా వుక్కబెట్టినా చల్ల గాలి తిరిగేసరికి స్నానం చేసి, పౌడరు పోసుకుని, సెంటు రాసుకుని — 'ముప్పయ్ రోజుల్లో ఆ మూడు రోజులూ చెరిపేస్తే ఎంత బావుణ్ను అనిపించే నెల

ఆరు బైట పక్క లేసుకుని, చుట్టు పక్కల వాళ్ళు చూసినాసరే అనుకుని వాటేసుకునేట్లు చేసే కొల లేని వెన్నెల

అన్నమయ్య అన్నట్టు ఆ వేడుకకి వెలలేదు

కాని

ఏం లాభం?

ఎన్నెలంతా ఏటిపాలయింది

నెల తప్పని పెళ్ళి ముచ్చట్లు మేస్తూ ఏరు నెమరేస్తోంది

అమ్మాయికి నెల తప్పించన్న శుభవార్త కోసం ఎదురు చూస్తున్న సుబ్బులక్ష్మి తలి చంద్రులకి అమ్మాయి రాసిన వుత్తరంలో అక్షరమ్ముక్క అర్థం కాలేదు

అన్నయ్యను చూడాలనిపించి హైద్రాబాదు వెళ్తున్నాను ఇక్కడి వేడి గాలులు తగ్గేదాకాతిరిగిరాను. నన్ను తీసుకెళ్లటానికి మీరు ప్రయాసపడి రావద్దు వొస్తే నామీద వొట్టే

సుబ్బులక్ష్మి ఉత్తరం రక రకాల అనుమానాలకి దారి తీసింది

కానీ కట్నం లేకుండా పెళ్లి చేసుకున్న అల్లుడు అలగటానికి కారణం కనబడదు

కొత్త కాపరం పెట్టాక వెళ్ళి చూడక పోవటం వాళ్ల అవసరా లేవిటో కనుక్కోకపోవటం తమదే తప్పు.

వరాలమ్మకి వంట్లో బావుండక సీతారామయ్య యిల్లు కదల్లేకపోయాడు

సుబ్బులక్ష్మి యింకా చిన్నపిల్ల

గిల్లి కజ్జా పెట్టుకుని మొగుడిమీద కోపంతో వెళ్ళిపోలేదు కదా!

రెండో రోజున వెంకట్రావు దగ్గర్నించి ఉత్తరం వచ్చింది భాష వేరయినా భావం ఒకటే!

ముసలి ప్రాణాలకి దిక్కు తోచక హైద్రాబాదుకి కొడుక్కి వుత్తరం రాశారు

చెల్లాయి క్షేమంగా చేరింది మేనల్లుణ్ని గారాం చేస్తూ యిప్పణ్నించే మచ్చిక చేసుకుంటోంది ఇక్కడ ఎండలు కాస్త తక్కువగా వున్నాయి ఆఫీసు వాళ్లిచ్చిన కొత్త క్వార్టర్సులో ఎ సి రూము కూడా వుంది వొదినా మరదళ్లిద్దరూ సుఖంగానే కాలం గడిపేస్తున్నారు మీరేం బెంగపెట్టుకోవద్దు

కొడుకు రాసిన జాబు వరాలమ్మకి కాస్త వూరట కలిగించింది

'పులుపూ అదీ తినాలని అనిపించటం లేదటండీ అమ్మాయికి కుర్ర సన్నాసి వాడు రాయక పోయినా ఆ ముక్క కోడలు పిల్లయినా రాయొచ్చుగా' అంది కాస్త దిగులుగా

వరం నీ పిచ్చిగాని, పెళ్లయి నెలన్నా కాలేదు అప్పుడే ఏవిటే తొందర కుర్రకారు తీరే వేరు అని భార్యని ఓదార్చాడు సీతారామయ్య అప్పటికే వరాలమ్మ దిగులు పోకపోయేసరికి పోనీ! నీ కంత ముచ్చటగా వుంటే రోజూ నాకు లాలపోసి జోల పాడు అని నవ్వించే ప్రయత్నం చేశాడు

*　*　*

గంటకి అరవై నిమిషాలయితే, నిమిషానికి అరవై సెకండ్లు కూడా వుంటాయని వెంకట్రావుకీ తెలుసు సుబ్బులక్ష్మికీ తెలుసు పెద్ద ముల్లూ చిన్న ముల్లూ మధ్యాన్నం పన్నెండింటికీ, మళ్లీ రాత్రి పన్నెండింటికీ కనవిందుగా, విన పసందుగా వుంటాయని కూడా తెలుసు

కాని వెంకట్రావు పన్నెండు దగ్గరే ఆగిపోయాడు సెకను కూడా కదలనన్నాడు

సుబ్బులక్ష్మి తొందరపడి ఆరో అంకెకి చేరుకుంది అరసెకనుకూడా వెనక్కు జరగనంది

పలితంగా హైదరాబాదు వెళ్లిపోయింది బృందావనంలాంటి యిల్లు చెట్లు కొట్టేసి మోళ్లు మిగిలిన అడవిలా మారిపోయింది ఆ వాటాలో కురవటం అనవసరం అనుకుని తెలిమబ్బు ముసుగేసుకుని జ్యోత్స్నాభిసారికలా వెన్నెల యిరుగిళ్లలో పొరుగిళ్లలో విరగబడ తిరగ సాగింది మబ్బు తునక అపశకునంలా అడ్డం వచ్చేసరికి నెల పొడుపునాడే అనుమానం వచ్చింది చంద్రుడికి సుబ్బులక్ష్మీ వెంకట్రావూ చిటపట లాడుకుని విడిపోతారేమోనని!

*　*　*

గాస్టౌ కుక్కరు కొనందే వంట చెయ్యనుగాక చెయ్యను అంది సుబ్బులక్ష్మి అన్నం గిన్నె పగలకుండా కొట్టి

వచ్చే నెల జీతంలో తప్ప చచ్చినా కొనేది లేదు అన్నాడు వెంకట్రావు గిన్నె సొట్ట పడిందేమోనని చూస్తూ

కుంపటి రాజెయ్యటంతో కలువల్లాటి సుబ్బులక్ష్మి కళ్లు సందేళకల్లా పద్మాల్లా వాడిపోతున్నాయని వెంకట్రావుకి తెలుసు దాంతో పాటు గోపాలున కెన్ని ఎన్ని కోరికలున్నా నెలకు చేతికందేది జీత మొక్కటే అనే పాటా తెలుసు

ఆడదన్నాక ఆ మాత్రం కష్టం సుఖం తెలుసుకోవాలని చిన్నప్పుడు అమ్మమ్మ రోజుకోసారి అనే మాటా గుర్తుంది

*　*　*

ఒక రోజు హోటల్నించి కారియరొచ్చింది విడి విడి కంచాలు యింకా విడి విడిగా మంచాలతో ఆ రోజు గడచిపోయింది

సుబ్బులక్ష్మి రొండో రోజు కను బొమ్మలతో ప్రశ్నించింది గాస్టౌ కుక్కరు గురించి

వెంకట్రావు బుజంమీద టవల్ దులిపి మరో బుజాన వేసుకున్నాడు

ఆ రోజు పస్తు!

మూడో రోజున సుబ్బులక్ష్మి పెట్టె సద్దుకుంది

వెళ్తున్నా అంది పొడిగా

పుట్టింటికా అన్నాడు కంట తడిగా

కాదు హుస్సేన్‌సాగర్‌లోకి అంది పెట్టెకి తాళం వేస్తూ

హైదరాబాదని అర్థమైపోయింది వెంకట్రావుకి

ఎప్పుడొస్తావు అన్నాడు గోడమీద కాలెండర్లో శ్రీదేవి బొమ్మ చూస్తూ

వొచ్చే నెల — అని గోడమీద రాస్కొంది

పద బస్టాండ్ దాకా వస్తాను అన్నాడు పెట్టె పట్టుకోబోతూ

నేనే మీకు బరువు నా బరువు కూడా ఎందుకు? బస్టాండ్‌కి దోవ తెలుసు

సుబ్బలక్ష్మి గుమ్మం దాటింది

అందర్నీ అడిగానని చెప్పు పెట్టె తాళాలు ఎక్కడ పెట్టుకున్నావో జాగర్త

వెనకనించే కేకేశాడు వెంకట్రావు

ఆవాలి ఉష్ణోగ్రత రామగుండాన్ని మించి పోయింది

మల్లెపూలకి ముళ్ళూ రసాల్లో వేపగింజలూ కనబడ్డాయి వెంకట్రావుకి

' విరహము కూడా సుఖమే కాదా

' నిరతము చింతన మధురము కాదా

అనే పాట రేడియోలో వస్తొంటే బస్టాండ్‌కి వినిపించా-లన్నంత గట్టిగా వాల్యూమ్ పెట్టాడు

నాలుగయిదు వాటాల వాళ్ళు తొంగి చూసినట్టు కనబడి సౌండ్ తగ్గించేశాడు సిగ్గుపడి

కొన్నాళ్లపాటు ఆపసులో పనికి సుబ్బలక్ష్మి నామస్మరణ అడ్డం రాదు ఆపసరుతో సహస్రనామ తిట్లు తప్పుతాయి

వూళ్ళోవున్న అయిదు హాల్సులో వున్న సినిమాలూ చెడా మడా చూసెయ్యొచ్చు ఫ్రెండ్స్‌ని యింటికి పిలిచి పేకాడుకోవచ్చు ఇదీ బానే వుందనుకుంటూ వెంటనే ఆచరణలో పెట్టేశాడు వెంకట్రావు

పొద్దున్నే లేవగానే తనే నీళ్ళు తోడుకోటం తనే టవల్ తెచ్చుకోటం తనే వీపు రుద్దుకోటం తనే చాకలి పద్దు రాసుకోటం అలవాటు తప్పిన అప్పు హోటేలు బోజనం తనే తినటం – ఈ తనే తనే తనేలు మాత్రం ఏ సినిమా కవికీ కొరుకుడుపడని సంగీత దర్శకుడి ట్యూన్‌లా గిజగిజ లాడించాయి అయినా సరే 'విరహము కూడా సుఖమే కా' అని తనే పాడుకున్నాడు

' సుబ్బలక్ష్మికి నాల్రోజులు వొదినతో, మేనల్లుడితో సరదాగానే గడిచింది చూసుకున్న వారికి చూసు-కున్నన్ని సినిమాలు రాజధానిలో – వెళ్ళే ఓపిక లేకపోతే టి వి వుండనే వుంది బుర్ర చెడగొట్టడానికి కాని చూసిన సినిమాలన్నీ ఒకే రకంగా కనబడి కదలూ కారెక్టర్లూ కలగాపులగమైపోయేవి

మేనల్లుడు రవిని తన పక్కలో పడుకోబెట్టి సిత సీతాపతి వేరే గది ఏర్పాటు చేసుకున్నారు

మేనల్లుడు పక్క మీదకి చేరగానే ఏదన్నా సినిమా కద చెప్పు' అని కొరుక్కు తినేసేవాడు రొండ్రోజులు సిన్సియర్‌గా పాత సినిమా కదలు చెప్పింది చ! యిందులో స్టంటూ లేదు డాన్సులూ లేవు వొద్దనే-శాడు వాడు కొత్తగా చూసిన సినిమా కద మొద-లెడితే మధ్యలో రామారావు నాగేశ్వర్రావుగా శోబన్-బాబు కృష్ణగా నలుగురూ కలిసి నరేష్ రాజేష్ లాగా ఎవరెవరో తెలీకుండా – ఏడుగురూ కూడబలు-క్కున్నట్టు చివరికి వెంకట్రావుగా మారిపోయేవారు

'అత్తకి సినిమా కద చెప్పటమే రాదు రామారావు తులసి కలిసి డాన్సు చేశారంటోంది అసలు వాళ్ళిద్దరూ కలిసి యాక్ట్ చేశారేంటి బ్రేక్‌పాస్ట్ దగ్గర మేనల్లుడి కంప్లెయింట్!

సీతా పతి పగలబడి నవ్వుకునేవారు–

సుబ్బలక్ష్మి పరధ్యానానికో సుపుత్రుడి సినిమా పరిజ్ఞానానికో!

సుబ్బలక్ష్మి ఆ యింట్లో వున్న వస్తువుల దరలన్నీ సీత నడిగి వివరంగా తెలుసుకునేది పడుకోబోయే ముందు గుర్తు పెట్టుకుని రాసుకునేది

నీకేం వొదినా! అన్ని సౌకర్యాలు అమర్చాడు మా అన్నయ్య అన్నది ఓ రోజున నోరుజారి

అబ్బే ' సౌకర్యాలు సంబడం అనుకోడమే గాని రొండ్రోజులకోసారి వూరు చూడ్డానికో, పనుల మీదో వచ్చే చుట్టాలు పక్కాలు వాళ్ళు చాలరన్నట్టు మీ అన్నయ్యగారికి ఆఫీసు ఫ్రెండ్స్!



ఈ తాకిడికి నే తట్టుకోలేను బాబూ అంటే వింటారా? స్విచ్చేస్తే కాఫీ, టిఫిను, భోజనం రెడీ! నువు కష్ట పడేదేవిటోయ్ మధ్యలో అనేస్తారు అయిసువాటరు లేదంటే చాలు వున్న కాసిన్నీళ్ళూ అయిసు ముక్కల్లా గడ్డ కట్టుకుపోయేలా అరుస్తారు మా చెల్లాయి చూడు కొత్త కాపరానికి మా నాన్న ఏదీ సమకూర్చలేకపోయినా గుంభనంగా గడుపుకు రావటంలా అంటారు పైగా

సుబ్బులక్ష్మి ఆ రాత్రి వొదినన్నమాటలకి ఎన్ని అర్థాలు వస్తాయో అన్నీ ఆలోచించింది తను వొదినకి బరువా? చ చ అలా అనుకునే మనిషికాదు అని సంపెట్టుకుంది

అన్నయ్య యిచ్చిన కాంప్లిమెంటుకి మాత్రం మురిసి పోయింది కించిత్తు గర్వం కూడా కలిగింది

* * *

అత్తా! ఖైదీ కథ మళ్ళా చెప్పవూ

మేనల్లుడు రాత్రి తొమ్మిదింటికి మారాం మొదలెట్టాడు

మల్లెపూల మిదకీ రసాల మీదకీ, వాటి సరసాల మీదకీ మనసు మళ్ళిన సుబ్బులక్ష్మి కథ చెప్పటం దేనికి? నేనే ఖైదీని అనాలనుకుంది కాని – పైకి మాత్రం చెబుతా గానీ – ఈ రాత్రికి పక్క తడిపితే రేపట్నించే నా దగ్గర పడుకో బెట్టుకోను అంది

"అయితే వుండు యిప్పుడే వస్తా అని చివాలున లేచి బాత్‌రూంలోకి వెళ్ళి తిరిగొచ్చి యిక మొదలెట్టు ఖైదీ అన్నాడు వాడు

* * *

వెంకట్రా వింట్లో గడియారానికి కీ యిచ్చి పది రోజులయింది పెద్ద ముల్లు పన్నెండు దగ్గర, చిన్న ముల్లు ఆరు దగ్గర వుండిపోయాయి

ఇల్లు పేకాట క్లబ్బుగా మారి గబ్బు కంపు కొట్ట సాగింది

యాష్ట్రే లేవిరా' అన్నాడొక చైన్ స్మోకరు

ఫ్రిజ్ లేకుండా ఎలా వుంటున్నావురా అన్నాడో ఎవ్వరో

కట్ మారినప్పుడల్లా కరకరలాడే పదార్థాలు వేడి వేడి ఉలు వుంటే బావుణ్ణురా అన్నాడో పోతురాజు

అంతరంగం

నా కనుల ముందే
జరుగుతోంది అన్యాయం!
దాన్నాపాలనే
నా తాపత్రయం!!
అయితే ఎవరేమనుకుంటారో
అన్న సంశయం!
నేనేమయిపోతానో
అన్న భయం!!

–లంక ఫణీందర్
–సలుమూరి చక్రపాణి

ప్రెషర్ కుక్కర్

వెంకట్రావు మనసులోనే తిట్టుకున్నాడు పెళ్ళికొచ్చి ఉగ్గు గిన్నెలూ, లక్క పిడతలూ చిన్న పిల్లల గౌన్లూ చదివించి తనను ఏడిపించిన వెధవలు గాస్టౌ కుక్కరూ కొనివ్వకూడదూ అనుకున్నాడు

అతననుకున్న మాటలు కొందరు మిత్రులక టెలిపతీ ద్వారాతెలిశాయి

అప్పో సప్పో చేసి గ్యాస్ స్టౌ కుక్కరూ కొనేసి వుంటే ఈ కష్టాలు తప్పేవిగదా అనుకున్నాడు అరయుగం

పక్కింటి పిన్నిగారికి అది కూడా తెలిసి పోయింది

* * *

అదే క్షణాన ఎత పతితో తీరిగ్గా సుబ్బులక్ష్మి గురించి నివేదిక అందించింది

మీ బావమరిది పగ్గర్నించి జాబూ జాడ లేదు ఎల్లా ఒక్కతే అన్ని పన్లూ చేసుకోలేక విసిగిపోయుంటుంది పని మనిషన్నా దొరికిందో లేదో సుబ్బులక్ష్మి వాలకం చూస్తుంటే నా కేదో అనుమానంగా వుంది పోని మీరన్నా యింటి సామాను కొనివ్వకూడదంటే అని ముగించింది

మరి ఆ సంగతి యిన్నాళ్ళూ చెప్పవే అని తన పెదాల్తో పెళ్ళాం నోరు మూసేసి అనాటి ప్రసారం ఆపేశాడు పతి

*

మర్నాడే సుబ్బులక్ష్మి ప్రయాణం ఇంత సామానుతో ఒక్కదానివే ఎలా వెళతావో ఏవిటో! నే వొద్దామంటే సెలవలేదు పోని నీ అల్లుణ్ణి తీసుకెళ్ళావేవిటే! దోవ పొడుగుతా సినిమా కథలు వింటూ సామాను క్కావలా కాస్తాడు అన్నాడు పతి

ఇంటెడు సామానుకొని ఒక్కతవే ఆడ పని మగ పనీ చూసుకుని ఈ ఎండనపడి ఎలా వెళ్తావో ఏవిటో హైద్రాబాదు జాగర్త నాయనా పక్కింటి పిన్నిగారు సానుభూతి చూపించింది

సూర్యాపేటలో బస్సుల డ్రైవర్లు మారుతున్నారు నిద్రలోకి జారుకునే వారొకరు మెలకువలోకి కోలుకుంటున్న వాళ్ళు మరొకరు

కండక్టరు మాత్రం ఎక్కే దిగే మనుషుల్ని జాగర్తగా చూసుకుంటున్నాడు

మల్లె పూల కొట్టు దగ్గర వెంకట్రావూ పళ్ల కొట్టు దగ్గర సుబ్బులక్ష్మి ఒకర్నొకరు చూసుకున్నారు

సుబ్బులక్ష్మి మల్లె మొగ్గయింది

వెంకట్రావు హిమాంపసందయాడు

హైద్రాబాదు వెళ్ళే పాసెంజ రొకరు మిస్సయ్యారని కండక్టరు అర గంట సేపు బస్సాపి పురుషుల మరుగుదొడ్లు కూడా వెతికించాడు


ఆ అరగంటా ముప్పయ్ యింటూ ముప్పయ్యో యుగాలుగా గడిచింది హైద్రాబాద్ వెళ్ళే పాసెంజర్లకి


* *

మర్నాడు పడకింట్లో కొత్తగా కొన్న డబల్ కాట్ బెడ్‌కి అసింటా వున్న డ్రెస్సింగ్ టేబిల్ మిదున్న గడియారం పగలు పన్నెండయిందని చెప్పింది

వాడిపోయిన మల్లెపూలకి మాత్రం జన్మ పన్యమైనట్లయింది

రసాలకి మాత్రం నోరూరుతోంది రాత్రి పన్నెండు దాటాకయినా ముళ్ళు కదిలి వీళ్ళిద్దరూ తింత తింటారా అని! □







ఆర్. – రాజమండ్రి.

లెప్రోమేటస్ అంటే ఏమిటి? దాని నివారణకి మందులు చెప్పండి ఆ మందులను ఏ విధంగా వాడాలి?

★ కుష్ఠు రోగంలో మూడు రకాలు ఉన్నాయి లేప్రోమేటస్ లెప్రాసీ, నాన్ లెప్రోమేటస్ లెప్రాసీ, బార్డర్ లైన్ లెప్రాసీ అనేవి ఈ మూడు రకాలు

వీటిలో తీవ్ర తరమైనదీ, మరొకరికి సంక్రమించేది లెప్రోమేటస్ లెప్రసీ డాప్సోన్ మాత్రలు రోజుకి 100 మి.గ్రాలు క్రమంగా కనీసం10 సం లు తీసుకోవలసి ఉంటుంది.

ప్రస్తుతం, రీఫామైసి, లాంపిరిన్ అనే మందులను వైద్యుల పర్యవేక్షణలో చికిత్సా కాల పరిమితి తగ్గించేటందుకుగాను వాడటం జరుగుతున్నది.

జి. డి. – వైజాగ్

మధుమేహం వున్న వాళ్ళు ఆహార విషయంలో ఏమి జాగ్రత్తలు తీసుకోవాలి? మధుమేహం నివారణోపాయం తెల్పండి

★ డయాబెటిస్ (మధుమేహం) ఉన్న వారు నిర్ణీత ప్రమాణంలో (వారి వ్యాపకాలననుసరించి) ఆహారాన్ని తీసుకొని, తగినంత శరీర వ్యాయామం చేయటం మంచిది కాయగూరలు, పప్పు మొదలయినవి శరీరానికి మంచిది పిండి పదార్థం ఎక్కువగా ఉన్న దుంపలు వాడకూడదు

వైద్యుల సలహా ప్రకారం ఇన్సులిన్ ఇంజక్షన్లుగాని, మాత్రలుగాని వాడటం మంచిది

యం. డి. ఎ. బి. – ఆకివీడు

నేడు చాలామందికి 'బ్లడ్ ప్రషర్' వుంటోంది ఇది రావటానికిగల కారణం ఏమిటి? ఈ బి పి. వున్న వారికి వేరే ఇతర జబ్బులు ఏమైనా వచ్చే అవకాశం వున్నదా?

★ బ్లడ్ ప్రెషర్ రావటానికి హృద్రోగాలు, మూత్రపిండాలలోని రోగాలు, కొన్ని రకాల ఊపిరితిత్తుల రోగాలు మినహా, కారణం అంటూ తెలియకుండా ఇలా రావటమే బ్లడ్‌ప్రెషర్‌లోని ప్రత్యేకత వంశపారంపర్యంగాను, వ్యక్తుల మానసిక పరిస్థితిని అనుసరించి రక్తపుపోటు వచ్చే అవకాశం ఉంది

రక్తపు పోటు వల్ల హృద్రోగాలు, నేత్ర రోగాలు, మూత్రపిండాలలో రోగాలు, రక్తస్రావం మొదలయినవి వచ్చే అవకాశం ఉంటుంది □

సీరియల్

దేదీప్య

కంభుమర్తి వెంకటేశ్వర రావు

(గత సంచిక తరువాయి)

సాయంత్రం సుస్మిత శిల్పను, దేదీప్యను తీసుకుని లేడీస్ క్లబ్‌కు వెళ్ళింది అందరికి పరిచయం చేసింది క్లబ్ నుండి స్టాఫ్ రిక్రియేషన్ క్లబ్‌కు వెళ్ళే-సరికి చాలామంది ఆడవాళ్ళు షటిల్ బ్యాడ్మెంటన్, రింగ్ టెన్నిస్ టేబుల్ టెన్నిస్ ఆడుతున్నారు అక్కడ సాయంత్రం ఏడు గంటల వరకు లేడీస్ ఆటలు ఆడుతారు ఏడు దాటింతర్వాత కంపెనీ నుండి వచ్చిన మగవాళ్ళు ఆడుకుంటారు

అర గంట క్లబ్బులో కూర్చుని పుస్తకాలు తిరగేసి ఇంటికి బయలు దేరారు.

వరండాలో మధుబాబు శివప్రసాద్ మరొక వ్యక్తితో మాట్లాడుతున్నారు

లోపలకు వెళ్ళబోతున్న దేదీప్య ఆగిపోయింది

ఆ అపరచిత వ్యక్తిని ఎక్కడో చూసినట్లనిపించింది దేదీప్యకు

కిటికీలోంచి అతన్ని పరిశీలనగా చూసింది

దేదీప్యకు గుర్తుకు వచ్చింది

అతను సరళ భర్త

కొన్ని రోజుల క్రితం తన కథ చెప్పి వార్త ఫొటో చూపించిన సరళ గుర్తుకొచ్చింది

ఇతను సరళ భర్తే

అనుమానం లేదు

ఇతని గురించి తెలుసుకోవాలి

సరళ గురించి చెప్పాలి

సరళ జీవితం బాగు చేయమని కోరాలి

గబగబ వంటగదిలోకి వెళ్ళింది

సుస్మిత గారూ మదు బాబుగారితో మాట్లాడు-తున్న అతను ఎవరు? అడిగించి దేదీప్య

సుస్మితకు అర్థం కాలేదు అతని గురించి దేదీప్య ఎందుకు అడుతుందో

అతను రాఘవగారని మా వారి డిపార్టు-మెంటులో ఇంజనీయరు

అంది సుస్మిత

రాఘవ కరెక్ట్ సరళ భర్త

ఇప్పుడెలా చెప్పాలి అతనితో

చీకటి నిండిన సరళ జీవితంలో వెన్నెల కురిపించ-మని, మోడువారిన సరళ జీవితానికి తిరిగి వసంతాన్ని ఇవ్వమని ఎలా చెప్పాలి?

తను చెప్పితే అతను అంగీకరిస్తాడా

నువ్వెవరు నాకు నీతులు చెప్పడానికి

అని అవమానిస్తే .

ఫరవాలేదు స్నేహితురాలి జీవితం బాగుపడు-తుందంటె ఈ చిన్న అవమానం భరించవచ్చు

అతని గురించి దేనికి

సుస్మిత ప్రశ్నకు జవాబివ్వకుండా బయటకు వచ్చింది దేదీప్య

అతను లేడు

మధుబాబు, శివప్రసాద్ లోపలకు వస్తూ దేదీప్యను చూసారు ఆమె చాలా ఆనందంగా ఉన్నట్లు కనిపించింది

ఆ రాత్రి భోజనాల దగ్గర అతని విషయం కదిపింది దేదీప్య

మదుబాబుగారూ రాఘవగారి గురించి మీరు కొన్ని విషయాలు చెప్పాలి అంది దేదీప్య

అతను మా డిపార్టుమెంటులోనే జూనియర్ ఇంజనీయరు మనిషి చాలా మంచివాడు బేచిలర్ హాస్టలులో ఉంటున్నాడు

అతను మంచివాడని మధుబాబు అనగానే దేదీప్య ముఖం సీరియస్‌గ మారిపోయింది

నో అతను మంచివాడు కాదు దుర్మార్గుడు ఒక అమాయకురాలి జీవితాన్ని అన్యాయంచేసి పారిపోయిన నయవంచకుడు పైకి మంచగా కనిపించే ఇతను ఒక ఆడదాని బ్రతుకును కన్నీటిపాలు చేసాడు

అని గట్టిగా అరవాలనుకుంది

తమాయించుకుంది

ఇఫ్ యూ డోంట్ మైండ్ రేపు అతన్ని ఒకసారి ఇంటికి పిలుస్తారా కొన్ని విషయాలు మాట్లాడాలి

దేదీప్య మాటలకు మదుబాబు శివప్రసాద్ ముఖాలు చూసుకున్నారు

దేదీప్య ధోరణి ఎవరికీ అర్థం కావడం లేదు

అతను ఎవరు?

ఈమె ఎవరు?

రెండ్రోజులైంది వచ్చి అతని గురించి ఎందుకు ఆమె అన్ని వివరాలు అడుగుతుంది ఆమెకు అంతకు ముందే అతను తెలుసా

అతనితో మాట్లాడవలసిన అవసరం ఏమిటి?

రక రకాల ప్రశ్నలు కలిగాయి అందరిలో

అయితే ఎవరూ బయటపడలేదు

సరే అలాగే చెబుతాను అన్నాడు మదుబాబు ఎందుకని వివరాలు అడగకుండా

శివప్రసాద్ పిచ్చెక్కుతున్నట్లనిపించింది

మధుబాబు సుస్మిత పిలుపుతో వంట గదిలోకి వెళ్ళాడు

ఎదు రెదురుగా శివప్రసాద్, దేదీప్య

దేదీప్య అతన్ని చూసింది

ముఖంలో కళ లేదు శివప్రసాద్‌కు కళ్ళెర్రచేసి విసురుగా అక్కడ నుండి లేచి పోయాడు

'మగ బుద్ధి'

చిన్నగా నవ్వింది దేదీప్య

*　　*　　*

రాఘవ మధుబాబు గదిలో మాట్లాడుతున్నాడు

సుస్మిత వాళ్ళకు కాఫీ తీసుకెళుతుంటె వెనకే వెళ్ళింది దేదీప్య

సంభాషణ ఎలా ప్రారంబించాలో తోచక ఆలోచనలో పడింది

రాఘవకు అంతా అయోమయంగా ఉంది ఉదయం కంపెనీలో మధుబాబు నీతో మా స్నేహితు-రాలు కొన్ని విషయాలు మాట్లాడాలని నిన్ను సాయంత్రం తీసుకు రమ్మని చెప్పిందని చెప్పి నప్పుడు ఆశ్చర్య పోయాడు

తనతో మాట్లాడవలసిన అవసరం ఆమె కెందుకు వచ్చింది

ఆమె ఎవరు? అర్థం కాలేదు

జరిగిన కథ 8 : శివప్రసాద్, శిల్ప శిరీషలతో కలసి సుస్మిత వాళ్ళ ఊరు వెళుతుంది దేదీప్య. శిల్పను పెళ్ళి చేసుకోను శివప్రసాద్ అంగీకరించడు. శిల్పను ప్రేమించిన వ్యక్తితో ఆమె పెళ్ళి జరిగేలా మామయ్యకు చెబుతానని సుస్మితకు మాటిచ్చాడు శివప్రసాద్.

దేదీప్యను చూసిన మదుబాబు మళ్ళీ వస్తానని రాఘవతో చెప్పి బయటకు వచ్చాడు అంతకు-ముందే సుస్మిత వెళ్ళిపోయింది

నమస్కారం' అంది దేదీప్య

రాఘవ నమస్కరించాడు

మీ పేరు రాఘవగారు కదూ

రాఘవ మరింత ఆశ్చర్యపోయాడు తన పేరు ఈవిడ కెలా తెలిసిందని

నా పేరు దేదీప్య నే నెవరో మీకు తెలియదు కానీ మీ గురించి నాకు బాగా తెలుసు ఎలా తెలుసో ప్రస్తుతం అనవసరం మిమ్మల్ని కొన్ని విషయాలు అడగాలనుకుంటున్నాను మీ ఆంతరింగక విషయా-లలో జోక్యం కలుగజేసుకుంటున్నానని మీరు అన్యదా భావించకుండా జవాబులు చెప్పగలరా

అడగండి

అని రాఘవ సిగరెట్టు వెలిగించబోయి ఆగిపోయాడు దేదీప్య చిన్నగా నవ్వి ఫరవాలేదు కాల్చండి' అంది

రాఘవ సిగరెట్టు వెలిగించాడు

చెప్పండి

ముందు సిగరెట్టు పూర్తిగ కాల్చండి

దేదీప్య ధోరణి ఏమిటో ఊహకు అందడంలేదు రాఘవకు

మీకు సిగరెట్లు కాల్చే అలవాటు ఎప్పటినుండి ఉంది రోజుకు ఎన్ని కాలుస్తారు

దేదీప్య ప్రశ్నకు రాఘవ గట్టిగ నవ్వాడు

ఇదా మీరు నన్ను అడగబోయే ముఖ్య విషయం


కాదు చెప్పండి

ఇంజనీరింగ్ కాలేజిలో అడుగు పెట్టినప్పటి-నుండి రోజుకు ఒకపెట్టె సిగరెట్లు కాలుస్తాను

రాఘవ సిగరెట్టు ఆర్పి దేదీప్యను చూసాడు చెప్పండన్నట్లు

సరళ ఎవరు?

గతుక్కుమన్నాడు రాఘవ



అతని ముఖంలో రంగులు మారడం గమనించింది

రాఘవ మాట్లాడలేదు

చెప్పండి

మళ్ళీ అడిగింది దేదీప్య

ప్లీజ్ తప్పించుకోడానికి ప్రయత్నించవద్దు సమాధానం సూటిగా చెప్పండి సరళ ఎవరు?

నా భార్య

ఎప్పుడు?

కొన్ని సంవత్సరాల క్రితం

ఎప్పుడో అంటున్నారు ఇప్పుడు కాదా

ఉంటే ఇప్పుడు కూడా నా భార్యే కానీ ప్రస్తుతం నా భార్య నా దగ్గర లేదు

చిరాకుగా ఉంది రాఘవకు

నవ్వుకుంది దేదీప్య

మీ భార్య మీ దగ్గర ఉండక ఎక్కడ ఉంటుంది?

వ్యంగ్యంగా అడిగింది

ఈసారి కూడా రాఘవ మాట్లాడలేదు

పోనీ మీ భార్య ఎక్కడుందో తెలుసా

తెలియదు

ఆ మాటకు అప్రయత్నంగా దేదీప్య కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి

రాఘవ కంగారు పడ్డాడు

దేదీప్యగారూ సరళ గురించి మీరింతగా బాధ పడుతున్నారంటే సరళకీ మీకు గల స్నేహ బంధం

దేదీప్య

ఎటువంటిదో అంచనా వేయగలుగుతున్నాను మీరు సరళ గురించి ఎంతగా బాధ పడుతున్నారో అంతకు రెట్టింపు రంపపు కోతనూ అనుభవిస్తున్నాను నేను నేను బాధ పడుతున్నానంటే మీరు నమ్మరు ఎందుకంటే సరళకు నేను, నా కుటుంబం ఎంత అన్యాయం చేసామో మీకు తెలిసే ఉండొచ్చు తెలుసు కాబట్టే మీరు నన్ను నిలదీసి అడగగలుగుతున్నారు

అంతవరకూ వచ్చింది కాబట్టి నా గురించి పూర్తిగా చెబుతాను కానీ ముందు మీరు నాకొక మాట ఇవ్వాలి

అని ఆగిపోయాడు రాఘవ

కాస్తంత మెత్తపడింది దేదీప్య

ఏమిటి?

దేదీప్యగారూ నేను సరళ పట్ల మూర్ఖంగా ప్రవర్తించానన్న నిజం వాస్తవమే కానీ జీవితంలో నేను చూసిన సంఘటనలకు ప్రేరేపింపబడి పశ్చాత్తాపపడి మనసున్న మనిషిగా మారేసరికి సరళ ఎక్కడుందో తెలియదు సరళ కనబడితే ఆమె కన్నీటిని తుడిచి గుండెలకు హత్తుకుని ఓదార్చి నన్ను క్షమించమని అడగాలనుకున్నాను అయితే సరళ కనిపించలేదు వెదికాను నా ప్రయత్నం ఫలించలేదు ఈ మాట నమ్మితే నా కథ చెబుతాను

దేదీప్య ఆలోచించింది

అతను పశ్చాత్తాప పడ్డాడా

సరళ కోసం వెదికాడా

నమ్మశక్యం కావడం లేదు

ఆ మాటే అందామనుకుంది కానీ తర్వాత అతను చెప్పబోయే విషయాలలో నిజా నిజాలు తెలుసుకోకుండా తొందర పడడం మంచిది కాదని బయట పడలేదు

చెప్పండి అంది దేదీప్య

* *

దేదీప్యగారూ సరళ గురించి మీకు అంతా తెలిసి ఉంటే సరళ ద్వారా అయితే నా మనస్తత్వం ఏమిటో ఇంతకుముందే తెలిసి ఉంటుందని నేను అనుకుంటున్నాను

అందంగా లేని సరళను భార్యగ ఊహించలేక అందం చదువు ఉన్న భార్య కావాలని ఆశ పడి సామాన్య మగ వాడిలా ప్రవర్తించానన్న సంగతి తెలిస్తే క్షమించండి

నేను పెళ్లి గురించి ఊహలలోనైనా ఆలోచించని రోజుల్లో సరళతో నా పెళ్లి ప్రస్తావన వస్తే నేను ససేమిరా ఒప్పుకోలేదు ఎందుకంటే చిన్నప్పటినుండి సరళంటే నాకు ఉన్న అయిష్టత కాని మామయ్య బలవంతంతో అతను మా కుటుంబానికి సహాయం చేసాడని ఫలితంగా అతని మాటను మన్నించి ఒప్పుకోవడం మంచిదని నా నిర్ణయంతో

సంబంధం లేకుండానే పెళ్ళికి అంగీకరించారు మా నాన్న నిజం చెప్పాలంటె సరళతో నా పెళ్ళి ఇంట్లో నాకే కాదు ఎవరికీ ఇష్టంలేదు అయితే ఆ విషయంలో ఎవరూ బయటపడలేదు

సొంత అన్నయ్య ఏమనుకుంటాడోనని - అమ్మ

వ్యాపారంలో ఎప్పటికప్పుడు నష్టం వస్తుంటే ఆదుకునే బావ మాట కాదనలేక నాన్న

కృతజ్ఞత చూపించాలనుకున్నారు అంతేకానీ నా జీవితం గురించి ఆలోచించలేకపోయారు

పెళ్ళయింది

సరళతో మాట్లాడలేక పోయేవాడిని

మొదటి రాత్రి నాడు కూడా మనస్ఫూర్తిగా మాట్లాడలేక పోయాను ఆమెకు అందం లేక పోవచ్చు కానీ అమ్మాయి కలలుగనే వయసు ఆ వయసులో ఆడది భార్యగ భర్త నుండి ఏం కోరుకుంటుందో తెలుసు తోడు కావాలి నీడ కావాలి కోరికలు పంట పండాలి అన్నీ తెలుసు అయితే సరళకు ఏవీ ఇవ్వలేక పోయాను కారణం అయిష్టత సరళంటే నర నరాల్లో జీర్ణించుకు పోయిన అయిష్టత నా మనసు మార్చుకోలేక పోయింది

మొదటి రాత్రి నా అయిష్టాన్ని లెటరు ద్వారా చెప్పాను ఆ సమయంలో ఆమె మనసు ఎంత క్షోభించిందో తెలుసు అయినా నా మనసు చలించలేదు

రోజులు సంవత్సరాలు గడిచాయి

సరళ తల్లి తండ్రులు పోయిం తర్వాత అంతవరకూ ఈ కటుంబంతో గల సంబంధాలను పూర్తిగ త్రెంచేసారు అమ్మా, నాన్న అప్పుడప్పుడు సరళ గురించి బాధ పడే అమ్మా నాన్న తర్వాత సరళ ప్రసక్తే తీసుకు రావడం మాని వేసారు

అప్పటికే నేను హైదరాబాదులో బి ఇ చదువుతున్నాను చదువులో పడి నేను పూర్తిగ సరళ జ్ఞాపకాలను మరచి పోయాను

సరళ ఎక్కడుందో, ఎవిధంగా ఉందో కూడా నేను ఆలోచించలేదు ఈ విషయంలో నేను ఘూర్ఖుడినే

ఫైనలియరులో జరిగిన సంఘటన నా కంటి పొరలను విడదీసింది

శ్వేత నా స్నేహితుడి చెల్లెలు రోజూ స్నేహితుడింటికి వెళ్ళే వాడిని నాకు తెలియకుండానే నా మనసు శ్వేత వైపు మళ్ళేది శ్వేత కూడా నన్ను ప్రేమిస్తుందని తర్వాత తెలుసుకున్నాను

శ్వేత ప్రేమలో సరళను మరచి పోయాను

రోజులు ఆనందంగా గడుస్తున్నాయి

ఒకరోజు శ్వేత తన స్నేహితురాలి రిజిష్టర్ మ్యారేజుకు నన్ను రమ్మని పట్టు పట్టడంతో ఆ పెళ్ళికి వెళ్ళాను

ఆ జంటను చూసి ఆశ్చర్య పోయాను

ఆమె తెల్లగా పాల రాతి శిల్పంలా అందంగా ఉంది

అతను నలుపు చాయలో ఆమె ముందు వెలవెల పోతున్నాడు

ఆమె అతన్ని ప్రేమించి పెళ్ళి చేసుకుంది

ఆ జంటను చూసి, ప్రేమించడానికి, ప్రేమలో జీవించడానికి కావలసింది మంచి మనసు కానీ బాహ్య ఆకర్షణ కాదని ఆమె చెబుతుంటె అందరూ ఆమెను గొప్పగా అభినందించారు

ఆమె అందరికి తన భర్తను గర్వంగా పరిచయం చేసింది

ఈ పెళ్ళి నాలో ఆలోచనలను రేకెత్తించింది

వెనక్కు తిరిగి చూసాను

నా కళ్ళకు సరళ కనబడింది

సరళకు ఎంత ద్రోహం చేసానో గుర్తుకొచ్చింది

బార్య ఉండగా మరో అమ్మాయి ప్రేమలో పడడం ఏవీ తెలియని ఆ అమ్మాయిలో ఆశలను కలిగించడం ఎంత పాపమో తెలుసుకున్నాను

అప్పటికే శ్వేత నాతో పెళ్ళికి అంగీకరించమని వాళ్ళ తల్లి తండ్రులకు చెప్పడం, వాళ్ళ సంతోషంగా ఒప్పుకోవడం కూడా జరిగి పోయింది ఆ మాట నాతో చెప్పి నన్ను ఆనందంలో ముంచెత్తాలని పరుగెత్తుకుని వచ్చింది శ్వేత నా దగ్గరకు

పశ్చాత్తాప హృదయంతో సరళను దగ్గరకు తీసుకోవాలో, కల్మషం నిండిన గుండెను తెలియక గుడిగా భావించి దేవతగా నిలిచి పూజాలని కలలు కంటున్న శ్వేతకు నిజం చెప్పి దూరం చెయాలో తోచని స్థితిలో పడ్డాను అమ్మాయిల జీవితాలతో ఆడుకుంటున్న నాకు ఏ శిక్ష వేసినా సరిపోదు

శుభవార్త చెబుతానంటూ చనువుగా నా గుండెలపై వాలింది శ్వేత నా చేతులతో ఆమెను మరింత దగ్గరగా తీసుకుని ఏమిటి చెప్పవూ అని నేను బ్రతిమాలి అడిగితే చిలిపిగా మారాం చెయ్యాలనుకుంది

నాకు పెళ్ళయింది నిన్ను మోసం చేసాను

అని ఎలా చెప్పాలి

చెప్పితే ఎలా రిసీవ్ చేసుకుంటుంది

సంతోషాన్ని తట్టుకోలేదు దుఃఖాన్ని ఆపుకోలేదు సున్నితమైన అందమైన, లలితమైన హృదయాన్ని ఆడదానికి భగవంతుడు ఇస్తే ఆ హృదయంలో తీయని కలలు నింపి ఆశలు, కోరికలు కల్పించి అవకాశం రాగానే ఆ సున్నితమైన హృదయాన్ని పగులకొట్టి పోతాడు మగవాడు ఇటువంటి మగవాడికి ఎటువంటి శిక్ష వెయ్యాలి

నన్ను నేను కంట్రోలు చేసుకోలేకపోయాను

మోసగాడు మగవాడు నాకు వర్తిస్తుంది

సూటిగా శ్వేత కళ్ళల్లో చూడలేక తలవంచుకునే సరళకు నాకు పెళ్ళయిన సంఘటన నుండి ఇంతవరకూ జరిగినది అంతా చెప్పాను

చాలా సేపటి వరకు శ్వేత ఆశ్చర్యంనుంచి తేరుకోలేక పోయింది

శ్వేత కళ్ళల్లో కన్నీళ్ళు

అవి పగిలిన గుండె నుండి వస్తున్న నెత్తుర్లు

అంతే వెళ్ళిపోయింది

చాలా రోజుల వరకు నాకు కనిపించలేదు


ఎప్పుడు ఇంటికి వెళ్ళినా లోపల ఉన్నా లేనట్లు చెప్పించేది

రెండు నెలల తర్వాత

నాలో నేనే కుళ్ళిపోతున్న సమయంలో ఒకసారి నా రూంకు వచ్చింది శ్వేతను చూడగానే తలవంచుకున్నాను మాట్లాడ్డానికి ధైర్యం చాలడంలేదు రెండు నెలల్లో శ్వేత చాలా మారిపోయింది ఏవీ జరగనట్లే మామూలుగా మాట్లాడ్డానికి ప్రయత్నిస్తుంది

(ఇంకా ఉంది)

హైదరాబాదులో ఇటీవల రంజని' ఏ జి ఆఫీసు తెలుగు సాహితీ సమితి ఏర్పాటు చేసిన రంజని- కుందుర్తి అవార్డు ప్రధానోత్సవ సభలో ప్రసంగిస్తున్న శ్రీమతి రాజకుమారి ఇందిరా ధనరాజ్‌గిరి, శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్య, శ్రీ యన్ వి గోపాలశాస్త్రి, శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగార్లని కూడా చిత్రంలో చూడవచ్చు



జీవితపు విలువలు మారుస్తున్న నాళికా శిశువులు!




స్త్రీ గర్భకోశంలోని అండాశయం నుంచి స్త్రీ బీజ కణాలను వెలుపలికి తీయడం!


ఊహాతీతంగా శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ మానవ జీవితపు మవులిక విలువలలో అనుకోని మార్పులు వస్తున్నాయి. ఇది సహజ పరిణామమే అయినా ఈ మార్పులు మానవాభ్యుదయానికి దార తీస్తాయో లేక మానవ వినాశానికి మూల మవుతాయో అర్థం కాకుండా ఉంది. భవుతిక స్థాయిలో పరమాణువును విచ్ఛిన్నంచేసి ప్రళయాంతకమైన మారణాయుధాలను మానవుడు సృష్టించ గలిగాడు. జీవ రసాయనిక స్థాయిలో జన్యువును తన ఆధీనంలోకి తెచ్చుకొని సృష్టిలోనే విచిత్రాలను సరి క్రొత్తగా రూపొందిస్తున్నాడు. విచిత్రాలు అన్నీ వికృతాలు కాలేవు. అలా అని అన్నీ మానవ ప్రయోజనానికే తోడుపడలేవు. ఏది మంచి ఏది చెడు ఏది అవసరం ఏది కాదు – అనే విజ్ఞత మనిషికి కావాలి. సయిన్స్ గాడ్ ఫాదర్ కావాలని ఆశించడం తప్పు కాదు. అయితే సయింటిస్టు గుడ్ సమెరిటన్ కాకపోవడం మాత్రం తప్పే కదా!

టెస్ట్ ట్యూబ్ బేబీ శాస్త్ర రంగంలో పెద్ద సంచలనాన్ని రేపింది. ఇటీవల ఊపిరి పోసుకొన్న టిష్యూ కల్చర్ ఈ అంశానికి మరి కాస్త ఊపు నిచ్చింది. దురదృష్టవంతులైన తల్లి తండ్రులకు సంతానాన్ని కలుగజేసి వారికి జీవితం పట్ల ఆశను కల్పించడం లక్ష్యంగా టెస్ట్ ట్యూబ్ బేబీ రంగంలోకి వచ్చింది. ఇంతవరకు బాగానే ఉంది. ఎప్పుడైతే జన్యువుతో ఆడుకోవడం మొదలయిందో అప్పుడే విశ్వ వ్యాప్తంగా ప్రజా బాహుళ్యంలో ఒక విధమైన అసంతృప్తి రగులుకొంది. కృత్రిమ సంపర్క మంటేనే ప్రజలనుంచి నిరసన ఎదురైంది. తర తరాలుగా జీర్ణించుకొన్న సంప్రదాయపు వాసనలు ప్రజలలో నాటుకొని ఉండడంవల్ల వ్యతిరేకత ప్రకటితమవడం మామూలే. పరాయి పురుషుని వీర్యాన్ని పరోక్షంగా స్త్రీకి గర్భకోశంలో చేరేలా చేసి శిశూత్పత్తి నాంది పలకడం చాలకాలం క్రిందట జరిగింది. అందుకని వీర్య నిధి కేంద్రాలు ఏర్పడ్డాయి. ఈ విషయంలో మరి కాస్త ముందు కెళ్ళి రాబర్ట్ గ్రహమ్ నోబెల్ బహుమతి గ్రహీతల వీర్య నిధి కేంద్రాన్ని ప్రత్యేకంగా నడపడానికి నిశ్చయించుకొన్నాడు. నోబెల్ వీరులే తెలివి గలవారా అంటే అది వేరే విషయం. స్త్రీ బీజ కణాలను గాజు గిన్నెలలో ఉష్ణోగ్రతను క్రమబద్ధం చేసే యంత్రాలలో ఉంచి, వీర్య కణాలను ప్రయోగశాల పరిస్థితులలో వాటితో కలిపితే కొన్ని వందల సంయుక్త బీజ కణాలు ఏర్పడుతాయి. ప్రతి సంయుక్త బీజకణమూ మానవ పిండంగా ఎదగ గలుగుతుంది. ఇలా పిండాలను అసంఖ్యాకంగా తయారుచేసి జన్యుపరమైన మార్పులవల్ల కలిగే వ్యాధులను పరిశోధించడం చేయాలని ఒక పథకం ఆలోచిస్తున్నారు. ఆశయం మంచిదే అయినా మానవ పిండాలను కప్పలలాగా, ఎలుకలలాగా, కోతులలాగా పరిశోధన కోసం విచ్చల విడిగా ఉపయోగించడాన్ని ఎవరూ సమ్మతించడం లేదు. నైతిక విలువల ప్రమేయం ఇక్కడ ప్రధానమై పోయింది. మనిషికి జంతువుకు పూర్తిగా తేడా లేకుండా పోతుందని, ఇదంతా నాగరికతేనా అని ప్రశ్నించేవారు ఎక్కువవుతున్నారు.

స్త్రీ బీజకణాల ఫలదీకరణ సామర్థ్యాన్ని సూక్ష్మదర్శిని ద్వారా నిర్ధారించడం!



వీర్య నిధి కేంద్రాలకు బదులుగా సంయుక్త బీజ కణ కేంద్రాలు రూపొంద నున్నాయి సంతానవతి కావాలని కోరుకొనే స్త్రీ గర్భకోశంలోకి సంయుక్త బీజ కణాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుంది సాధారణంగా పరాయి వస్తువును – జీవమున్నదైనా లేనిదైనా – గర్భకోశం స్వీకరించదు దాని కండరాలు ముడుచుకొని పోతాయి కాబట్టి గర్భకోశం తిరస్కరించడానికి అవకాశం ఇవ్వకుండా ఎంతో చాక చక్యంగా సంయుక్త బీజ కణాన్ని ప్రవేశపెట్టవలసి ఉంది అదే సమయంలో సంయుక్త బీజ కణం దెబ్బ తినకుండా చూడాలి మామూలుగా సంయుక్త బీజ కణాలు ద్రవ నత్ర జనిలో చాల తక్కువ ఉష్ణోగ్రత వద్ద (-200 డిగ్రీల సెంటీ గ్రేడ్ వరకు వెళతారు!) నిలువ ఉంటాయి అయితే వాటిలో యాభై శాతం మాత్రమే పిండోత్పత్తి దశలను పూర్తి చేసుకొనే స్థాయిలో ఉంటాయి ఒక సంయుక్త బీజకణాన్ని స్త్రీ గర్భకోశంలో ప్రవేశ పెట్టాక రెండు వారాల తరువాత ఆ స్త్రీ గర్భం దాల్చే అవకాశం ఇరవై శాతం వరకు ఉంటుంది అదే రెండు సంయుక్త బీజ కణాలయితే ఇరవై ఎనిమిది శాతం వరకు మూడు సంయుక్త బీజ కణాలయితే ముప్పై ఎనిమిది శాతం వరకు గర్భధారణకు అవకాశం ఉంటుంది కాబట్టి సంయుక్త బీజ కణాలను మూకుమ్మడిగా తయారు చేయడం జన్యుపరంగా మార్పులు కొనసాగించి వాటిని ఆరోగ్యవంతంగా ఫలవంతంగా రోగ నిరోధక శక్తి కలిగి ఉండే విధంగా రూపొందించడం, ఆ తరువాత ఆ సంయుక్త బీజ కణాలను గర్భకోశాలలోకి పంప శిశూత్పత్తికి తోడు పడడం – వంటి పరిశోధనలు నేడు ఎక్కువ మందిచేత ప్రశ్నింపబడుతున్నాయని చెప్పవలసి వస్తుంది ఇక్కడ లక్ష్య సిద్ధి కన్నా లక్ష్య శుద్ధి ప్రధానం!



గర్భం దాల్చిన మొదటి క్షణం! అండ గర్భాన్ని తొలచుకుని లోనికెళ్తున్న వీర్యకణం! పోటీ పడుతున్న మరో వీర్య కణం!

ప్రతిసారి విడుదలయ్యే వీర్యంలో రమారమి అరవై కోట్ల వీర్యకణాలు ఉంటాయి. అందులో ఒకటి మాత్రమే సంయోగంలో పాలుగొంటుంది!

పిల్లల్ని కని ఇవ్వడం మధురమైన అనుభవం అని అంటున్న న్యూజెర్సీ మహిళ వాలెరి!



కనిపెట్టడానికి తల్లులు వస్తున్నారు ఇద్దరు కొడుకులున్న న్యూ జెర్సీ దేశపు మహిళ 23 సంవత్సరాల వాలెరి బిడ్డను కని ఇవ్వడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తోంది ఈమె పది వేల డాలర్లను ఫీజుగా తీసుకొంటానని ప్రకటించింది కూడ! ఇలాంటి తల్లుల సంఖ్య ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో 150 వరకు చేరుకొందని బోగట్టా టెస్ట్ ట్యూబ్ బేబీలు ఇప్పటికే ఒక్క యునైటెడ్ స్టేట్స్‌లోనే రెండు లక్షల యాభైవేలకు పైగా ఉన్నాయట ఇక పోతే నోబెల్ బహుమతిని పొందిన వారినుంచి వీర్యనిధి కేంద్రం ద్వారా సంతానాన్ని కోరుకొంటున్న స్త్రీలు కూడ రోజురోజుకు ఎక్కువవుతున్నారని వార్త ఇటీవలే కొరిన్నె పార్పాలయిక్స్ అనే వివాహిత యువతి మరణించిన తన భర్త వీర్యంకోసం వీర్యనిధి కేంద్రంపై కోర్టులో దావావేసి గెలుపొందిన సంగతి విదితమే వీర్యంకోసం ఇలా పోరాటం జరపడమనేది బహుశా ప్రపంచ చరిత్రలోనే ప్రథమ పర్యాయం కావచ్చు! ఈ విధంగా ఆలోచిస్తూ పోతే మనం ఎక్కడికి వెళుతున్నామో అర్థంకాదు అలా అని ఈ చర్యలన్నీ అవివేకంతో కూడుకున్నవని తీసివేయడం కుదరదు మారుతున్న కాలానికి అనుగుణంగా మారకతప్పదు అయితే జాతి బవిష్యత్తుకు మాత్రం ముప్పు వాటిల్లకుండా చూచుకోవాలి

మానవ పిండాలపై ప్రయోగాలు జరిపేటప్పుడు చాల జాగ్రత్తగా వ్యవహరించాలి జన్యుపరమైన మార్పులు చేయడమనేది ప్రమాదంతో కూడుకున్న అంశం వీటి ఫలితాలు నిదానంగా తెలుస్తాయి జన్యువులో మార్పులు తేవడాన్నిఎవరూ హర్షించలేరు కాని ఆ మార్పులు మంచి కోసమే అయితే, రోగకారకాలైన లక్షణాలను కలిగి ఉన్న జన్యు ప్రాతిపదికలను తొలగించేందుకే అయితే – ఇలాంటి ప్రయోగాలను జరపడానికి సమ్మతించవచ్చు అది కూడ మానవాళి భద్రతకు ముప్పు రాకుండా, నైతిక విలువలకు మంగళ హారతి పాడకుండా, అవసరమైన మేరకు మానవ పిండాలను పరిశోధనలకోసం ఉపయోగించుకోవాలి జంతువులకు, మనుష్యులకు బేదాన్ని గుర్తించి మానవ స్పందనతో మానవత్వపు విలువలను కాపాడుకోవాలి

—డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

మరణించిన భర్త వీర్యంకోసం కోర్టుకెక్కి దావా గెలిచిన కొరిన్నె పార్పాలయిక్స్!



అపాలజీ

పాలగిరి. వేణు

జనంతో క్రిక్కిరిసి వుంది ఆ హొటల్ కస్టమర్ల ఆర్డర్లు సర్వర్ల కేకలు. క్లీనర్ల హడావిడి అంతా కోలాహలంగా వుంది

ఆ మూలనున్న 'టేబిల్' క్లీనవుతూనే ఇద్దరు కాలేజీ కుర్రాళ్ళు కూర్చున్నారు రెండు దోశెలు చెప్పారు రెండు నిముషాల్లో దోశెలు వచ్చాయి పిచ్చాపాటి మాట్లాడుకుంటూ యింకో ఐదు నిముషాల్లో దోశెల్ని ముగించి కాఫీ చెప్పారు అందులో ఓ కుర్రాడు చేయి కడుక్కునేందుకు 'వాష్ బేసిన్' దగ్గరకెళ్ళి చేయి శుభ్రం చేసుకుని కర్చీప్'తో చేయి,తుడుచుకుంటూ వచ్చి తన కుర్చీలో కూర్చున్నాడు 'కర్చీప్' అతడి చేతిలో నుండి జారి నేలమీద పడింది అది ఆ కుర్రాడు గమనించలేదు

కాఫీలతో బాటు 'ట్రే'లో ప్రక్క టేబుల్ వాళ్లకు గారెలు యిడ్లీలు తెచ్చాడు సర్వర్ 'సర్వర్ కుడి-కాలు 'కర్చీప్ మీద పడింది పొరపాటున అప్పుడే తన కర్చీప్ మీద సర్వర్ కాలు పడడం చూశాడు ఆ కాలేజి కుర్రాడు

కళ్ళు కనపట్టం లేదా?

ఆ సర్వర్ వినలేదు అతడు వినే అవకాశం కూడ లేదు అంత బిజీగా వున్నాడు

ఆ కుర్రాళ్ళ టేబిల్ మీద కాఫీ కప్పులు వుంచారు నెమ్మదిగా

నిన్నే అడుగుతూంట? ఆ కర్చీఫ్ కుర్రాడు గట్టిగా అన్నాడు సర్వర్‌వైపు

ఏమయిందండీ? ఎంతో సహనంగా వినయంగా అడిగాడు సర్వర్

నా కర్చీప్‌ను కాళ్లతో తొక్కావ్ యిదిగో ముక్కుడుంది చూడు !

పొరపాటయింది సార్! నేను చూడలేదు అంటూ ఆ సర్వర్ వంగి 'కర్చీప్ ను నేల మీద నుండి అందుకుని టేబిల్ మీద వుంచాడు

కళ్ళు నెత్తి మీద ఉన్నట్లున్నాయి గురుడికి కర్చీఫ్ తొక్కుతూనే తెలియక తొక్కానంటున్నాడు

ఒళ్ళు బలిసినట్లుంది వెదవకు కళ్లెక్కడ కనపడతాయి వీపు మీద రెండు గుద్దులు పడితే-గాని పొగరు తగ్గదు

వీళ్లకి టిప్స్ ఇస్తూంటే ఒళ్ళు బలవకేం చేస్తుంది?

ఆ సర్వర్ తలెత్తి ఆ కుర్రాళ్ల వైపు చూశాడు ఆ కళ్లల్లో రక్తం కదులుతున్నట్లు, మనిషిలో కోపం రగిల్చిన ఆవేశంతో వుడుకుతున్నట్లుంది

చూడు ఎలా చూస్తున్నాడో? ఏం సర్వారావూ? కోపమొచ్చిందా? ఎగసెక్కంగా అన్నాడు కర్చీప్ కుర్రాడు

ఆ సర్వర్ ఏమీ మాట్లాడలేదు మౌనంగా ప్రక్క టేబిల్ వాళ్లకు పచ్చడి సాంబారూ కావాలంటే తెచ్చి పెట్టాడు గుండెల్లో రగులుతున్న ఆవేశం తన ఉద్యోగ నిర్వహణలో ఆవిరి అయిపోయింది యింతలో

బిల్' తెచ్చిపెట్టాడు ఆ కుర్రాళ్ల ముందు

బిల్‌కు సరిపడా డబ్బు టిప్స్ కు బదులుగా కాలిక్రింద పడి నలిగిన 'కర్చీఫ్ ను ఆ ప్లేట్లో వదిలి అక్కణ్నుంచి లేస్తూ చూడు బుజ్జీ! ఇంకోసారి యిలా చేశావంటే పళ్ళూడగొట్టి చెవులు మెలే

తొలు దీస్తాం ఏమనుకున్నావో' జాగ్రత అంటూ కదిలారు ఆ కుర్రాళ్ళు

మానర్‌లెస్ పెలోస్ అంటూ ఆ సర్వర్ తనలో తానే గొణుక్కున్నాడు ఆ గొణుగుడు ఏమిటో ఆ కుర్రాళ్లకు స్పష్టంగా వినపడింది ఆ కుర్రాళ్ళు ఇద్దరూ ఒక్కసారిగా వెనక్కి తిరిగారు కర్చీఫ్ కుర్రాడు సర్వర్ షర్టుకాలర్ని పట్టుకుని ముందుకు లాగాడు కోపంతో సర్వర్ చేతిలో వున్న గాజు గ్లాసులు జారికింద పడి ముక్కలయ్యాయి ఇంకో కుర్రాడు సర్వర్ మీదకు చేయి లేవనెత్తుతూంటే యింకో సర్వర్ వచ్చి అతణ్ని పట్టుకున్నాడు కుర్రాడు సర్వర్ మీదకు రాబోతుంటే హొటల్ ప్రొప్రయిటర్ రామవరావు కౌంటర్ దగ్గర్నుండి పరుగులాంటి నడకతో వచ్చి వాళ్ల మధ్యన పడ్డాడు ఆ సర్వర్‌కు తోటి సర్వర్లు వత్తాసు పలికేసరికి, ఆ కుర్రాళ్ళు కొంచెం తగ్గారు మిగతాజనం కూడ కుర్రాళ్లదే తప్పన్నట్లుగా మాట్లాడేసరికి ఆ కుర్రాళ్ళు వేగంగా వెనక్కి తిరిగి సర్వర్లను బండ బూతులతో తిడతూ హొటల్ నుండ వెళ్లి-పోయారు

రామవరావు సర్వర్లను తిట్టిపోశాడు 'కస్టమర్లతో మర్యాదగా మసలకపోతే ఉద్యోగాల్ని పీకేస్తానని మరోసారి హెచ్చరించాడు

హొటల్‌లో కొంచెం రష్ తగ్గింది దాంతో-బాటు కొంత వెసులుబాటు దొరికింది రామవరావుకు మురళీని ఎలిపించాడు

ఏం జరిగింది? మురళీ! ఆప్యాయత పుట్టి పడుతూంది రామవరావు మాటల్లో

జరిగింది చెప్పాడు తన తప్పు లేవన్నట్లు అంతా ఆ కాలేజీ కుర్రాళ్ళు తనను ఏడిపించారని ఉడకించారని మానర్‌లెస్ పెలోస్ అని తను అనడంలో ఏమి పొరపాటు లేదని మురళి చెప్పాడు

అలా నోరు జారకూడదని ఇంకోసారి నోటిని అలా కట్టేయకపోతే బా వుండదని హెచ్చరిక చేశాడు రామవరావు

మురళిలో ఆ కాలేజీ కుర్రాళ్ల ప్రవర్తన గుండెల్లో మంట రగిలిస్తోంది అయినా ఆవేశం మంచిది కాదని, తనకు తానే నచ్చ చెప్పుకున్నాడు ఇంకోపది నిముషాలు గడిచాయి ఉన్నట్లుండి హొటల్ ముందు పెద్ద గుంపు కనపడింది ఓ ఇరవై మంది కాలేజీ విద్యార్థులు వున్నారు వారి చేతుల్లో లారీ కర్రలున్నాయి ఇందాకటి కర్చీప్ కుర్రాడు అతడి మిత్రుడు గుంపు వెనగ్గా నిలబడ వున్నారు అందరూ వీరావేశంతో వూగిపోతున్నారు

ఇప్పుడు రండిరా కొడుకుల్లారా! ఒక్కొక్కణ్ని సరికిపా రేస్తాం ఏమనుకున్నారో? ఊ! రడి అంటూ ఓ విద్యార్థి పిచ్చిగా బూతులు మాట్లాడుతూ 'కౌంటర్' మీదున్న రామవరావు వైపు కదిలాడు

హొటల్‌లో వున్న పలచటి జనం బయటకు జారుకున్నారు విద్యార్థుల్లో ఉద్రేకం పెట్రేగి-పోతోంది తలా ఒక బూతును వదులుతున్నారు

రాఘవరావు కౌంటర్ విడిచి, విద్యార్థులకు రెండు చేతులెత్తి నమస్కారం చేస్తూ బాబూ! క్షమించండి పొరపాటయింది ఇంకోసారి జరగదని ప్రమాణం చేసి చెప్తున్నాను అంటూ భయంగా వణికిపోతున్నాడు

ప్రమాణాలూ, గిమానాలూ, నైజాంతా! ఆ నా-కొడుకుల్ని రానీండి తాడో పేడో తేలిపోవాలి

ఒరేయ్! కుర్చీలు, టేబిళ్ళు అద్దాల బీరువాలు లైట్లు ఊ! కానీయండి'

బాబ్బాబు! అంత పని చేయకండి మీ చేతులు పట్టుకుంటాను మీరేం చెప్తే అది చేస్తాను హొటల్ని మాత్రం ధ్వంసం చేయకండి అంటూ ఆ కుర్రాళ్లను మరింత ప్రాధేయపడ్డాడు రాఘవ-రావు

హొటల్లో ఏ సామాను మీద కుర్రాళ్ళు చేయి పడ్డా దాన్ని ఎదుర్కొనేందుకు సర్వర్లు, క్లీనర్లు

కిచన్ లోని కత్తులు, పెద్ద పెద్ద గరిటెలు కాలుతున్న కొరివి కట్టెలతో తయారుగా వున్నారు కాని వాళ్ళు మాత్రం బయటికి రాలేదు లోపలే వుండిపోయారు విద్యార్థుల కదలికలను గమనిస్తూ

వీధిలో హోటల్ ముందు జనం బాగా ప్రోగయ్యారు ఏ నిముషంలో విద్వంసక కాండ మొదలవుతుందో దాని పరిణామాలేంటో వూహిస్తూ మాట్లాడుకుంటున్నారే తప్ప యీ మారణ హోమాన్ని ఆపుదామనే వుద్దేశం ఎవరికీ లేదు అదో తమాషాగా వుంది వాళ్ళకు

ఆ హోటల్ ప్రక్క నుండీ ఎఱువుల వ్యాపారి మాధవరెడ్డి బియ్యం వ్యాపారి సులేమాన్‌ఖాన్ ముందుకొచ్చి విద్యార్థుల ముందు నిలబడి అసలు సంగతేమిటని ఆవేశాన్ని తగ్గించుకుని ఆలోచనలతో ప్రవర్తించమని హితవు చెప్పారు వాళ్ళకు మరి కొందరు తోడై ఆ భయంకర పరిస్థితిని అదుపు చేశారు

మానర్‌లెస్ ఫెలోస్, బ్రూట్స్ అని ఓ ఆప్ట్రాల్ సర్వర్ మా కాలేజీ విద్యార్థుల్ని తిట్టాడని, దాంతో-బాటు హోటల్‌లో వుండే సర్వర్లందరూ ఆ విద్యార్థుల్ని కొట్టడానికి మీదకు వచ్చారని, వాళ్ళకు బుద్ధి చెప్పడానికి వచ్చామని, ఈసారి కాళ్ళు చేతులు విరగ్గొడితేగాని 'కస్టమర్లపై దుడుకుగా ప్రవర్తించరని, విద్యార్థులంటే అల్లాటప్పాగాళ్ళు కాదని ఋజువు చేసేందుకే యిలా వచ్చామని ఆ కాలేజీ కుర్రాళ్ళలో ఒక కుర్రాడు ఎంతో ఆవేశంగా చెప్పాడు అక్కడ వున్న వాళ్ళందరికీను

హోటల్ ఆస్థి నాశనం చేస్తే విద్యార్థులకుగాని పని చేసే సర్వర్లకు ఏలాటి లాభం రాదని, కాని యజమాని రాఘవరావు మాత్రం నెత్తిన చెంగెట్టుకుని పోవాలని తమ విధ్వంసక ప్రయత్నాలు మాని, తిరిగి వెళ్ళండని పెద్దలు చెప్పినా ఒక్కో విద్యార్థి ఒక్కో రకంగా తమ అభిప్రాయాల్ని వెలిబుచ్చారు కడకు మానర్‌లెస్ ఫెలోస్ అన్న ఆ సర్వరు తమ అందరి ముందు అపాలజీ' కోరాలని కోరితేగాని తాము అక్కణ్ణించి వెళ్ళే పరిస్థితి వుండదని విద్యార్థులందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు రాఘవరావు సరేనన్నాడు తను ఆ సర్వరుతో 'అపాలజీ చెప్పిస్తానని విద్యార్థులను వచ్చిన ఆ పెద్ద మనుష్యులను అక్కడే వుండమని మురళి కోసం లోనికెళ్ళాడు



ఓ రెండు నిముషాల్లో తిరిగి వచ్చాడు రాఘవ-రావు ఆ సర్వర్ డ్యూటీలో లేడని యింటికి వెళ్ళాడని, మళ్ళీ రేపు మధ్యాహ్నం రెండు గంటలకు వస్తాడని ఆ సమయానికి విద్యార్థులు వస్తే వారి ముందు అతడితో అపాలజీ చెప్పిస్తాననీ ఎంతో నమ్మకంగా ఆ విద్యార్థులకు నచ్చ చెప్పాడు రాఘవ-రావు మాధవరెడ్డి, సులేమాన్‌ఖాన్‌లు కూడ వారికి బరోసా యిచ్చారు రేపు రెండు గంటలకు తప్ప-కుండా వస్తామని. అపాలజీ చెప్పించకపోతే హోటల్ నామరూపాలు వుండవని కౌంటర్ మీద గుద్ది గుద్ది చెప్పి వెళ్ళిపోయారు ఆ విద్యార్థులు పోతూ పోతూ ఓ విద్యార్థి ఓ రాయి తీసి హోటల్ రాఘవ బోర్డు మీద విసరబోతే గురి తప్పి మాధవ-రెడ్డి ఎరువుల కొట్టుపై వుండే నియోన్ల లైట్లతో వెలిగే ఓ ఎరువుల కంపెనీ అడ్వర్టయిజుమెంటు మీద పడింది కుప్పలా పడ్డాయి గాజు ముక్కలు మాధవరెడ్డి తిట్టని తిట్టు తిట్టకుండా ఆ విద్యా-ర్థుల్ని అరగంటసేపు ఏకదాటిగా తిట్టిపోశాడు

రాఘవరావు ఆ రోజు హోటల్ కట్టివేశాడు సర్వర్లనుగాని, క్లీనర్లనుగాని వంట వాళ్ళనుగాని హోటల్లోనే బంధించేశాడు బయటకు వెళ్తే ఏ గొడవ జరుగుతుందోనని భయపడి, రాఘవరావు

మురళి, విద్యార్థులకు 'అపాలజీ' చెప్పే ప్రసక్తే లేదని ఏ తప్పు చేయకుండా తమను దోషులుగా చూడడం చాల బాదాకరమైన విషయం అని తమ అభిప్రాయాన్ని నిక్కచ్చిగా తెలిపారు హోటల్లో పని చేసే వాళ్ళందరూనూ రాఘవరావుకు ఏం చేయాలో తోచక నెత్తిన చేతులెట్టి కూలబడ్డాడు తనుకూడ యింటికి వెళ్ళకుండా, హోటల్‌కు కాపలా కాశాడు

రాత్రి సద్దుమణిగాక మురళిని పిలిపించాడు రాఘవరావు

చూడు! మురళీ!! నీవు ఆ విద్యార్థులకు 'అపాలజీ' చెప్తావనే నమ్మకంతోనే, వాళ్ళను రేపు రమ్మన్నాను పరిస్థితి ఎలా మారుతుందోనని, నీవు లోన వున్నా, నీవు, డ్యూటీలో లేవని చెప్పి, వాళ్ళని తిప్పి పంపించాను వాళ్ళ! ముందు రేపు నీవు అపాలజీ చెప్పలేదనుకో, నా హోటల్ నాశనమవు-తుంది నా బతుకు నాశనమవుతుంది ఎన్నో వ్యాపారాలు చేసి, నష్టపోయిన నేను, ఈ హోటల్ వ్యాపారంలో ఓ ఏడాదిగా స్థిమిత పడ్డాను నేను చేసిన అప్పులు యింకా తీరలేదు ఏలాంటి సమస్యలకు తావీయకుండా నీవు 'అపాలజీ' చెప్పేయడం మంచిది అలా కాదు నేనేం తప్పు చేయలేదు ఎందుకు చెప్పాలనుకుంటే మాత్రం యీ రాత్రికే యిక్కణ్ణుంచి వెళ్ళిపో నీకీయవలసిన జీతం గాకుండా మరో వంద రూపాయలు ముట్ట చెప్తాను ఆలోచించుకో? ఎంతో అనునయంగా, పరిస్థితులన్నీ వివరిస్తూ చెప్పాడు రాఘవరావు

క్షమించండి నా ప్రవర్తన వల్ల యింత గొడవ, రభస జరుగుతుందనుకోలేదు అదీగాక

కవితా నివాళి

నీకు రక్షణ గూర్చవలసిన
నీ భద్రతా దళ కింకరులే
నిన్ను కాల్చి నేలకు కూల్చిన
నిస్తుల దుఃఖ వార్తను విన్న
సకల భారత ప్రజానీకం
స్తంభించిపోయి ఒక్క క్షణం
కలగి కలగి కన్నీరు కురిసి
వల వల యేడ్చింది క్రుంగింది.
కనుల కట్టు నీ లేని లోటు
జనుల యెదల నీకున్న చోటు
నీదు నిర్మల జలనిది పోటు
ఎదను కుదిపి కంపింప చేసె
సంస్కార మింత లేక దుష్ట
శబ్దాల నాడు నిను తిట్టిన
నాయక స్వాములు నేడు నిను
అభిమతించు తీరు వీక్షింప,
దేశం రాజకీయ రంగం
తేపకు రంగు పూత మార్చే
సంచలన మాయా (వి) రూప
జగత్తుగ గోచరిస్తున్నది
ఈ రంగుల రాజకీయాల
ఏల్బడి నుండి మము రక్షించు
నీ యాత్మ శక్తికి కర్పూర
నివాళి చేకొమ్ము! ఇందిరా!

—జ్యోతి

అపాలజీ

మాలాంటి జీవితాల్లో 'అపాలజీ'కు కూడ యింత విలువ వుంటుందని మొదటిసారిగా తెలుసు-కున్నారు మీరు మాలాంటి పని వాళ్ళపై చూపిస్తున్న ఆప్యాయతకు, ఆదరణకు ఎంతో ఋణపడి ఉన్నాం మా వల్ల మీకు అన్యాయం జరిగితే భగవంతుడు కూడ మమ్మల్ని క్షమించలేడు మేము తినేది మీ తిండి, కట్టేది మీ బట్ట మీరు చెప్పినట్లే వింటాను ఆ విద్యార్థులకు 'అపాలజీ' కాదు, వాళ్ళ కాళ్ళు పట్టుకుని మా తప్పు క్షమించం-డని కోరుకుంటాను మీరు నిశ్చింతగా వుండొచ్చు ." అంటూంటే మురళి కంఠం వణికింది

రాఘవరావు చలించాడు మురళి శిరస్సు మీద తన కుడి చేయిని వుంచి ప్రేమతో నిమిరాడు

తప్పు నీది కాదు మురళీ! అయినా అది మనందరి బ్రతుకుల్ని శపిస్తోంది చూడు! మన వాళ్ళందరికి నచ్చ చెప్పి, రేపు ఎలాంటి గొడవలు రాకుండా చూసే బాధ్యత కూడ నీదే!

అలాగేనండీ! అంటూ మురళి, రాఘవరావు దగ్గర శెలవు తీసుకున్నాడు

అమ్మయ్య! అంటూ హాయిగా వూపిరి పీల్చాడు రాఘవరావు

ఆ రాత్రే మురళి తన తోటి పని వాళ్ళందరితో ముచ్చటించాడు రాఘవరావు పరిస్థితి చెప్పాడు తను 'అపాలజీ' చెప్పకపోతే జరగబోయే పరిణా-మాల్ని వివరించాడు విద్యార్థులు హోటల్ని నాశనం చేస్తే, హోటల్ మూతబడి, తమలాంటి బ్రతుకులు రోడ్డున పడతాయని తినేందుకు తిండి కూడ దొరకదని, తను అన్నీ ఆలోచించుకొనే ఆ విద్యార్థులకు 'అపాలజీ' చెప్పేందుకే నిశ్చయించు-కున్నానని చెప్పాడు పోనీ తను అలా చెప్పేందుకు వీల్లేదంటే యీ రాత్రికే తను ఎక్కడికైనా వెళ్ళి-పోతానని చెప్పాడు మురళి తమ పనియందు గౌరవం గల కొద్దిమంది వ్యక్తిత్వాన్ని గురించి పదే పదే మాట్లాడారేగాని చిట్టచివరకు మురళి అభి-ప్రాయానికి తల ఒగ్గారు నిరుద్యోగమంటే అందరికీ భయమే . ఆ రాత్రి అలా గడిచిపోయింది

ఉదయం మళ్ళీ హోటల్ తెరవబడింది మళ్ళీ మామూలే! రద్దీ ఎక్కువగానే వుంది నిన్నటి సంఘటన గురించి చాలమంది 'కస్టమర్లు' రాఘవ-రావును అడుగుతూంటే ఏదో కప్పదాటుగా జవాబు చెప్తూ తప్పించుకుంటున్నాడు

మురళి మనస్సు ఎక్కడో వుంది ఏదో యాంత్రి-కంగా పని చేస్తున్నాడు కాని ఏవో ఆలోచనలతో కొట్టుకులాడుతున్నాడు

గంటలు గడిచాయి మధ్యాహ్నం ఒంటిగంట దాటాక హోటల్ వాతావరణంలో గొప్ప మార్పు వచ్చింది గాలి స్థంభించినట్టు అదో సీరియస్-నెస్ రద్దీ కూడ తగ్గింది

రాఘవరావు పదే పదే వాల్‌క్లాక్ వైపు చూస్తు-న్నాడు , ఇంకో పది నిముషాల్లో వాల్ క్లాక్ రెండు గంటలు చూపించింది కొట్టిన ఐదు నిముషాల్లో నిన్నటి విద్యార్థులు ఎంతో హడావిడిగా ప్రవేశిం-చారు.

టేబిల్ ముందున్న సీట్లను ఆక్రమించారు నిన్నటి గుంపు కన్న రెట్టింపుగా వచ్చారు తాము రాకపోతే తమ పెద్దరికానికి ఎక్కడ మసి బూస్తారో-నని, తిట్టుకుంటూనే మాధవరెడ్డితో పాటు సులేమాన్‌ఖాన్ కూడ వచ్చి కూచున్నారు అందర్నీ ఆహ్వానిస్తూ, కాఫీలు 'సర్వ్' చేయించాడు రాఘవ-రావు విద్యార్థులు కాఫీలు తాగుతూనే తమలో తాము ముచ్చటించుకుంటున్నారు కాని వాళ్ళు మాత్రం దృఢ నిశ్చయంతో వచ్చినట్లు అవుపించారు కాని వాళ్ళ చేతుల్లో లాఠీలు మాత్రం లేవు


ఆప్కో కట్టిన తక్షణం-
మీలో వస్తుంది కావ్యనాయిక లక్షణం-
"తావలచింది రంభ" అని అంగీకరిస్తే ఆప్కో చీరలు అందుకు ప్రాణం పోస్తాయి. అందాలధునిలా వరూధినిలా మీకు అనూహ్యమైన, అనన్య సామాన్యమైన అందచందాలను అందిస్తై ఆప్కో చీరలు. చూపరుల చూపులను చలింప చేస్తై ఆప్కో చీరలు. కట్టుకున్న వారికి, మనసుని ఆకట్టుకున్నవారికి మీరు కావ్యనాయికలానే కనిపిస్తారు. అది నిత్యసత్యం! అది ఆప్కో చీరల మహత్యం!!
ది ఆంధ్రప్రదేశ్
స్టేట్ హాండ్లూం వీవర్సు
కోఆపరేటివ్ సొసైటి
లిమిటెడ్
హైదరాబాద్-500 029
చేనేతలు

రాఘవరావుకు ఎంతో బాద కలిగింది ఓ సర్వర్'తో 'అపాలజీ చెప్పించుకోడానికీ ఎంతో తమ విలువైన కాలాన్ని దుర్వినియోగం చేస్తున్నారు యీ విద్యార్ధులు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి, చెమటోడ్చి సంపాదించి, పంపే డబ్బుతో ప్రవర్తనా నియమావళిని ధిక్కరించి, లక్ష్య సాధనమైన చదువు ను చతికిలపరిచి, సంఘ శ్రేయస్సును మరచి, ముళ్ల బాటలో నడుస్తున్న యీ విద్యార్ధులను ఎవరు రక్షించాలి? వీరి మేదస్సును పదును పెట్టే, సక్రమమైన రాచబాటలో నడిపించి, దేశ అభ్యుదయానికి, ప్రగతి పదంలోనికి ఎవరు దారి చూపిస్తారు ? ఎవరో రావాలి అంతదాకా యీ తపన తప్పదు రాఘవరావు గుండెల్లో విద్యార్ధులపైన ఓ స్పందన కల్గించింది యీ వాతావరణమంతా!

ఎందుకైనా మంచిదని ముందువైపు షట్టర్లు వేయించాడు రాఘవరావు

డియర్ ఫ్రండ్స్ అంటూ ఓ మూల నుండి గంబీరంగా వినపడేసరికి అందరూ అంటు వైపు తలెత్తి చూశారు ఎదురుగ్గా మురళి ఇంగ్లీషు లో తన ప్రసంగం మొదలెట్టేసరికి అందరూ నివ్వెరపోయారు

మిమ్మల్ని యిలా కల్సుకుంటున్నందులకు నాకెంతో సంతోషంగా వుంది మిమ్మల్ని రోజూ నాకర్తవ్య నిర్వహణలో కల్సుకోవడం వేరు ఈ రోజుకు ప్రత్యేకమైన విలువ వుంది అపాలజీ చెప్పాలని మీరందరూ నన్ను పట్టుబట్టారు నేను తప్పు చేయలేదని అపాలజీ' చెప్పే ముందు కొన్ని విషయాల్ని మీకు మనవి చేస్తాను సావకాశంగా వినండి

మురళి యింగ్లీషు వాగ్ధాటికి నోరెళ్లబెట్టారు విద్యార్ధులు


అప్పుడు నేను 'ఆంధ్రా యూనివర్శిటీ లో ఎంతో కష్టపడి చదువుతూ యూనివర్శిటీకే ప్రదముడిగా రావాలని దీక్షతో, అహర్నిశలూ పాటు పడేవాణ్ని

అపాలజీ

అప్పుడో విషయం జరిగింది క్షమించండి ఆ విషయమేమిటో చెప్పే ముందు నా ఆర్ధిక పరిస్థితి చెప్పడం మంచిది నేను ఆర్ధికంగా బలహీనుణ్ని మాకు ఏలాటి ఆస్తిపాస్తులూ లేవు మా నాన్నగారు పోస్టల్ డిపార్ట్మెంట్‌లో ఓ గుమాస్తా చాలీ చాలని జీతం నాకు యిద్దరు చెల్లెళ్ళు పెద్ద వాణ్ని కావటం వల్ల చదువులో మంచి ఏకాగ్రత ఉత్సుకత చూపించడంవల్ల, మా నాన్నగారు ఎంతో శ్రద్ధ తీసుకుని ఆర్ధిక బాదల్ని తట్టుకుని నన్ను బి ఏ చదివించారు బి ఏ పాసయ్యాక ఏదైనా వుద్యోగం చూసుకుని, మా నాన్నగారికి ఆర్ధికంగా సాయపడుదామంటే మా నాన్నగారు ఒప్పుకోలేదు బి ఏ ఫస్ట్ క్లాసులో పాసయ్యావు కాబట్టి ఎం ఏ చదవాల్సిందేనని పట్టుబట్టారు శత విధాల మా నాన్నగారి ఆశయాల్ని తుంచి వేద్దామనుకొనేలోపుగా, నాకు ఆంధ్రా యూనివర్శిటీలో ఎం ఏ లో సీటు దొరకడం బలవంతాన చేరిపోవడం జరిగింది మా అమ్మ, చెల్లెళ్ళు బట్టలు కుట్టి, విస్తళ్ళు కుట్టి, స్వసుఖాల్ని విడిచి డబ్బు కూడబెట్టి నాకు పంపేవారు అందుకని మా నాన్నగారు కూడ ట్యూషన్లు చెబుతూ, ఎంతో శ్రమిస్తూ నాకు డబ్బు పంపేవారు నా బవిష్యత్తు మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు నా తల్లిదండ్రులు నేను ఎం ఏ

చదువుతూనే ఎద్ద ఉద్యోగమొస్తుందని, మా కుటుంబం ఎంతో సుఖపడుతుందని భావించారు నేను కూడ బాగా చదువుతూ, ప్రొఫసర్లకు నేనంటే మంచి అభిప్రాయాన్ని కలించాను అప్పుడు ఇందాక మీతో అన్న విషయం జరిగింది మా స్టాటిస్స్టిక్స్ ప్రొపెసర్‌గారు వుండే వారు నాకు ఏ ప్రాబ్లమ్ తెలియకపోయినా, వాళ్లింటికి వెళ్లి తెలుసుకునేవాణ్ని నా తెలివితేటల్ని ఎంతో మెచ్చుకుంటూ మిగతా విద్యార్ధులకు ప్రతిసారీ నన్నో ఉదాహరణగా చూపించేవాడు అది చాల మంది నా సాటి విద్యార్ధులకు కన్నెర్రగా వుండేది నా ఆర్ధిక బలహీనతను ఆసరాగా తీసుకుని ఏదో రకంగా నన్ను ఎగతాళి చేస్తూ మానసికంగా హింసించేవారు నా లక్ష్య సాదనకై వీటన్నిటిని ఖాతరు చేసేవాణ్ని కాదు ఆ ప్రొపెసర్‌గారికి ఓ అమ్మాయి ప్రివియస్ చదివేది అమ్మాయి అందమైంది హుషారైంది కూడాను ప్రొపెసర్‌గారింటికి అప్పుడప్పుడు వెళుతుండడం వల్ల ఆ అమ్మాయికి తెలియని పాఠాలు ఏవైనా వుంటే నన్ను అడిగి తెలుసుకునేది ,అదే మా యిద్దరి మద్య కొంచెం పరిచయం పెరిగింది కాని చనువు పెరగలేదని మీరు గమనించాలి మా మీదున్న అసూయతో కొందరు నా సహ విద్యార్ధులు మా పరిచయాన్ని పెడార్ధంగా తీసుకుని నేను రాసినట్లు ఓ ప్రేమలేఖను సృష్టించి ఆ అమ్మాయి చేతికి అందేలా చేశారు ఆ అమ్మాయి నిజా నిజాలు గ్రహించకుండా, నాపై కోపంతో వాళ్ల నాన్నగారిక తాపీగా అందించింది ఆ ప్రొపెసర్ కూడ ఏదీ ఆలోచించకుండా, మూర్ఖంగా ప్రిన్సిపాల్ కు యిచ్చాడు ప్రిన్సిపాల్ వుగ్రుడయ్యాడు వెంటనే డిస్మిస్ చేస్తానన్నాడే కాని నా చదువు, తెలివితేటలు అతనికి కళ్లెం వేశాయి ఓ మంచి విద్యార్ధి జీవితాన్ని నాశనం చేస్తే బావుండదని, ఆలోచించి, క్రమశిక్షణకు లొంగేలా ఆ అమ్మాయికి అపాలజీ చెప్పమన్నాడు చెప్పితే క్షమిస్తానని లేకపోతే తప్పకుండా కాలేజీ నుండి డిస్మిస్ చేస్తానని బెదిరించాడు నేనేం తప్పు చేయలేదు ఆ వుత్తరాన్ని నేను రాయలేదు అని పలుమార్లు చెప్పానే గాని 'అపాలజీ మాత్రం చెప్పనన్నాను చేయని తప్పుకు నాకెందుకు శిక్ష? శిక్ష పడినా దాన్ని శిరసావహించేందుకు నేను సిద్ధంగా వున్నానే తప్ప, చేయని నేరానిక మాత్రం నేను తల ఒగ్గలేకపోయాను ప్రిన్సిపాల్‌ను ఎంతో వేడుకుని ఆ వుత్తరం ఎవరు రాశారో దర్యాప్తు చేయమని చెప్పినా పలితం లేకపోయింది విది నాకు ఎదురైంది ఎం ఏ లేకపోతే బి ఏ తోనైనా ఉద్యోగాన్ని సంపాదించుకోలేనా అనే మొండి ధైర్యంతో యూనివర్శిటి నుండి బయట పడ్డాను అనేకంటే బయటకు గెంటబడ్డాను అదీ బలవంతంగా అంటే సమంజసమేమో? ఈ సంగతి విన్నాక నాన్నగారి ఆరోగ్యం పాడయింది ఎన్ని మందులు ఎంత మంది డాక్టర్లు లాబం లేకపోయింది ఆ రోజున యింకో క్షణంలో కన్ను మూస్తారనగా మురళీ! నివు తప్పు చేయలేవు చేయవని కూడ నాకు తెలుసు కాని మనమంతా విది వంచితులం నాయనా? మీ తల్లిని చెల్లెళ్లను ఎలా కాపాడుకుంటావో ఏమో? అంటూ నా చేతుల్ని తన చేతుల్లోకి తిసుకుని ఎంతో ఆప్యాయతతో నిమురుతూనే కళ్ళు మూశారు మా నాన్న నా బతుకు చిన్నాభిన్నమయిపోయింది నేను ఏదో పెద్ద చదువు చదివి పెద్ద ఉద్యోగాన్ని చేసి, ఆర్ధికంగా మా కుటుంబాన్ని ఎంతో ఆదుకుంటానని మానాన్న

బొబ్బిలి లయన్స్‌క్లబ్‌వారి అధ్వర్యంలో రామభద్రపురం పశువుల ఆసుపత్రిలో పాడి పశువులలో గర్భాశయ వ్యాధి నివారణ చికిత్సా శిబిరం నిర్వహించిన సందర్భంగా పాల్గొన్న బొబ్బిలి లయన్స్‌క్లబ్ కార్యదర్శి శ్రీ టి ధనుంజయరావు, డా నారాయణమూర్తి, డా రాఘవేంద్రరావు, శ్రీ ఎం ఆర్ షా ప్రభృతులని చిత్రంలో చూడవచ్చు



అమ్మ కలలు ఏమయ్యాయి ? ఎన్నో ఉద్యోగాలకు ప్రయత్నించి, ఎన్నో యింటర్వ్యూలకు హాజరయి, ఓడిపోయి యీనాడు యిలా 'సర్వర్'గా బ్రతుకుతున్నానంటే ఏమిటా కారణం? ఆ రోజు 'అపాలజీ' చెప్పి వుంటే నా బ్రతుకు యిలా మోడువోయేదా చెప్పండి అప్పుడు అదో అహం గర్వం ఏం మనం బతకలేమా అనే మొండి ధైర్యం తెలియని వయస్సు పొంగు రుచి చూడని అనుబవాలు యిప్పుడు ఈ జీవిత పాఠాన్ని నేర్పాయి అప్పుడు 'అపాలజీ'ను చెప్పించలేకపోయాయి ఇదంతా పూర్వ కథ ఫ్రెండ్స్!

ప్రస్తుతానికి వస్తాను మీరందరూ నేను 'అపాలజీ' చెప్పాలంటున్నారు చెప్తాను కూడాను అయినా 'తప్పు' ఆరోజు చేయలేదు ఈ రోజు కూడ చేయలేదు నేను 'అపాలజీ' చెప్పకపోతే మాత్రం యీ పాటి బ్రతుకుతెరువు కూడ పోతుంది రోడ్లమ్మట అడుక్కు తినాలి దానిక్కూడ ఎంత పోటీ వుందో తెలుసుకదా? ఈ 'సర్వర్' వుద్యోగం చేస్తూ ఏదో కొంత మిగిల్చిన డుబ్బును మా అమ్మకు పంపుతూ, ఏదో దూరంలో వుద్యోగం చేస్తున్నాడనే భ్రమను కల్గించిన నేను, మళ్ళీ నిరుద్యోగిగా బతకాలా? నిరుద్యోగంకన్నా హేయమైంది లేదు ప్రపంచంలో అనుభవ పూర్వకంగా చెప్తున్నా ఫ్రెండ్స్ ! నాకూ వ్యక్తిత్వం వుంది అయినా దాన్ని చంపుకుంటున్నాను ఎందుకో తెలుసా? ఆకలి బాధతో నన్ను నా కుటుంబాన్ని రక్షించుకోవడానికి! ఇదే రాఘవరావుగారు అంటే మా ప్రొప్రయిటర్‌గారు ఆర్నెల్ల క్రితం నేను ఆకలికి తట్టుకోలేక, శోష వచ్చి పడిపోతే, నన్ను లేవదీసి, నా పరిస్థితి గ్రహించి, మానవత్వంతో నన్ను చేరదీసి, యీ హోటల్లో 'సర్వర్'గా వుంచుకున్నారు అయితే ఈ రోజు మీ అందరికీ 'అపాలజీ' చెప్పకపోతే, వారి హోటల్ సర్వ నాశనమవుతుంది మా అందరి బతుకులు బజార్న పడతాయి అప్పుడు నా బతుకు ఏమి కావాలి? నా తల్లి, చెల్లెళ్ళు ఏమవుతారు? ఈ రాఘవరావుగారు ఎంత ఆర్థికంగా నష్ట పడతారు? నా తోటి సర్వర్లు, క్లీనర్లు మిగతా అందరూ పిచ్చి కుక్కల్లా తిరుగుతారు అందుకనే మీకు 'అపాలజీ' చెప్తాను అంటూ మురళి ఎంతో ఆర్ద్రతగా చెప్తున్నాడు నిశ్శబ్దమైన వాతావరణం ఫ్యాన్ల రొద తప్ప

స్టాపిట్! మై డియర్ ఫ్రెండ్! నేను చెప్పాలి క్షమాపణ మీరు కాదు ' అంటూ వేగంగా ముందుకొచ్చాడు కర్చీఫ్ విద్యార్థి వచ్చి మురళిని కౌగలించుకుని, ఆప్యాయత వుట్టిపడుతున్నట్లు చేతుల్ని కలిపాడు సాదరంతో అంతవరకు ఎంతో భారంగా మురళి కథ వింటున్న విద్యార్థులలో చలనం వచ్చింది అందరూ మురళి అనుభవాల్ని విని కరిగిపోయారు ఒక్కొక్కరే వచ్చి మురళిని గౌరవంగా స్పృశించారు రాఘవరావు, మాధవరెడ్డి, సులేమాన్‌ఖాన్ మురళిని దీవించారు 'షట్టర్స్' తెరవబడ్డాయి మరోసారి విద్యార్థులందరికీ కాఫీలు సర్వ్ చేశారు విద్యార్థులు మురళి, రాఘవరావు దగ్గర శెలవు తీసుకుని వెళ్ళిపోతున్నారు మురళి తన జేబులోంచి తెల్లటి మల్లెపూవులాంటి కర్చీప్ తీసి ఆ కర్చీఫ్ విద్యార్థికి అందజేశాడు ఆ విద్యార్థి ఎంతో సంబరంగా దాన్ని చూసుకుంటూంటే యింకో జేబు నుండి నిన్నటి కథకు మూలమైన కర్చీఫ్‌ను తీసి తన ముఖాన్ని మృదువుగా అద్దుకున్నాడు మురళి అర్థమయినట్లు స్వచ్ఛంగా నవ్వాడు ఆ విద్యార్థి విద్యార్థులు వెళ్ళిపోయారు వాళ్ళతో బాటు మాధవరెడ్డిను, సులేమాన్ ఖాన్ కూడాను

మురళీ! ఒక నిముషం ఇన్ని రోజులు నీకు చదువు రాదని ఏదో అమాయకుడని అనుకున్నాను ఇంత గొప్పవాడివని నాకు తెలియదు ఒక్క మాట చెప్పడానికి బాధపడుతున్నాను మురళీ! ఎం ఏ చదివిన వాడివి యిలా నా దగ్గర సర్వర్‌గా పని చేయడం నాకెంతో నామోషిగా వుంది పోనీ చదువుకు తగ్గట్టు వుద్యోగం యిచ్చి నా దగ్గర వుంచుకోవడానికా నా వ్యాపారమేమిటో నీకు తెలుసు నీ తెలివితేటల్ని కించపరచలేను అందుకని 'సర్వర్'గా నీవు పనికి రావు ఈ రోజుతో నీకు యీ ఉద్యోగం ఆఖరు నీకివ్వాల్సిన జీతంతో-బాటు యింకో రెండొందలిస్తాను బయటకు వెళ్ళి మంచి ఉద్యోగానికై ప్రయత్నం చెయ్యి అంటూ రాఘవరావు 'సీరియస్'గా వెళ్ళి కౌంటర్‌లో కూచున్నాడు

"భలేవారు సార్! బి ఏ లేదు ఎం ఏ లేదూ! రాత్రి మీతో మాట్లాడి వెళ్ళాక, ఏం చేయాలో తెలియక అందులో నిద్రపట్టకపోతేను. ఓ మూల పడి వున్న ఓ తమిళ మ్యాగజైను కనపడింది సార్! మద్రాసులో కొన్నాళ్ళు వుండడం వల్ల తమిళం మాట్లాడ్డం, రాయడం నేర్చుకొన్నాను సార్! ఆ పుస్తకాన్ని తిప్పుతూంటే ఓ కథ కనపడింది సార్! ఆ కథను అంటే ప్రొఫెసర్‌గారమ్మాయి ప్రేమలేఖను, నా అవసరానికి, నాకు అన్వయించేలా అనుభవాల్ని మలుపుకుని, ఆ విద్యార్థులకు కథ చెప్పాను ఏమయితేనేం ప్రశాంతంగా గడిచింది కదండీ! అంటూ మురళి ఎంతో అమాయకంగా రాఘవరావు వైపు చూశాడు


రాఘవరావు మురళిని చూస్తూ వుక్కిరిబిక్కిరి అయాడు

నీవు చెప్పింది కథ అన్నమాట నేనుకూడ అప్పుడే అనుకున్నాను నీవు ఎం ఏ చదవటమేమిటని? అయినా నీ తెలివితేటలకు, సమయస్ఫూర్తికి మెచ్చుకోకుండా వుండలేకపోతున్నాను ఈ నెల నుండి యింకో ముప్ఫై రూపాయలు యింక్రిమెంటు కూడ యివ్వకుండా వుండలేకపోతున్నాను నీవిక వెళ్ళి యీ రోజుకు 'రెస్టు' తీసుకో! ఇంకో సంగతి రేపు కరెంటు ఆఫీసుకెళ్ళి బిల్లు కట్టి రావాలి !"

థ్యాంక్యూ సార్!' అంటూ ఎంతో సంతోషంగా మురళి అక్కణ్ణించి వెళ్ళిపోతుంటే రాఘవరావుకు ఒక సందేహం కలిగింది మురళి యింగ్లీషు ఎంత బాగా మాట్లాడాడు మరి ఏ చదువూ లేకుండా యింగ్లీషులో అంత ప్రావీణ్యం ఎలా సంపాదించాడు? పోనీద్దూ! తనకేందుకు? అవును మురళీ మాట్లాడుతూంటే మాధవరెడ్డి, సులేమాన్‌ఖాన్ ఎంత బాగా తలూపారు , తమకంతా అర్థమైనట్లు ,? తనకంటే ఏదో బొటాబొటిగా అర్థమైంది

మురళి తన గదిలోనికి వచ్చి నేల మీద కూలబడ్డాడు గదిలో ఎవరూ లేరు అమ్మ ఆరోగ్యం మరింత పాడయిందని మందులకని, యింట్లో ఖర్చులకని యింకో వంద రూపాయలు పంపమంటూ రెండో చెల్లెలు రాసిన ఉత్తరం మరోసారి చదువుకున్నాడు తన చదివిన ఎం ఏ, చదువు 'సర్వర్' వుద్యోగానిక్కూడ పనికి రాదంటోంది రాఘవరావు ముందు ఏదో తెలివిగా తప్పుకున్నాడు లేకపోతే?

ఒక్కసారిగా దుఃఖం గుండెల్లోంచి పొంగిపొరలింది గట్టిగా మరింత గట్టిగా భోరున ఏడ్చేశాడు మురళి □





మాధవి. "సంచలనం"

సినిమా

పామరులను విశేషంగా ఆకట్టుకున్నే రీతిలో రమేష్ నాయుడుగారు, కృష్ణమూర్తి రాజుగారు ఎంతో మనోహరంగా కంపోజ్ చేశారు ఇక సెల్వరాజ్‌గారి ఛాయాగ్రహణం, భాస్కరరాజుగారి కళా దర్శకత్వం గౌతంరాజుగారి ఎడిటింగ్‌తో డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావుగారు ఎంతో ఇన్‌స్పైర్ అయి, తమ ప్రతిభను చూపారు. ఫలితం నాకెంతో సంతృప్తి నిచ్చింది" అన్నారు డాక్టర్ కె శ్యామలమ్మ ఈమె చెప్పింది అక్షరాలా నిజమనిపించింది పాత్రికేయులకోసం ఈ చిత్రంలోని పాటలను ఇటీవల ప్రత్యేకంగా ప్రదర్శించినప్పుడు బేబీ లావణ్య నృత్యం ఈ చిత్రంలో హైలెట్ జయప్రద గుమ్మడి, రామకృష్ణ, నరసింహరాజు, ధూళిపాళ, సారధి, కృష్ణమూర్తిరాజు, ప్రకాష్, శ్రీలక్ష్మి ఇతర ముఖ్య భూమికలను నిర్వహించారు మాటలను రాజశ్రీ, పాటలను సి నారాయణరెడ్డి, రాజశ్రీ రాశారు అతి త్వరలో విడుదలవుతుంది ప్రణయ కావ్యం

హీరో కృష్ణ దర్శకత్వంలో ద్విభాషా చిత్రం

"వెరైటీ జానపద చిత్రం జూన్ నుంచి తెలుగు హిందీ భాషల్లో ఒకేసారి షూటింగ్ ప్రారంభమవుతుంది. హిందీలో జితేంద్ర హీరో" అన్నారు కృష్ణ పద్మాలయా సంస్థ ద్వితీయ కన్నడ చిత్రం "అమరదీపం" బోయిన సుబ్బారావు దర్శకత్వంలో తయారౌతోంది. "పాతాళభైరవి" హిందీ చిత్రం కోసం పద్మాలయా స్టూడియోలో భారీ సెట్టులు వేస్తున్నట్లు నిర్మాత జి హనుమంతరావు తెలిపారు "నీడ" చిత్రం ద్వారా పరిచయం గావింపబడిన హీరో కృష్ణ తనయుడు రమేష్ 1985 లో పద్మాలయా సంస్థ కె. రాఘవేంద్రరావు, భారతీరాజా రాజేంద్రసింగ్ దర్శకత్వంలో నిర్మించే మూడు చిత్రాలలో కథా నాయకుడుగా నటిస్తాడు

రాశి ఆర్ట్ మూవీస్ "అగ్గి పిడుగు" చిత్ర విశేషాలు

"ఈ చిత్రం ద్వారా పరిచయం గావింపబ రవిచందర్ కన్నడంలో ప్రముఖ నటుడు, నిర్మాత మంచి ఫైటర్, డాన్సర్ కూడా హీరోయిన్ దేవీబాల 15 మలయాళ చిత్రాల్లో నటించింది ఈ చిత్రాన్ని సమర్పించే గిరిబాబు ఒక వెరైటీ పాత్రను నిర్వహిస్తారు ప్రభాకరరెడ్డి, హరిబాబు, గోకిన రామారావు, సుదర్శన్, పి ఎల్ నారాయణ, కె కె శర్మ, అనూరాధ, స్మిత, జయమాలిని, కె విజయ,

ఎ. ఎన్. ఆర్. తో డాక్టర్. కె. శ్యామలమ్మ నిర్మించిన "సంగీత సామ్రాట్"

"బాల్యం నుంచి లలిత కళల పట్ల నాకెంతో ఆసక్తి. చిన్నప్పుడే శాస్త్రీయ నృత్యాన్ని నేర్చుకున్నాను. ఇప్పటికీ తిరుపతిలో నా ఆధ్వర్యంలో శ్యామలా ఆర్ట్ అకాడమీ నిర్వహింపబడుతోంది. నా ఏడో ఏట నుంచే అక్కినేనిగారి అభిమానురాల్ని వారితో ఏనాటికైనా సంగీత నృత్య ప్రధానమైన చిత్రాన్ని తీయాలని ఈ 'సంగీత సామ్రాట్' కథను 12 ఏళ్ళ క్రితమే తయారు చేశాను కాస్త క్లాసిక్‌గా ఉందేమో అన్న ఆ 'నట సామ్రాట్' నా ఉత్తమాభిరుచిని గుర్తించి ప్రధాన పాత్ర నిర్వహించడానికి అంగీకరిస్తూ, ఈ చిత్ర నిర్మాణంలో మాకెంతో సహాయ సహకారాలను అందజేశారు ఇలాంటి చిత్రాలు నిర్మించటం సాహసంగా కొందరు భావించినా – 'శంకరాభరణం, ఆనంద భైరవి' చిత్రాలను ఆదరించిన ఉత్తమాభిరుచి గల ప్రేక్షకులు ఉన్నారన్న దృఢ నమ్మకతో లాభ నష్టాల గురించి ఆలోచించకుండా ఒక చక్కని కళాఖండాన్ని రూపొందించాలనే దీక్షతో నే మా శ్యామలా ఫిలిమ్స్ యూనిట్‌లోని ప్రతి ఒక్కరూ ఎంతో కృషి చేశారు శాస్త్రీయ సంగీత నృత్యాలను పండిత

విశేషాలు

-జి. వి. జి.

విజయలక్ష్మి పండరీబాయి ఆర్టిస్టులు చిత్రమంతా ప్రదానంగా కనిపించే గుర్రాలతో పాటు చిరుత ఎలుగుబంటి, కుక్క వగైరా జంతు జాలం కూడా ఉంటుంది పూర్తిగా ఔట్‌డోర్‌లో, ఎక్కువగా అడవులు, పర్వత ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుంది" అన్నారు గిరిధర్ ఈయన దర్శకత్వం నెఱపే రాశి ఆర్ట్ మూవీస్ "అగ్ని పిడుగు" చిత్రానికి పెరాల రచన, చక్రవర్తి సంగీతం, వేటూరి గీతాలు, విజయ్ ఛాయ హార్స్‌మన్ బాలు సాహసాలు, భాస్కరరాజు శిల్పం, ప్రకాష్ – సురేష్ నృత్యాలు, గణేశ్ సహకార దర్శకత్వం తెర వెనుక హంగులు వచ్చే జూన్ నుంచి నిర్మాత దేవేంద్రరాజు ఎ కోదండ రామిరెడ్డి దర్శకత్వంలో ఓ భారీ చిత్రాన్ని నిర్మిస్తారు

దాసరి దర్శకత్వంలో మరో ప్రయోగాత్మక చిత్రం "కసి"

"ఇద్దరు యువతులు మినహా మిగతా అందరూ సెలెక్ట్ అయినట్లే, డిసెంబర్ 10 నుంచి వైజాగ్‌లో గాని, హైదరాబాద్‌లో గాని పూర్తి ఔట్‌డోర్‌లో షూటింగ్ జరుగుతుంది" అన్నారు దాసరి నారాయణరావు "నీడ, పాలు-నీళ్ళు" అనంతరం రామినేని సాంబశివరావు నిర్మించే తెలుగు చిత్రవారి "కసి" చిత్రాన్ని సత్యం సంగీతం, శ్రీనివాసరాజు కళ, కృష్ణంరాజు కూర్పుతో దాసరి పద్య సమర్పిస్తారు

వంశీ దర్శకత్వంలో "అన్వేషణ"

"సస్పెన్స్‌తో జలదరింప చేసే సన్నివేశాలు గల ఇతివృత్తం తలకోన అడవుల్లో నవంబర్ 5 నుంచి 20 వరకు మొదటి షెడ్యూల్‌ను పూర్తి చేశాం," అన్నారు వంశీ ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే రామ్‌కుమార్ ప్రొడక్షన్స్ "అన్వేషణ" చిత్రంలో భానుప్రియ, మురళి నాయికా నాయకులు సత్యనారాయణ, శరత్‌బాబు, రాళ్ళపల్లి, శుభలేఖ సుధాకర్, అన్నపూర్ణ ఇతర పాత్రధారులు ఇళయరాజా సంగీతం, ఎం వి రఘు ఛాయ, తోట తరణి శిల్పం, జగ్గారావు ప్రొడక్షన్, కరమ్‌చంద్ నిర్వహణతో కామినేని ప్రసాద్ నిర్మాత

పద్మనాభం సమర్పించే హాస్య చిత్రమాల "హాస్యాభిషేకం"

"1943 లో 'పాదుకా పట్టాభిషేకం' చిత్రం ద్వారా గాయకుడుగా ప్రవేశించిన నేను 1944 లో 'మాయాలోకం' చిత్రం నుంచి హాస్య నటుడ్ని అయ్యాను ఇంతవరకు 300 చిత్రాలలో హాస్య పాత్రలు ధరించాను వీటిలో కొన్నిటినుండి చక్కని సన్నివేశాలను, పాటలను ఏర్చి కూర్చి 'హాస్యాభిషేకం' పేరుతో మా రేఖా అండ్ మురళి ప్రొడక్షన్ పతాకంలో డిసెంబర్‌లో విడుదల చేయడానికి నిశ్చయించాను" అన్నారు ప్రముఖ హాస్య నటుడు, దర్శక నిర్మాత బి పద్మనాభం.

"పుత్తడి బొమ్మ"లో నరేష్, అరుణ





సినిమా

క్రాంతి కుమార్ దర్శకత్వంలో ద్వితీయ చిత్రం "అగ్ని గుండం" అతి త్వరలో విడుదల

నిర్దోషిగా తనకు సంకెళ్ళు వేసిన చట్టం దోషిగా మాత్రం సంకెళ్ళు వేయలేదని సవాల్ చేసే వెరైటీ పాత్ర చిరంజీవిది అన్నారు క్రాంతికుమార్ ఈయన దర్శకత్వంలో స్వాతి చిత్రం అనంతరం తయారైన శ్రీ క్రాంతి చిత్ర వారి అగ్నిగుండం ఈయనకు యాక్షన్ చిత్రాల దర్శకుడుగానూ ఖ్యాతి తెస్తుందని రషెస్ చూసిన వారన్నారు అదిక వ్యయ ప్రయాసల కోర్చి హొగెనకల్ జలపాతం వద్ద వంద అడుగుల వంతెనను



మీ కత్తిరింపులు నేనొప్పుకోను! ఇది ప్రజల కోసం తీసిన సినిమాగాబట్టి వాళ్ళనే అడుగుతాను, ఎక్కడెక్కడ కత్తిరించమంటారో!

నిర్మించి చిత్రీకరించిన పతాక సన్నివేశాలతోపాటు అరేబియన్ షిప్‌లో బుల్‌డోజర్స్‌తో ఫైట్ సీన్‌లు హైలైట్స్‌గా భావింపబడుతున్నాయి యాక్షన్‌తోపాటు సెంటిమెంట్ మిళితమైన ఈ చిత్రంలో చిరంజీవి, సుమలత స్మిత, రావు గోపాలరావు, శరత్‌బాబు, నూతన్‌ప్రసాద్ రాళ్ళపల్లి ఉదయకుమార్ రాజీవ్ వేలు వీరభద్రరావు పాల్గొన్నారు సత్యానంద్ సంబాషణలు వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం వెంకట్ చాయ బాస్కరరాజు శిల్పం, కృష్ణ కూర్పు జయకుమార్ సహ దర్శకత్వం, రామచంద్రసారిక – దేవరిగిధర్‌ల నిర్వహణ, ప్రతాప్ సహకార దర్శకత్వం తెరవెనుక హంగులు స్వాతి చిత్రాన్ని క్రాంతి-కుమార్ దర్శకత్వంలో హిందీలో ఎల్ వి ప్రసాద్ నిర్మిస్తారు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ANDHRA SACHITRA VARA PATRIKA
ADVERTISEMENT TARIFF

(EFFECTIVE FROM 7-12-1984)

	Casual	Contract
Full Page	Rs. 1800/-	Rs. 1600/—
Half Page	Rs 950/-	Rs 850/-
Quarter Page	Rs 500/-	Rs 450/-
Full Page Multi Colour	Rs. 3800/-	Rs 3500/—
Centre Spread/Double Spread (Black & White)	Rs 4200/-	Rs. 3800/-
Centre Spread/Double Spread Multi Colour	Rs 7500/-	Rs. 7000/—
Inside Cover Page	Rs 2300/-	Rs. 2000/—
Back Cover Colour	Rs. 5500/-	Rs. 4500/—

CONTRACT **Minimum 6 Insertions for Full Page**
12 Insertions for Half Page
24 Insertions for Quarter Page

Opening Page/Specified Position	15% Extra
Bleed Size	25% Extra
Extra One Colour only	30% Extra
Box No. Charges	Rs. 5/- Extra

Classified advertisement maximum space acceptable 5 cm. X 1 col.
Flat Rate Rs 120/-

TECHNICAL DATA

Overall / Bleed Size	27 cm X 20 cm.
Quarter Page	11.5 cm. X 8.5 cm.
Quarter Page Horizontal	6 cm. X 17 cm.
Half Page Vertical	23 cm. X 8.5 cm.
Half Page Horizontal	11.5 cm. X 17 cm.
Full Page	23 cm. X 17 cm.

Art pulls, Art Works, Bromides, and positives are accepted.

Last date for acceptance of materials :

For Black & White 30 days, for Colour 40 days before the date of Publication.

Day of Publication **FRIDAY**

THE ANDHRA PATRIKA
Gandhinagar · · VIJAYAWADA - 520 003,
Phones : 61247, 61248 *Grams* *ANDHRAPATRIKA*

ఎమెస్కో వారి ప్రత్యేక ప్రచురణ!

శ్రీకృష్ణలీలలు

రూ. 12/-


ముళ్ళపూడి వెంకటరమణ రచన
బాపు బొమ్మలు

స్వంతం చేసుకోవటానికి, మీకిష్టమైన వారికి బహూకరించటానికి దీనికి మించినది లేదు!



ప్రచురణకు ముందే 12,000 కాపీలకు ఆర్డర్లు వచ్చిన మొట్టమొదటి తెలుగు పుస్తకం! మీరిప్పటికీ కొని వుండకపోతే మీదగ్గరలో వున్న పుస్తక విక్రేత నడగండి! అయిపోయాయంటే 10 రూ MO పంపండి. మిగతా 2 రూ॥లకి వి పి పెట్టి పంపిస్తాము.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003



త్వరలో విడుదలయ్యే మరో మొనగాడు

అన్నదమ్ములుగా మోహన్‌బాబు ద్విపాత్రాభినయం ఈ చిత్రానికి ఎస్సెట్ అన్నారు అడుసుమిల్లి లక్ష్మీకుమార్ ఈయన బాబు రాజా జీవన తీరాలు అల్లరి మొల్లోడు అతనికంటే ఘనుడు అదృష్టవంతులు శివకేశవులు నిప్పురు కప్పిన నిప్పు లాంటి ప్రజారంజకమైన చిత్రాల అనంతరం నిర్మించిన శ్రీ విశ్వప్రశాంత్ మూవీస్ మరో మొనగాడు చిత్రంలో సుమలత అరుణ నాయికలు ఇంకా గిరిబాబు గొల్లపూడి మారుతీరావు ప్రసాద్ బాబు చలపతిరావు శ్యామలగౌరి వేలు వీరభద్రరావు గెస్టుగా మురళీమోహన్ పాల్గొన్నారు చిత్ర విచిత్ర సంవిదానంగల మారా కదకు ఆత్రేయ మాటలు రాశారు ఆరుద్ర ఆత్రేయ వేటూరి గీతాలకు చక్రవర్తి స్వరకర్త పుష్పాల గోపీకృష్ణ చాయ కె ఎల్ దర్ శిల్పం కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు సిను నృత్యాలు స పుల్లారావు సహకారం దర్శకత్వంతో మల్లికార్జునరావు జాస్తి సత్యశేఖర్ బాబ్జీ కుమార్ నిర్వహణ బాధ్యతలు వహించారు జి ఎ శేఖర్ దర్శకుడు

కోడి రామకృష్ణ దర్శకత్వంలో ద్వారకాక్రియేషన్స్ రెండుచిత్రాలు

జనవరి 1న పాటల రికార్డింగ్ జనవరి 15వ షూటింగ్ ప్రారంబోత్సవాలు జరిగే ప్రళయం మసాలా చిత్రంలో ప్రముఖ హీరో సరసన సిల్క్ స్మిత అనూరాధ నాయికలు జూన్ జులై నెలల్లో మోహన్‌బాబుతో మరో చిత్రాన్ని తీస్తాను ఈ రెండు చిత్రాలకూ కోడి రామకృష్ణ డైరెక్టరు అన్నారు ద్వారకానాద్‌బాబు ఈయన లోగడ అదిగో అల్లదిగో చిత్రాన్ని అందించారు

రాశి ఎంటర్ ప్రైసెస్ చిత్రాలు

తమిళంలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న రామ్ నారాయణ్‌కు దర్శకత్వ బాధ్యతను అప్పగించాం సీతాకోక చిలుక మురళి హీరో నవంబర్‌లో పాటలు రికార్డు చేసి డిసెంబర్‌లో షూటింగ్ మొదలెడుతున్నాం అన్నారు ఉప్పులూరి కొండలరావు ఈయన నిర్మాతగా బావా మరదళ్ళు చిత్ర నిర్మాత ఎం నరసింహారావు సమర్పిస్తారీ చిత్రాన్ని రాశి మూవీస్ వారు శోభన్‌బాబు హీరోగా విజయ బాపినీడు దర్శకత్వంతో మరో చిత్రాన్ని జనవరి 3 న ప్రారంబిస్తారు

నటుడు నారాయణరావు చిత్రం ఇంటికో రుద్రమ్మ'


సుజాత ప్రదాన పాత్రదారిణి నవంబర్ 11 నుంచి డిసెంబర్ 15 లోపున హైదరాబాద్‌లో నిర్విరామంగా షూటింగ్ పూర్తవుతుంది అన్నారు నారాయణ రావు ఈయన దమయంతీ ఆర్ట్ పిక్చర్స్ పతాకంలో నిర్మిస్తున్న ఇంటికో రుద్రమ్మ లో రంగనాద్ బాలచందర్ గిరిబాబు సుమలత పద్మనాభం రాజీవ్ సంయుక్త అనూరాద జయమాలిని హేమసుందర్ బేబీసిత నటిస్తున్నారు శ్రీమతి శోభా చంద్రశేఖర్ కదకు గోపి సంభాషణలకర ఆత్రేయ సి నారాయణరెడ్డి గోపి గీతాలకు జె వి రాఘవులు స్వరకర్త తరణిరావు సహ దర్శకత్వం కోవన్ చాయ రవికుమార్ ప్రొడక్షన్ బాబు నృత్యాలు అంబూర్ బాబు సాహసాలు నాగండ్ల సహకార దర్శకత్వం గౌతంరాజు కూర్పుతో ఎస్ ఎ చంద్ర శేఖర్ స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాద్యతలు వహిస్తున్నారు

నటుడు హరిప్రసాద్ సమర్పణలో ద్విబాషా చిత్రం

ఒక మహిళ డైరెక్ట్ చేసే తొలి క్రయిమ్ చిత్రం ఇది తెలుగు తమిళ బాషల్లో మూడు వంతుల పైగా తయారైంది డిసెంబర్‌లో విడుదల చేయాలనుకుంటున్నాం ఈ చిత్రంలో హీరో చట్టాన్ని పోలీసుల్ని తప్పించుకుంటూ ఓ విదంగా విలన్‌లా కనిపిస్తాడు అంచేత నాకిది చాలెంజ్ పాత్ర అనే చెప్పాలి నా శ్రీమతి పి జయ మా వివాహమయ్యాక సినిమాలలో నటించడం మానేసింది మేమింతవరకు నిర్మించిన అయిదు తమిళ చిత్రాలలో ఆవిడ రెండు మూళ్ళి మూడు చిత్రాలను డైరెక్ట్ చేశారు నన్ను శివరంజని చిత్రం ద్వారా వెలుగులోకి తెచ్చిన మా గురువు దాసరి నారాయణరావుగారికి ఎంతైనా కృతజ్ఞుడ్ని అన్నారు హరిప్రసాద్ ఈయన ప్రధాన పాత్ర నిర్విహిస్తూ సమర్పించే రాజేశ్వరీ ఆర్ట్ పిక్చర్స్ త్రిల్లింగ్ చిత్రంలో పూర్ణిమ సులక్షణ మనోరమ అనూరాద నవ నటుడు రవి నటించారు సాహితి పాటలు శ్యామ్ సంగీతం వి ప్రభాకర్ చాయ ఎ జయ దర్శకత్వంతో పి సుదాకరరాజా నిర్మాత

రాజాచంద్ర సొంత చిత్రం "ఇల్లాలూ! వర్ధిల్లు!"

"బొమ్మరిల్లు – చిత్రం నన్ను డైరెక్టర్‌గా పరిచయం చేసింది అందుకే నా సంస్థకు 'బొమ్మ-రిల్లు ఆర్ట్ ప్రొడక్షన్స్' అనే పేరు పెట్టుకున్నాను మా మురళీమోహన్ హీరో సుమలత, గిరిబాబు, గొల్లపూడి మారుతీరావు, అన్నపూర్ణ, జయమాలిని, గెస్ట్‌గా సత్యనారాయణ నటిస్తారు డిసెంబర్ 10 నుంచి ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు రాజాచంద్ర ఈయన కథ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, సమర్పణలో వడ్డే బాలాజీరావు నిర్మించే "ఇల్లాలూ! వర్ధిల్లు! చిత్రానికి గణేశ్ పాత్రో సంభాషణలు వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, కె ఎస్ హరి ఛాయ, తార నృత్యాలు, డి రాజగోపాల్ కూర్పు పార్లపూడి రామారావు నిర్వహణ బాధ్యతలు వహిస్తారు




'అపనిందలు ఆడవాళ్లకేనా?'లో పి. ఎల్. నారాయణ, జయమాలిని

"గ్రామబలి" షూటింగ్ ప్రారంభం

ఆర్ డి కంబైన్స్ వారు తొలిసారిగా నిర్మిస్తున్న గ్రామబలి' చిత్రం అక్టోబర్ 25న విజయవాడ పరిసర ప్రాంతమైన నైనవరం తాలూకా, పాతపాడు గ్రామంలో షూటింగ్ కార్యక్రమాలు నిరాడంబరంగా ప్రారంభమయినాయి

శ్రీ వినోదరావు (మధిర గవర్నమెంటు కాలేజి లెక్చరర్) తొలి క్లాప్ ఇవ్వగా, శ్రీ సోమిశెట్టి రాంగోపాల్ (పాతపాడు సర్పంచ్) కెమేరా స్విచ్ ఆన్ చేయగా ఆ గ్రామ అమ్మవారి ఆలయంలో చిత్రంలో నటించే జంట సతీష్‌బాబు, కుమారి శిరీషలపై తొలి షాట్ చిత్రీకరించటం జరిగింది

15 రోజులు జరిగే తొలి షెడ్యూల్‌లో నూతన



"మిష్టర్ ఎక్స్" సంగీత, శివకృష్ణ, రంగనాథ్

నటీనటులు సతీష్‌బాబు, శశికిరణ్, అరుణ్‌కుమార్, పి కృష్ణ, జైహింద్, కమల్‌కుమార్ రాజా, పెదీనా నాగేశ్వరరావు కుమారి శిరీష కుమారి శ్రీకన్య మున్నగువారు నటిస్తున్నారు


కథ ఆర్ డి కంబైన్స్, పాటలు సంగాల, భాస్వంతరావు, ధర్మారావు, సంగీతం ప్రేమ్‌జీ, కెమేరా బుల్లెయ్య, ఎడిటింగ్ కిషోర్, డాన్స్ కె ఎన్ చలం, కళ రమణ, నిర్మాణ నిర్వహణ దాసరి ధర్మారావు నిర్మాతలు బి టి రావు, జి టి రావు, మాటలు 'స్క్రీన్‌ప్లే, దర్శకత్వం కనకదుర్గారావు నిర్వహిస్తున్నారు

షూటింగ్ పూర్తయిన "వస్తాద్"

ప్రశాంతమైన పల్లె నుండి పట్నానికి వచ్చి, ఆత్మ విశ్వాసంతో అకుంఠిత దీక్షతో, చెక్కు చెదరని గుండెబలంతో కండబలాన్ని గెలిచి, 'వస్తాద్' బిరుదును సాధించిన క్షణాన ఓ యువకుని జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది విభిన్న మనస్తత్వాలుగల విచిత్రమైన వ్యక్తులు, విరుద్ధ సంఘటనలు – అతని జీవితంలో అనూహ్యమైన మార్పులు తెస్తాయి ఆ మార్పుల పర్యవసానమే ఈ చిత్ర కథాంశం అన్నారు ఎన్ రామచంద్రరావు ఈయన కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం నెఱపే ఎం ఎస్ ఆర్ట్ మూవీస్ వస్తాద్ చిత్రంలో భానుచందర్, శరత్‌బాబు, గిరిబాబు, నూతన్‌ప్రసాద్ జీవా, సాక్షి,

స్మిత తులసి, పూర్ణిమ వగైరా తారాగణం సాయి-నాద్ మాటలు, మల్లెమాల పాటలు, సత్యం సంగీతం, ప్రసాద్‌బాబు చాయ సూర్యకుమార్ శిల్పం రాజు సాహసాలు, గౌతంరాజు కూర్పు బి జె నాయుడు ప్రొడక్షన్‌తో ఈ చిత్రాన్ని నిర్మించే ఎం శ్యామ్ ప్రసాద్‌రెడ్డి పి జనార్ధనరెడ్డి ఊటీలో చిత్రీక-రించబడిన రెండు పాటలు ఈ చిత్రంలో విశేషాకర్షణ అని తెలిపారు

సతీష్‌బాబు, కుమారి శిరీష "గ్రామబలి"





"దొంగ"లో రాధ

"సంపూర్ణ ప్రేమాయణం"లో అస్త్ర ప్రయోగం

ప్రసాద్ (రాజేంద్ర ప్రసాద్) కల్లు తాగిన కోతిలాగ దయానందం (నూతన్ ప్రసాద్) చుట్టూ కుప్పి గంతులేస్తూ, "నువ్ డాడీవా? కాదు – కట్ట బీడీవి. ఆవకాయ జాడీవి. రైలు గాడీవి. అవును. అంతే!" అన్నాడు

ఏమిరా. చిందులు తొక్కుతూ నాకు బిరుదు ప్రదానాలు చేస్తున్నావ్? ఏమైంది నీకు?" అయో-మయంగా చూశాడు దయానందం.

నాకొ ప్రేమనిచ్చి జరిపిస్తాను; ఎత్తుకొస్తు-న్నాను – అని కబుర్లు చెప్పావ్?"

అవున్రా... తప్పకుండా పెళ్ళి జరిపిస్తా నన్నాగా?"

ఎప్పుడు జరిపిస్తావ్? ఊటిలో వాళ్ళిద్దరూ భారీ ఎత్తున ప్రేమించేసుకున్నారు. రాగానే పెళ్ళి కూడా చేసుకుంటారు. అప్పుడు పెళ్ళికి మనం బాండు వాయించాలి. నేను వాళ్ళ పిల్లల్ని ఆడిస్తూ బతకాలి వాళ్ళిద్దరూ ఆడుకుంటూ బతుకుతారు


ఆపు నీ వాగుడు కథ ఇంతవరకు వచ్చిందన్న మాట? . చూస్తుండరా ఇంతకాలం దాచి ఉంచిన ఆగ్నేయాస్త్రాన్ని బయటకు తీస్తాను దాని దెబ్బకు ఆర్గుమెంటు లేకుండా జగపతిరావే ప్రేమని నీకిచ్చి పెళ్ళి చేసి తీరాడు

అలాంటి అస్త్రాన్ని ఇంత కాలం దాయడం దేనికి? వెంటనే అదేదో వేసేసి నాకీ పెళ్ళి జరిపించక పోయావా – నువ్వు నా డాడీవి కాదని నా డాడీ లేరని అనుకుంటాను ఇక నిన్ను డాడీగా పిలవడానికి నే నొప్పుకోను ఒప్పుకోను, ఒప్పుకోను అని ప్రసాద్ ఎగురుతూండగానే దయానందం సమయం చూసి చల్లగా జారుకున్నాడు

శోభన్‌బాబు, జయప్రద జంటతో యండమూరి వీరేంద్రనాద్ కద ఆదారంగా ఎన్ బి చక్రవర్తి దర్శకత్వంలో మిద్దే రామారావు నిర్మించిన శ్రీ రాజ్య-లక్ష్మీ సినీ ఆర్ట్ పిక్చర్స్ సంపూర్ణ ప్రేమాయణం చిత్రం అతి త్వరలో విడుదల

"అవతార్" ఆధారంగా మురళీ మోహన్ చిత్రం

నటుడిగా నన్ను పెంచే ఈ హీరో పాత్రను ఒక చాలెంజిగా బావిస్తున్నాను ఎందుకంటే – హిందీ చిత్రంలో ఈ ప్రదాన పాత్రను రాజేష్‌ఖన్నా, తమిళంలో శివాజీ గనేషన్, కన్నడంలో రాజేష్ మలయాలంలో మదు ప్రశంసనీయంగా నటించారు మా డైరెక్టర్ రాజాచంద్రకు కూడా ఇది చాలెంజ్ చిత్రం అన్నారు మురళీ మోహన్ డిసెంబర్ 10 నుంచి మాగంటి వెంకటేశ్వరరావు జయబేరీ యూనిట్‌తో నిర్మించే ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో జయసుధ నాయిక □



L·A·PUBS

క్రాంతి కుమార్

సత్యానంద్ చక్రవర్తి కృష్ణ జయకుమార్ వెంకట్ భాస్కరరాజు

ఎదవీణ మ్రోగిన వేళ

సీరియల్

"కృష్ణజ"

"అబ్బాయి ఇంకా రాలేదేం ?" అంది జానకమ్మ

కొట్టు దగ్గరే పడుకుంటాడట భోజనం పంపమన్నాడు

అందరూ కబుర్లు చెప్పుకుంటూ నవ్వుతూ తుళ్ళుతూ భోజనానికి కూర్చున్నారు

సాకేతకు మొదటి సారిగా ఏదో వెలితి మనస్సులో బలంగా నాటింది ఇంత మందిలో తన భర్త లేనందుకు ఆయన ఆయన ఉండి ఉంటే బావుండేది అనుకుంది బాధగా

అనామకంగా పరాయిగా మసలుకుంటున్న భర్త పట్ల ప్రప్రథమంగా ఒక విధమైన జాలితో కరిగి పోయింది సాకేత హృదయం

అమ్మా నేను వచ్చినప్పటినుండీ చూస్తున్నాను అన్నయ్య అసలు ఇంట్లో ఉన్నట్లే లేడు ఎప్పుడో మేము వచ్చిన రోజున నన్నూ వాళ్ళ బావగార్ని పలకరించాడు మళ్ళీ కనిపించనే లేదు

ఆఁ వాడంతే లేవే నీకు తెలీదూ స్నేహితులూ వాడూ ఇంటి పట్టున ఎప్పుడున్నాడు గనుక !

అప్పుడంటే సరే ఇప్పుడు వదిన ఉన్నా అంతేనా ?

అబ్బే అలా ఎందుకూ ? మీ వదిన వచ్చినప్పటినుండీ పెందలాడే వచ్చేస్తున్నాడు ఏవైనా పనులు తగిలాయేమో

అత్తయ్య చాలా నేర్పుగా అబద్ధాలు చెప్పగలదు అనుకుంది సాకేత

స్వాతిని, ఆనంద్‌నూ చూస్తున్న సాకేతకు తన జీవితంలోని వెలితి, తన సంసారంలోని మూగతనం కొట్టవచ్చినట్లు కనిపించింది

స్వాతీ, ఆనందుల సంసారం నవ్వుల నదిలో పువ్వుల పడవలా సాగిపోతోంది మరి తను ?

అసలు తన జీవితంలోని ఈ మూగతనానికి, వెలితికి తనే కారణం చేజేతులా తన జీవితాన్ని నిస్సారం చేసుకుంది

ఎంత బాధ పడినా అలమటించినా గతించిన జీవితం తిరిగిరాదు నేల ఒలికిన పాలను తిరిగి పొందలేదు అలాంటప్పుడు నేల ఒలికిన పాల కోసం ఏడస్తూ పాత్రలోని పాలను కూడా నేల పోసుకోడం ఏం సబబు ?

జరిగిన కథ 5 : కూతుర్ని పండక్కి తీసుకెళ్ళాలని వచ్చిన **సాకేత** తండ్రి రాజారావుతో కోడల్ని పండక్కి పంపించనని **చెప్పేస్తుంది** జానకమ్మ జానకమ్మ కూతురి మీద **చూపిస్తున్న** ప్రేమలో వందో వంతు కోడలిపై **చూపించకపోవడం** ఆమె భర్తకు నచ్చదు

మొట్ట మొదటి సారిగా తన సంసార జీవితం గురించి ఆలోచించింది సాకేత తప్పు తన వైపే తోచింది

పోనీ ఆయనైనా మాట్లాడవచ్చుగా ? అనుకుంది ఓ అరక్షణం

బోజనాలు ముగిశాయి

అందరూ వంట గదిలో నుండి హాల్లోకి వెళ్ళి కబుర్లు చెప్పుకుంటున్నారు

భర్తకు క్యారియర్ సర్ది కుర్రాడికిచ్చి తనూ బోజనం ముగించి, వంట గది శుభ్రం చేసింది సాకేత

తమ గదీ మంచం స్వాతీ – ఆనంద్ వాడుకుంటున్నారు

వరండాలో చాప పరుచుకు పడుకుంది

ఈ చాప ఇద్దరికీ అయితే బావుంటుంది అనిపించింది మొట్ట మొదటి సారిగా

గదిలో ఆనంద్ – స్వాతీ కబుర్లు చెప్పుకుంటున్నారు మెల్లగా

అబ్బ వీళ్ళకు ఇరవై నాలుగు గంటలూ మాట్లాడుకునేందుకు మాటలు ఎలా పుడతాయో తమ ఇద్దరి మధ్యా అసలు మాట్లాడుకునేందుకు మాటలే ఉన్నట్లుండవ్ అనుకుంది సాకేత నవ్వుకుంటూ

పోనీ తనంటే మాట్లాడలేదు మగవాడు ఆయనైనా మాట్లాడ-వచ్చునే అనుకుంది

మోహన్రావుగారూ జానకమ్మా నిద్రలో మునిగి పోయారు ప్రశాంతమైన ఆ నిశీదిలో స్వాతి – ఆనంద్‌ల కబుర్లు చక్కగా వినిపిస్తున్నాయి

వినడం ఇష్టం లేకపోయినా నిద్ర పట్టని సాకేతకు వినడం తప్పనిసరి అయింది

ఆ హీరోయిన్ ఎలా ఉందీ ?

నీలా మాత్రం లేదు

ఏయ్ఁ

అంటే ఆమెకంటే నువ్వే బావున్నావన్న మాట

ఆమె పర్సనాలిటీ బావుంది కదూ ?

ఇవి మాత్రం నీ తరువాతే ఎవరికైనా

పడక గదిలో సెన్సార్ లేని మాటలు మాట్లాడుతున్నాడు ఆనంద్

ఏయ్ఁ అల్లరీ అన్నట్లు ఆ హీరోయిన్‌లో మా వదిన పోలికలు చాలా కనిపించాయి కదూ ?

అవునుగానీ మీ వదిన చాలా మంచిది కదూ ?

ఎందుకూ ?

అలా నోరెత్తకుండా పనులు చేసుకుపోతుంది ఎప్పూడూ ఇంతేనా?

ఏమో మనం ఉన్నామని అనుకుంటాను అయినా ఈ కాలంలో అత్తగారింట్లో అలా నోరెత్తకుండా పనులు చేసే వాళ్ళెవరు బాబూ ?

ఏమైనా చాలా మంచిది నువ్వైతేనా ? అప్పటికే కోపంతో బుంగ మూతి పెట్టిన ఆమెను బలవంతంగా కౌగిలిలో ఇముడ్చుకుని ముద్దు పెట్టుకున్నాడు

ఊఁ ఊఁ ఊహు నన్ను అంటున్నావు కదూ ఈ తప్పుకు శిక్ష ఏమిటో తెలుసా ? అంది గుద్దుల శిక్ష వేస్తూనే

ఏ తప్పుకు ?

భార్య ముందు పరాయి ఆడదాన్ని పొగడరాదు ఆమె చెల్లైనా తల్లైనా అర్థమైందా? ఇది ప్రేమ పాఠం నంబర్ వన్

ఓ కె డార్లింగ్ , ఈ దాసుడికి శిక్ష ఏమిటి ?

చాలా కఠినమైన శిక్ష

ఊఁఎరి ఆడని ముద్దా ?


కాదు

కౌగిలి చెరసాలా ?

పాపం ఆశ

మరి ?

నేను వెళ్ళి మా వదిన దగ్గర చాపమీద పడుకోబోతున్నాను



కెవ్వు' మన్నాడు ఆనంద్ చిన్న గొంతుతోనే

దేవీ దాసుడి తప్పు పండడంతో సరి ఈసారికి నా తప్పు క్షమించు రాత్రికి విరహం నేను భరించలేను

ఊఁ. అబ్బా నాకు ఊ పిరి ఆడ్డం లేదు

వింటూన్న సాకేత చలి జ్వరం వచ్చినట్లు వణికిపోయింది

'అన్నట్లు స్వాతీ' మనం రావడంవల్ల మీ అన్నయ్య పని శివరాత్రి అవుతున్నట్లుంది

ఎదవీణ మ్రోగిన వేళ

ఏమో బాబూ అన్నయ్యంతా అదో లోకం పెళ్ళయి ఇన్నాళ్ళయిందా వాళ్ళిద్దరూ ఒక్కమాట మాట్లాడుకోగా ఇంతవరకూ చూళ్ళేదు నేను . మరి ఆ గదిలోనైనా ఏం మాట్లాడుకుంటారో ఏమో

పోనీలే గానీ, నీకో మాట చెప్పనా ?

మీ మాటలు నాకు తెలుసు బాబూ నాకు నిద్రొస్తుంది అలా అన్నదేగానీ స్వాతి గొంతులో కోరిక స్పష్టంగా తెలిసిపోతూనే ఉంది

క్రొత్తగా పెళ్ళయిన కొడెవయసు జంట కొన్నేళ్ళవరకయినా నిదురే పోరావంట

ఎవరు చెప్పారంట

గాన సుబ్రమణ్యం

అబ్బ అతని పాటలు వింటుంటే ఎలా ఉంటుందంటే ?

'ఇదిగో ఇలా ఉంటుంది

అనూహ్యమైన వేదనతో ఆత్మ న్యూన్యతా బావంతో కదిలిపోయింది సాకేత ఆ గదిలో మాటల వినిపించకుండా ఉండేందుకు గట్టిగా చెవులు మూసుకుంది

మనస్సు ఆలోచించకుండా అక్కడి దృశ్యాలు ఊహించకుండా ఉండేందుకు తలగట్టిగా విదిల్చి కళ్ళు గట్టిగా మూసుకుని నిద్ర పట్టించుకునేందుకు ప్రయత్నించింది


తన జీవితంలో ఇంత మధురిమ తనెప్పుడూ పొందలేదు ప్రేమలో ఇంతటి మాదుర్యం ఉంటుందనే విషయం తనకు తెలీదు అసలు తన హృదయంలో ఇంతటి అలజడి ఎప్పుడూ కలగనేలేదు

ఇచ్చి పుచ్చుకునే ప్రేమలో ఎంత ఆనందం ఇమిడి ఉంటుందో స్వాతీ ఆనంద్‌లను చూస్తే తెలుస్తూంది

నేల ఒలికిన పాలకోసం చింతించడం మాని, పాత్రలోని పాలను పదిలం చేసుకునేందుకు ప్రయత్నించాలి తను

బర్త ఉండి ఉండే ఆ క్షణంలో వెళ్ళి అతన్ని అల్లుకు పోవాలనే మమత కురిసింది హృదయంలో

హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో కిన్నెర ఆర్ట్ దియేటర్స్ ఆధ్వర్యాన ప్రముఖ కవి ఆచార్య తిరుమల రచించిన కవి కళ గ్రంధావిష్కరణోత్సవ సభలో ధన్యనుకరణ మరియు మ్యూజిక్ ప్రదర్శించిన మిమిక్రీ కళాకారుడు శ్రీ చిల్లర సుదాకర్‌ని అబినందిస్తున్న సాంస్కృతిక శాఖాధికారి శ్రీ పి. వి ఆర్ కె ప్రసాద్



రేపటికోసం ఎదురు చూస్తూ రేయి గడిపింది సాకేత

* * * *

ఆనందపు చిరు జల్లులా దీపావళి రోజు రానే వచ్చింది

పసివాళ్ళు, యువకులు దీపావళి వెళ్ళిన మరునాటినుండే మళ్ళా సంవత్సరం పొడుగునా ఆ రోజుకోసం ఎదురుచూసే పండుగ పగలంతా చెవులు చిల్లులు పడేలా వినిపించే ఔట్లు ఆ శబ్దానికి ఆనందంతో పిల్లలు చేసే సందడీ

ఎక్కడ చూసినా ఆనందం సందడే సంతోషం తెల్లవారు ఝామున లేచి బాయిలర్ అంటించడంతో పని ప్రారంభించింది సాకేత

రాత్రి సినిమా చూసి వచ్చి చాలాసేపు కబుర్లు చెప్పుకోడంతో చాలా ప్రొద్దెక్కి లేచారు స్వాతి – ఆనంద్

స్వాతి బాత్‌రూంలో ఆనంద్‌కు గంటసేపునుండే తలంటుతూంటే గమ్మత్తుగా అనిపించింది సాకేతకు

పసివాడిలా ఆనంద్ అల్లరి మధ్య సరసాలు పరిహాసాలూ అలకలూ గద్దింపులూ ఒద్దికలూ

స్నానాలగదే నవరసమయమైన రంగస్థలంలా ఉంది

చూసే కనులకు మనస్సుంటే ప్రతి దృశ్యమూ ఓ రసమయ దృశ్య కావ్యం

మనస్సులు కలిసిన సంసారంలో ప్రతిక్షణం అమృత తుల్యం

సాకేతలో ఓ చిలిపి కోరిక ప్రవేశించింది ..

వెంటనే చెయ్యి ఏలు చేసుకుని ఓ సారి గదిలోకి వెళ్ళి చూసింది

ఉదయం షాపునుండి వచ్చిన మాధవ్ మళ్ళా గదిలో పడుకుని నిద్రపోతున్నాడు

నిశ్చింతగా, నిర్మలంగా అమాయకంగా నిద్రపోతోన్న భర్తవంక చూసిన సాకేతకు పశ్చాత్తాపంలాంటి ఓ భావం గుండెల్లో కదిలి కళ్ళు చెమ్మగిల్లాయి ..

తానెప్పుడూ ఆయన ఆలనా – పాలనా పట్టించుకోలేదు ఓ రకమైన నిర్లిప్త ధోరణిలో ఆయనను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది తలంటు, దగ్గర్నించీ ఆయన పనులన్నీ స్వయంగా చేసుకుంటుంటే ఒక్కనాడన్నా అది తన మనస్సులోకి రాలేదు

చిన్నదయినా స్వాతి తన కళ్ళు తెరిపించింది ఆయన మంచివారు కాబట్టి ఇంతకాలం తన నిర్లక్ష్యాన్ని భరించారు సహించారు

మరో మగవాడయితే ?

మాధవ్ దగ్గరగా వెళ్ళి అతన్ని స్పృశించాలనే కోరిక గాఢంగా కలిగింది సాకేతకు

ఏవండీ లేవండీ చాలా ప్రొద్దెక్కింది ." అతన్ని నెమ్మదిగా తాకుతూ లేపింది

గుండె ఝల్లుమంది

ఈ అనుభవం ఆమెకు చాలా క్రొత్త

మాదవ్ బద్దకంగా కళ్ళు తెరిచి చూసి మళ్ళా అటు తిరిగి పడుకున్నాడు ఘగతగా

"సత్యా , ఓ సత్యా "అత్తగారి కేక వింటూనే ఉలిక్కిపడి గబగబా గదిలో నుండి బయటికి వచ్చింది సాకేత

ఆనంద్ స్నానం పూర్తయింది

స్వాతి సూట్‌కేస్ తెరిచి అతనికి బట్టలు అందిస్తూంది ఆ దృశ్యం ఎంతో కమనీయంగా, మధురంగా, ఆత్మీయంగా కనిపించింది సాకేతకు .

అది చాలా మామూలు దృశ్యం

కానీ, అందులో ఇమిడి ఉన్న పరస్పర అవగాహన, ఆత్మీయతాభావం ప్రేమ, సాకేత మనస్సును తట్టి లేపాయి,

ఆ పైన సాకేత కాలు వంటింట్లో నిలవనంది


రోజూ స్కూలు అయిపోగానే, మా స్నేహితులతో కలిసి, గ్రౌండ్‌కి వెళ్ళి ఫుట్ బాల్ ఆడుకుంటాను. ఒకసారి గ్రౌండ్‌లోకి వెడితే, అలిసిపోయి, కదలలేనంత వరకు ఆడతాము. అయితే ఏం? ఇంటికి వెళ్ళగానే మా అమ్మ నాకు ఒక కప్పు హార్లిక్స్ యిస్తుంది. అహా, శక్తినిచ్చే పానీయం, హార్లిక్స్! నిజంగానే బలే రుచిగా ఉంటుంది.
మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికరమైన పానీయం.
పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?
Horlicks
The Great Nourisher
కొత్త సమయం, కొత్త రూపం
మంచి పుష్టికరమైనది

మతరూప రాక్షసీ మానుండి తొలగిపో

1

మతరూప రాక్షసీ
మా నుండి తొలగిపో
నీ టక్కు మాటలకు
నీ నక్కజిత్తులకు
మోసపొయ్యేవారు
లేరు లేనే లేరు

మనుజ రక్తము నీకు
మధురమ్ముగా తోచు
భాయి భాయని మేము
బ్రతుకుతుంటే నీకు
రక్తపానము లేదు

రంకె రంపులు లేవు

మా లోన కొందరికి
'మత పిచ్చి' కడు పెంచి
మమత శూన్యము జేసి
మౌఢ్యమ్ము కడు పెంచి
రాక్షసులుగా మార్చి
రాతి గుండెల పేర్చి

2

వారిచే రక్తమ్ము
పారింప పలతువా
పారించి కడుపార
గ్రోలంగ దలతువా

నీ మాయ తెలిసింది
నీ చాయ తెలిసింది
నీ రూపు తెలిసింది
నీ మేపు తెలిసింది

నీ కుటిల భావమ్ము
నీ క్రూర మార్గమ్ము
నీదు పైశాచ్యమ్ము
నీదు కైరాత్యమ్ము
పచ్చనౌ మా యింట
చిచ్చు పెట్టను గాదె
ప్రేమమ్ము విడనాడి
విచ్చు కత్తుల దూసి
అన్నదమ్ముల జంప
ఆలమ్ము చేయరే
మౌర్ఖ్యమ్ము పోగొట్ట
మందలించెడి తల్లి
ప్రాణాలు సైతమ్ము
పాపరే పాపరే

3

బుద్ధి వచ్చెను మాకు
పోరు సల్పము మేము
ఒకటిగా జీవింప
ప్రకటించినాము

మాలోన ఇక మీద
మమతలే పొంగారు
మాలోన ద్వేషాగ్ని
మందునకు కనరాదు

నీ యాటలిక మీద
సాగబోవుట లేదు
నిక్కమ్ము రక్కసీ
నీ యాట కట్టు

మత రూప రాక్షసీ
మా నుండి తొలగిపో

—కనమలూరు వెంకట శివయ్య

ఎదవీణ మ్రోగిన వేళ

మనిషి వంటింట్లో, పెరటిలో ఎక్కడ ఉన్నా మనస్సు మాత్రం మాధవ్ పడుకున్న గదిలోనే తిరుగుతోంది .

అరగంటలో మరో రెండుసార్లు గదిలోకి వెళ్లి వచ్చింది

మాధవ్ ఈసారి కుర్చీలో కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు 'హమ్మయ్య, ఈయన లేచారు ' సంతోషపడిపోయింది సాకేత మనస్సు

మనస్సు తొందర పడుతున్నా, సిగ్గు వెనక్కులాగింది

సిగ్గూ, తొందరల మధ్య ఓ క్షణం ఊగిసలాడింది మరో క్షణం ఆలస్యం చేస్తే, సత్యా , అనే అత్తగారి పిలుపు రావచ్చు ఆ పైన మాట్లా-డేందుకే అవకాశం ఉండలేక పోవచ్చు

హెచ్చరించింది సాకేత హృదయం

గదిలో ఏదో పని ఉన్నట్లు తచ్చాడుతూ, 'తలంటు కుందురుగానీ రండి నీళ్లు తోడతాను ' అంది సిగ్గుగా, బిడియంగా, ప్రేమగా

మాధవ్ కళ్లెత్తి భార్యవంక చూశాడు చిత్రంగా

ఆ చూపు ఆమెను సిగ్గు పరచింది,

నిజమే తానింత కాలంలో ఎప్పుడూ అతనికి తలంటలేదు వీపు రుద్దలేదు కనీసం టవలు కూడా అందించలేదు .. మరి ఈ వేళ అతనికి చిత్రంగా ఉంటుందంటే ఉండదూ మరి ?

నీళ్లు తోడుతాను వచ్చేస్తారుగా ? అంది మృదువుగా

నేను పోసుకుంటాలే నువ్వెళ్లు

ఉసూరు మంది సాకేత మనస్సు

అంతకంటే ఎలా తన మనస్సు విప్పి అతని ముందుంచాలో అర్థం కాలేదామెకు

సత్యా అత్తగారి కేక వింటూనే గబగబా బయటికి నడిచింది ఈ రెండు నిమిషాల పని పాడయినందుకూ ఆమె అత్తగారితో చీవాట్లు తింది

అందరి స్నానాలూ పూర్తయ్యాయి

ఉదయం పాయసం గారెలు

మధ్యాహ్నన్న భోజనంలోకి పులిహోరా గులాబ్‌జాం

సాయంత్రం టిఫిన్‌గా హల్వా – సమోసా

రాత్రికి చికెన్ బిర్యానీ...

పండుగ విందు భోజనాలు "మెనూ ఇది ఆవేళ షాపుకు సెలవు కావడంచేత మాధవ్, మోహన్రావులు కూడా ఇంట్లోనే ఉండి పండుగ సంబరాలను పంచుకున్నారు .

మాధవ్ ఎక్కువగా మాట్లాడడు.

అందుకు భిన్నంగా స్వాతి గలగల మాట్లాడుతూ ఇల్లంతా సందడిగా తిరుగుతుంది

ఆ మధ్యాహ్నం తండ్రి – కూతురూ ఒక పక్షంగా, బావామరుదులూ మరో పక్షంగా ఉండి కాసేపు కార్డ్సు, మరి కాసేపు క్యారమ్సు ఇంకొంతసేపు జానకమ్మతో సహా కబుర్లతో కాలక్షేపం చేశారు. ఆ క్షణంలో రాత్రి వంటకోసం ఇంట్లో సతమతమవుతున్న సాకేత మనస్సులో పుట్టిల్లు ఓ క్షణం సాక్షాత్క-రించింది అమ్మ తనకోసం ఎదురు చూసి నిరాశ చెంది ఉంటుంది

పండుగ సంబరం అంతా సాగర్‌దే

అందరూ ఇప్పుడు ఏం చేస్తుంటారో

సాకేత కళ్ళు చెమ్మగిల్లాయి పుట్టింటి ఆలోచనలతో మధ్యాహ్నం సాయం సంధ్యగా రూపు దిద్దుకుంటుండగా జానకమ్మ తిరిగి హడావిడి ప్రారంభించింది

సత్యా ఒత్తులు చేశావా?

సత్యా ప్రమిదల్లో నూనె పోశావా ? అంటూ మోహన్రావుగారు అల్లుడికీ కూతురికీ బట్టలూ అల్లుడికోసం ప్రత్యేకంగా తెచ్చిన టేప్ రికార్డరూ ఇచ్చారు అమ్మాయ్ సాకేతా! నువ్వు క్రొత్త చీర కట్టుకోమ్మా అన్నారు ఆప్యాయంగా

ఆయనకు ఆ పిల్లను చూస్తే జాలిగా ఉంది

ఈ క్షణంలో కన్నవారి మధ్య సంతోషంగా గడపవల్సిన పిల్ల అనిపించింది

సాకేత గబగబా స్నానంచేసి తల దువ్వుకుని క్రొత్త చీర కట్టుకుంది సంజె చీకట్లు ముసురుకునే వేళకు ఇంటింటా దీప తోరణాలు వెలిగాయి

సాకేత వాకిలి ముందు దీపాలు వెలిగించింది

ముసురుకున్న చీకట్లు దరిదాపుల లేకుండా పారిపోయేలా బాణా సంచా వెలుగులు ఔట్ల శబ్దాలూ

ఇంటింటా సందడి ఊరంతా సందడి

ప్రతిగుండె నిండుగా వెలుగే ఆనందపు దివ్వెలు

భార్యను ఆటలు పట్టిస్తూ అల్లరిగా బాణా సంచా కాల్చే ఆనంద్ సిగ్గుపడుతూ భయపడుతూ అందరి కన్నుల్లోనూ ఆనందం నింపుతూన్న స్వాతి

దీపాల వెలుగులలో మనోహరంగా ఆనందపు పూలు పూయిస్తున్న జంట దీపావళి బాణా సంచా మాధవ్‌లోని స్తబ్దతను కొంతవరకూ పోగొట్టి ఆనందాన్ని నింపింది

నిరోచితంగా సాహసవంతంగా అతడు రకరకాల బాణా సంచా కాలుస్తుంటే ఆనందంగా చూస్తుండి పోయింది సాకేత

అతని సాహసం ఆమెకు ఆనందంగా ఉంది గర్వంగా ఉంది.

"అమ్మాయ్ నువ్వూ కాల్చు " అంటూ వెలుగుతున్న ఓ మతాబు ఆమె చేతిలో పెట్టాడు మోహనరావుగారు

సాకేత ముఖం దగ్గరగా వెలుగులు చిమ్మి పోస్తున్న మతాబు నవ్వుతూన్న సాకేత

ఒక అద్భుత దృశ్యం చూస్తున్నట్లు అపురూపంగా చూస్తుండిపోయాయి స్వాతి కళ్ళు

"మీ చెల్లాయిని చూడండి ఎంత అందంగా ఉందో " అంటూ సాకేతను ఆనంద్‌కు చూపింది

ఆమెను అలా చూస్తున్న ఆనంద్‌కు కూడా సంతోషం వేసింది "చాలా బావుంది కదూ అలా ఫొటో తీస్తే ఎలా ఉంటుంది ?"

"పరస్త్రీని పొగడరాదు ఆమె తల్లైనా చెల్లైనా లెస్సన్ నంబర్‌వన్ "

"ఛా ల్లెండి మీకు నేనంటే హాస్యం

అందరి సంతోషాల మధ్య దీపావళి ఆనంద దీపావళిగా మారింది

* * * * *

అన్నయ్యా! సినిమాకు తీసుకెళ్ళవు ?"

చెల్లెలివంక ఆశ్చర్యంగా చూశాడు మాధవ్

మరోసారి అడిగింది స్వాతి వదిలిపెట్టకుండా

"నువ్వూ బావగారూ వెళ్ళండమ్మా నాకు పని ఉంది

"కాదన్నయ్యా నువ్వు రావాలి

నేనెందుకమ్మా బావ

'అలా కాదన్నయ్యా నువ్వూ వదినా, నేనూ – ఆయనా కలిసి వెళితే ఎంత బావుంటుంది. ? అలా వెళ్ళాలని నా కెప్పటినుండో కోరిక

మాధవ్ ముఖం కళావిహీనం అయ్యింది

స్వాతీ, మీరు వెళ్ళండే నాకు పని ఉంది ' అంటూ తప్పించుకో చూశాడు కానీ అతనికి తప్పలేదు

మాదవ్‌కు చెల్లెలంటే చాలా ప్రేమ ఎక్కువగా మాట్లాడకపోయినా, గుండెల్లో ఉన్న ఆ ప్రేమ అడపా దడపా కనిపిస్తూనే ఉంటుంది బజారులో ఏ క్రొత్త వస్తువు కనిపించినా చెల్లెలికోసం తప్పని సరిగా తెచ్చేవాడు

గాజులూ, పూసలూ, పువ్వులూ సరేసరి

పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళిపోయి చుట్టపు చూపుగా వచ్చిన చెల్లెలి కోరిక కాదనలేక పోయాడు

అందుకే తప్పనిసరియై ప్రయాణ మయ్యాడు

సాకేత గుండెల్లో ఆనందపు ఊట

భర్తతో కలిసి మొదటిసారిగా బయటికి వెడుతూంది

కూతురిని కాదనలేక మౌనంగా ఉండిపోయింది జానకమ్మ

వీలయినంత వేగంగా పని ప్రారంభించి, సాయంత్రం టిపిన్ రాత్రి వంటతో పూర్తి చేసింది

కూతురూ అల్లుడూ ఏమైనా అనుకుని పోతారేమో అనే భయంతో జానకమ్మ, కడిగిందే కడిగించడం, తోమించడం అనే కార్యక్రమం రద్దు చేసుకుందా నాటికి

వదినా మరదలూ ఒకరికొకరు సలహాలు ఇస్తూ స్వీకరిస్తూ అలంకరణ పర్వం పూర్తి చేశారు

దీపావళికి తెచ్చిన ఒకేరకం చీరలతో ముస్తాబు పూర్తి చేసుకున్నారు

స్వాతి తెల్లగా, కొంచెం బొద్దుగా నందివర్ధనంలా ఉంటుంది సాకేతది నిమ్మపండు చాయ సమానమైన ఎత్తూ బరువులతో బాపూ జాగ్రత్తగా గీచిన అందమైన బొమ్మలా కనిపిస్తుంది మోహన్రావుగారు ఇద్దరి ఒంటి రంగూ దృష్టిలో ఉంచుకునే ఆ రంగు ఇద్దరికీ నప్పుతుందనే ఉద్దేశ్యంతో నే సెలక్ట్ చేశారు

ఇంటి ముందు రిక్షాలు ఆగాయి

స్వాతీ, సాకేతా లోపలినుండి రాలేదు

ఏయ్ స్వాతీ త్వరగా ఓ కేక పెట్టి వెళ్ళి రిక్షాలో కూర్చున్నాడు ఆనంద్

ఆడవాళ్ళిద్దరూ బయటికి వచ్చారు

స్వాతి, ఆనంద్ రిక్షా వైపు ఒక అడుగువేసే లోపలే అక్కడే ఉన్న మాదవ్ వెళ్ళి ఆనంద్ ప్రక్కన రిక్షాలో కూర్చున్నాడు

తెల్లబోయిన భార్యాభర్త లిద్దరూ ఒకరి మొహాలు చూసుకున్నారు జంటగా బయలుదేరిన ఏ భార్యా భర్తలైనా ఒకే రిక్షాలో ప్రయాణంచేసే ఆనందకరమైన అనుభూతిని ఒదులుకోరు

ఏమీ అనలేని పరిస్థితిలో మొహమాటానికి జరిగి బావ మరిదికి చోటిచ్చాడు ఆనంద్

స్వాతీ సాకేతా ఒక రిక్షాలో కూర్చున్నారు

స్వాతినీ ఆనంద్‌నూ అర్థం చేసుకున్న సాకేత భర్త ప్రవర్తనకు సిగ్గుతో చితికిపోయింది

భర్త ఈ ప్రవర్తన ఆమె ఉత్సాహపు పొంగుమీద నీళ్ళు చిలికినట్లయింది రిక్షాలు రెండూ థియేటర్‌ను సమీపించాయి

మాధవ్ రిక్షాదిగి రెండు రిక్షాలకూ డబ్బు ఇచ్చి టికెట్స్ తెచ్చేందుకు కౌంటర్ వైపు నడిచాడు

ఎదవీణ మ్రోగిన వేళ

ఎన్నో యుగాలు దూరంగా ఉన్నట్లు అతి సమీపంగా నించుని ఒకరి కళ్లల్లోకి ఒకరు చూసుకుంటూ మాట్లాడుకుంటున్న స్వాతినీ ఆనంద్‌నూ చూసి చిన్నంగా నవ్వుకుంది సాకేత

వాళ్ల అన్యోన్యతకు ముచ్చట పడింది

హాల్లో కూర్చునే ముందు సిట్ల విషయంలో మాత్రం ఈసారి ఆనంద్ ముందే జాగ్రత్త పడ్డాడు

ఆనంద్ జాగ్రత్తవల్ల ఆనంద్ స్వాతి సాకేత మాధవ్ వరుసగా కూర్చోవలసి వచ్చింది

సినిమా ప్రారంభమైంది

కామెడీ పిక్చర్

పిక్చర్ ప్రారంభమైన దగ్గర్నుండే స్వాతి సినిమా చూస్తూ భర్తకు ఏదో చెబుతూ గుసగుసలాడుతూ నవ్వుతూనే ఉంది

క్షణం ఆమె సినిమా చూస్తూ మాట్లాడకపోతే ఆనంద్ పలకరించి నవ్వించేవాడు

ఇతరులకు డిస్టర్బ్ కాని విధంగా వాళ్ల సరసాలు సాగిపోతున్నాయి

సాకేత భర్త వంక చూసింది చీకటిలో

అతను చాలా సీరియస్‌గా తెరవంక చూస్తున్నాడు

ఇంత కామెడీ సినిమా అంత సీరియస్‌గా అతనెలా చూస్తున్నాడో అర్థం కాలేదు సాకేతకు

తెరవైపు చూస్తూ కుర్చీ చేతిమీద చెయ్యివేసింది అనుకోకుండా

మాధవ్ చటుక్కున తన చెయ్యి తీసుకున్నాడు

తన చర్య సిగ్గులేనితనంగా కనిపించి సిగ్గుపడింది సాకేత ఇంటర్వెల్ అయింది

లైట్స్ వెలుగుతూనే మాధవ్ బయటికి వెళ్లిపోయాడు తిరిగి వచ్చి చిప్స్ పాప్‌కార్న్, వేరు శనగకాయల పొట్లాలు చెల్లెలి చేతికిచ్చి, ఆనంద్‌కు రెండో ప్రక్కగా ఖాళీగా ఉన్న కుర్చీలో కూర్చుండి పోయాడు

తెల్లబోయాడు ఆనంద్

సినిమానుండి ఇంటికి తిరిగి వస్తూ దారిలోనే ఉన్న షాపు దగ్గర రిక్షా దిగి పోయాడు మాధవ్

తెలుగు సినిమా చూసి కూడా ఆ రాత్రి భార్య పొందుకోరని మగవాడు ఉన్నాడంటే వాడు, అసమర్థుడైనా కావాలి లేదా అనారోగ్య పీడితుడైనా అయి ఉండాలి

ఇది ఆనంద్ అభిప్రాయం

ఎంత అందం ఉన్నా, మగవాడ్ని కవ్వించి సుఖపెట్టడం కూడా తెలియాలి అంది ఆ రాత్రి స్వాతి గదిలో

"ఏం ?

మగవాడు అదో రకంగా ఉన్నా, కొంగుకు కట్టుకు తిప్పగల నేర్పు ఆడదానికుండాలి "

ఏదీ నీలాగా ?

"అదిగో అల్లరి మాటలు మాట్లాడమంటే పస్ట్ మా వదిన తొట్టి ముంగి అంటే అంతసేపు సినిమాలో కూర్చుందా అన్నయ్యతో ఒక్కమాట మాట్లాడితే ఒట్టు

ఆనంద్ మనస్సు స్వాతి వాదనను అంగికరించలేదు

సాకేత స్వాతితో మాట్లాడుతుండగా అనేకసార్లు విన్నాడు

ఆ పిల్ల ముంగి, నాలి' అంటే అతనికి నమ్మబుద్ధి కాలేదు

బావమరిది ప్రవర్తన అతనికి వింతగా విడ్డూరంగా తోచింది కానీ, బావమరిదిని గురించి భార్యతో అనలేదు ఎంతైనా అన్నది తప్పంటే ఒప్పుకునే చెల్లెళ్ళు అరుదు

(ఇంకా ఉంది)

"మీయింట్లో గ్యాస్ లీక్ అయిన వాసన వస్తూంటే ఏంచెయ్యాలో తెలుసా మీకు?"



గాబరా పడకండి. మొట్టమొదట, ప్రెషర్ రెగ్యులేటర్ స్విచ్/సిలెండర్ వాల్వ్‌ని మూసివెయ్యండి. ఆ తర్వాత మీ స్టవ్ మీద గ్యాస్ ట్యాప్స్‌ని మూసి వెయ్యండి. మంటలన్నీ ఆర్పెయ్యండి; దీపం, అగరువత్తి అయినా సరే. ఎలక్ట్రికల్ స్విచ్‌లని వేటినీ ముట్టుకోకండి. కిటికీలు, తలుపులూ అన్నిటినీ తెరవండి. ఇప్పుడిక వెంటనే డిస్ట్రిబ్యూటర్‌ని పిలవండి.

సమస్య గనక మితిమీరిపోతే, అగ్ని మాపక శాఖవారిని పిలవండి.

గ్యాస్ లీకేజిని నిరోధించడం కోసం, తేలికైన యీ నియమాల్ని పాటించండి.

1. సిలెండర్‌ని ప్రతి రాత్రీ మూసి వెయ్యండి, అంతేకాకుండా మీరు పని లోకి వెళ్ళే ముందూ, లేదా సెలవు మీద వెడుతూన్నప్పుడుగాని సిలెండర్‌ని మూసివెయ్యండి.

2. రబ్బరు ట్యూబుకి పగుళ్ళూ, చిల్లులూ, మెత్తబడిపోవడం లాంటివి వున్నాయోమోనని ఎప్పుడూ క్రమం తప్పకుండా పరీక్ష చేస్తూ వుండండి; మరీ ముఖ్యంగా చివరల్ని పరీక్షించండి.

3. పిల్లలను సిలెండర్ దగ్గరికి రానియ్యకండి.

4. సిలెండర్‌ని మీకు మీరే సొంతంగా రిపేరు, సరిచెయ్యడం లేదా పరీక్ష చెయ్యడంగాని ఎప్పుడూ చెయ్యకండి.

5. గ్యాస్ స్టవ్ వెలుగుతూన్నప్పుడు దాన్ని అలా వదిపెట్టి వెళ్ళకండి.

భద్రతకోసం, తేలికైన యీ నియమాల్ని జాగ్రత్తగా పాటించండి.




Bharatgas

కుకింగ్ గ్యాస్‌ని మీ నేస్తంగా చేసుకోండి.

ARTIG 4364 TEL

ప్రజల హితంకోసం భారత్ పెట్రోలియమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే యిది విడుదల చేయబడినది.



మాతృదేవ్యైనమః

"సింహాం"

ఈ వేళ ఉదయం నుండి ముసురుగా వుంది.

నరసింహావధాన్లుగారు జపం ముగించుకుని దేవతార్చన ముందు నుండి లేచారు.

అప్పుడు ఉదయం సుమారు ఎనిమిది గంట లవుతుంది.

ఆయన దేవుడి పీఠం ముందు నుండి లేవగానే ఆయన ధర్మపత్ని సూరమ్మగారు గ్లాసుడు వేడి పాలు అందించేరు.

ఆ పాలు తాగి ఆయన ఉత్తరీయం పైన వేసుకుని పొన్నుకర్ర చేత్తో పట్టుకుని బైటికి నడిచారు.

"ఏమేవ్! నేను వరహాలు పెదనాన్న గారింటికి వెళ్తున్నాను. తలుపేసుకో."

లోపలికి కేకేసి గుమ్మం దిగారు.

"జాగ్రత్త! చినుకులు పడుతున్నాయి. గొడు-గేసుకుని వెళ్ళకూడదూ!"

భర్త మీదున్న అనురాగమంతా ధ్వనించింది సూరమ్మగారి గొంతులో.

"ఏమిటో! దీని పిచ్చి!" అనుకుంటూ పాంకోళ్ళు టకటక్ లాడించుకుంటూ కదిలారు నరసింహావ-ధాన్లుగారు.

నరసింహావధాన్లుగారు వేద పండితుడు. శ్రోత్రియమైన బ్రాహ్మణుడు. అభోజనమైనా సహిస్తారు గాని అనాచారాన్ని సహించరు.

వేదం ఎనభై రెండు పన్నాలూ తలక్రిందులుగా కూడా చదవగలరు. ఇప్పటికీ ఆయన చాలా మంది శిష్యులకు వేదం చెబుతూ వుంటారు. ప్రతిరోజూ తెల్లవారు జామున నాలుగ్గంటలకు స్నానాదికాలు కానిచ్చి వేద పఠనానికి కూర్చుంటారు. ఆయనతో-బాటు ఆయన శిష్యులు కూడా వల్లిస్తూ వుంటారు. అటువంటి భర్తని పొందడం తన పూర్వ జన్మ సుకృ-తంగా భావిస్తూ వుంటారు సూరమ్మగారు.

ఆయన వేదం చదవని రోజు కూడా ఆ లోగిలిలో-వేదఘోష వినబడుతూనే వున్నట్లుంటుంది ఆ వూరి ప్రజలకి.

నరసింహావధాన్లుగారు పుట్టుకతో ధనవంతుడే. కాని పుట్టిన సంవత్సరానికే తండ్రిని పోగొట్టుకున్న దురదృష్టవంతుడు. దాయాదులు ఆస్తి లాక్కున్నారు. కట్టు బట్టలతో చంకలో బిడ్డతో వడివీధిలో నిలబడి పోయిన సోమిదేవమ్మని ఒక

పుణ్యాత్ముడు చేరదీశాడు కన్నకూతురి లాగ ఆదరించాడు అతనే నరసింహావదాన్లు గారికి విద్యాబుద్ధులుచెప్పించాడు తనంత పండితుడ్ని చేశాడు ఆయన నిస్సంతు తన ఆస్తినంతా నరసింహావధాన్లు గారికే ఇచ్చాడు ఏడవ సంవత్సరంలోనే ఉపనయనం చేసి నాలుగు వేదాలు శృతిస్మృతి పురాణేతి హాసాన్ని కంఠోపాఠం చేయించాడు ఆయన కాలధర్మం చేసాక సాంప్రదాయమైన కుటుంబంలోంచి సూరమ్మగారిని తెచ్చి అవధాన్లు గారికి వివాహం చేసారు సోమిదేవమ్మగారు

అయితే మనుమల ముద్దు ముచ్చట్లు చూడకుండానే కన్నుమూసారావిడ

రేపు ఆమెగారి ఆబ్దికం

తండ్రిలేని తనను ఇంత వాడిని చేసిన తల్లి సోమిదేవమ్మగారంటే నరసింహావదాన్లుగారికి ఎనలేని ప్రేమ, దానికి రెట్టింపు భక్తి

ఆయనకి జ్ఞానం వచ్చిన తరువాత ఏనాడూ తల్లి మనసు నొప్పించి ఎరుగరు మాతృదేవో భ్యోనమ - అనే నీతితో వాక్యాన్ని మహామంత్రంగా పఠించి అవగాహన కలిగి ఆకళింపు చేసుకున్న మహామనీషి ఆయన

ఆయన కొడుకులు కూడా అంతటివారే తులసి వనంలో తులసి మొక్కలే పుట్టాయి పండతుడకడుపున 'పండిత పుత్రులు పుట్టలేదు పండిత శ్రేష్ఠులే పుట్టారు అయితే వాళ్లది ఆధునికమైన విద్య పట్టణాలలో పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారు కొడుకులిద్దరూ

వేద వేదాంగ విశ్లేషణ, తర్క మీమాంసలు భగవద్గీత వాఖ్యానము సరళ గంభీర స్వరంతో ఆయన నోటి నుండి వెలువడుతూ వుంటే చూసి మురిసి పోయి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి కూడా ప్రజలు వచ్చి అవి విని తరిస్తూ వుంటారు వాటిని వ్యాఖ్యానం చేసేటప్పుడు ఆయన మాటల్లో సమత మమత సమపాళ్లలో కనిపిస్తూ వుంటాయి అయినా ఆయనకి దగ్గరగా వెళ్లడానికి ఎవరూ సాహసించరు ఎవరైనా మూడుగజాల దూరంలో నిలబడి మాట్లాడవలసిందే గాని ఆయనకి దగ్గరగా వెళ్లరు చివరికి ఇంట్లో పని చేసే వాళ్ళు కూడా కొంజా అవతల నుండి మాట్లాడవలసిందేగాని ఆయన ఎదుటపడడానికి ధైర్యం చెయ్యరు అలాగని వాళ్ల మీద ఆయనెప్పుడూ ఆంక్షలు విధించలేదు ఆయన మీద భక్తి గౌరవాలే వాళ్ల చేత అలా చేయిస్తూ వుంటాయి

దబ్బపండు శరీర ఛాయతో, ఆరడుగుల భారీ విగ్రహంతో, మన్ననితల, వెనుక నల్లనిచిక్కని శిరోజాలతో పిలక, చెవులకు కుండలాలు, ముంజేతులకు కంకణాలు వ్రేళ్లకు ఉంగరాలు, చేతిలో-బంగారపు పొన్నుగలిగిన చేతికర్ర, మెళ్లో వెండి తీగలతో చుట్టిన నూటెనిమిది పూసల రుద్రాక్షమాల ఎడమ జబ్బ మించి కుడిచేతి క్రిందకు వ్రేలాడే యజ్ఞోపవీతం, కాళ్లకు కడియాలు, నుదుటి మీద జబ్బలమీద, చేతుల మీద, వక్షంమీద, దండల మీద విభూదిరేఖలు, పట్టు పంచ కట్టుకుని పట్టు ఉత్తరీయం పైన వేసుకుని, పచ్చని పాదాలు పాంకోళ్ల రంగుతో కలిసిపోగా మత్తగజం లాగ, అపర శ్రీనాధుడి లాగ నడుచుకుంటూ వీధివెంట వెళ్తూ వుంటే సాక్షాత్తు సదాశివుడే సరాసరి దిగివచ్చినట్లుంటుంది ఆ వూరి వారికి

చినుకుల్లో తడుసుకుంటూ వచ్చిన నరసింహావధాన్లుగారిని చూడగానే ఆనందంతో ఎదురొచ్చారు వరహాలుగారు

'పెదనాన్నగారూ! కులాసాయేనా!

వినయంగా నమస్కరించి పలుకరించారు అవధాన్లుగారు

' భగవంతుడి దయవలన బాగానే వున్నాను ఏమిటి ఇలావచ్చావు? ఊరక రారు మహాత్ములన్నారు!"

చిరునవ్వుతో ఆహ్వానించారు వరహాలుగారు

వరహాలుగారు చూపించిన కుర్చీలో కూర్చుని-

మీకు తెలియందేముంది రేపు మా అమ్మగారి ఆబ్దికం మీరు మంత్రానికి రావాలి

అర్థించారు అవధాన్లుగారు

వరహాలుగారు అవధాన్లు గారికన్నా ఇరవై ఏళ్ల పెద్ద ఎనభై అయిదు సంవత్సరాల వరహాలుగారు ఒంట్లో ఓపికలేక ఎక్కడికీ వెళ్లడం మానుకున్నారు కాని వచ్చి అడిగింది మహాపండితుడు తనకు ఆప్తుడు అయిన నరసింహావధాన్లుగారు నరసింహావధాన్లు గారింటికి వెళ్లడానికి వరహాలుగారికి సరదాయే గాని ఆయనంత పండితుడు కాదీయన ఈయనకి స్మార్తం వొచ్చు కాని ఏ మాత్రం క్రియలో లోపం జరిగినా అపస్వరం పలికినా నరసింహావదాన్లుగారు ఊరుకోరు అదీ వరహాలు గారి బెదురు అయినా అవధాన్లుగారి అభ్యర్థన కాదనలేక-

అలాగేలేరా నరసింహా! సాక్షాత్తు పరమశివుడిలాంటి నువ్వొచ్చి తల్లి తద్దినం అని పిలిస్తే రాకుండా వుండగలనా! అయితే ఒక షరతు నేను పితృశేషం తినను కోడలు పిల్లతో చెప్పి వేరే వంట చెయ్యమను అన్నట్లు కొడుకులు కోడళ్ళు పిల్లలు-అంతా వస్తూన్నట్లేనా!

మాట మళ్లించి పొడుం దట్టించేరు వరహాలుగారు

ఆ అంతా వస్తున్నారు తమ్ముడు లక్ష్మణావధాన్లుకి కూడా ఉత్తరం రాసేను వాడు మరదలు కూడా వస్తారు అయితేసరే మీరు కోరినట్లే ఏర్పాటు చేయిస్తాను మరి నేవస్తాను

బయల్దేరారు అవదాన్లుగారు

మరి భోక్తల మాటేమిటి?

భోక్తలు ఎవరు అన్న అర్థంతో అడిగేరు వరహాలుగారు

దీక్షితులగ్రహారంకి శిష్యుల్నిపంపించేను వాళ్లిపాటికి కుదిర్చేసే వుంటారు

జవాబు చెప్పి ఇంటికి చేరారు అవధాన్లుగారు

ఇంటికి వచ్చేసరికి వంట పూర్తయింది


అనుష్ఠానం గానిచ్చి మహానైవేద్యం పెట్టి భోజనానికి కూర్చున్నారు అవదాన్లుగారు

అవదానిగారి భోజనం అవుతూడంగానే పట్నం నుండి కొడుకులు కోడళ్ళు మనమలు అంతా వచ్చారు

భోజనం కానిచ్చి ఓ ఘడియ విశ్రమించేరు

ఆయన పడుకుని లేచేసరికి దీక్షితు లగ్రహారం వెళ్లిన శిష్యులు వచ్చారు అదే సమయానికి లక్ష్మణావధానీ అతని భార్య కూడా వచ్చారు

శిష్యులు వెళ్లి బిలుసుకూర పనసకాయ,



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఆర్. – ఇల్లెందు

ఆంధ్రప్రదేశ్‌ను మళ్ళీ కాంగ్రెస్ చేపడుతుందా?

★ ఇప్పుడున్న నాయకులతో నా? అసంభవం! వాళ్ళంతా! 'ఒక పార్టీ వాళ్లం' అన్న విషయాన్నే మరిచి-పోతున్నారు

ప్రేమలో మగవాడు మోసం చేస్తే ఆడది భరించకల్గుతుంది కాని అదే ఆడది మోసం చేస్తే మగవాడు భరించలేడు ఎందుకని?

★ మగవాడు కదా? అందుకని ఆడదానికి భూదేవికి ఉన్నంత ఓర్పుండాలని కదా అందరి నమ్మకం- అందుకని ఆమె భరించాలి!

డి.ఎన్.ఆర్, డి.వి.ఎల్. – మిట్టపల్లి

స్త్రీకి పెళ్ళయినట్టు గుర్తు మాంగల్యం మరి పురుషుడికి?

★ నలభై దాటితే చెప్పవచ్చు- వెర్రి వేషాలు వేయడం ప్రారంభిస్తారు కనుక!

వి. పి. బి. – గుంటూరు

మీకు కూడా యండమూరి, చిట్టారెడ్డి-లాటి క్షుద్ర సాహిత్యం రాయాలనే ప్లాన్ ఏదైనా వుందా?

★ లేదు బాబోయ్! నేను రోజ్‌మేరీస్ బేబీ, డామియన్-2 లాంటివి సెన్సారులో చూసే- హడలి చచ్చాను అసలలాంటి సాహిత్యం నేనెప్పుడూ చదవలేదు చదవను మనం రాసేవి, చదివేవీ మన మనస్సుని రెస్ట్‌లెస్‌గా చేస్తాయని- నేను అనుకుంటాను

పి. యు. ఎమ్. – విశాఖపట్నం

మీది ప్రేమ వివాహం కదూ? తొలి చూపులోనే ప్రేమించారా

★ లేదు- నాలుగేళ్ళు స్నేహించాం!

ప్రేమించిన హృదయం ఎదుటివారి తిరస్కారం భరించలేదా?

★ ప్రేమించినప్పుడే హృదయం దెబ్బ తిందని అర్థం- యింక దాని కితర బాధలు తెలియవు

పి. జె. – నంద్యాల

అక్కయ్యా, మీ ప్రశ్నావళి శీర్షిక అంటే నాకు ఎంతో యిష్టం నేను కథలు రాశాను. పత్రికకు పంపాలని వుంది, మీ ఆశీర్వాద బలం నాకెంతో చేయూత

★ ఈశీర్వాదానికేం – శుభం పంపించు చిట్టి తల్లీ ఈ నిచ్చెన ఎవరూ ఎక్కించలేరు – ఎవరికి వారే ఎక్కాలి!

ఎమ్. వి. కె. – సికింద్రాబాదు

అబద్ధం ఆడితే- ఓ పట్టాన ఒప్పుకోరు సరికదా దానికికో అబద్ధం ఆడతా-రెందుకు?

★ అదే విచిత్రం అబద్ధాలు- సజీవ లక్షణాలున్నవి ప్రతి ఒక్కటీ విత్తనం వేస్తుంది- వచ్చే తరానికి అందుకే- ఆడకుండా వుండాలంటే- తొలిసారే- ఆడకుండా వుండాలి అసత్యం □

పనసాకులు తిసుకు వచ్చారు పనసకాయ కొట్టి పొట్టు చేసేరు పనసాకులు విస్తళ్ళుకుట్టేరు

సాయంత్ర మయింది

వర్షం బాగా ఎక్కువైంది

రాత్రయింది అందరివీ బోజనా లయేయి వర్షం ఇంకా ఎక్కువైంది

వీధి గదిలో కొడుకులు, కోడళ్ళు మనవలు, తమ్ముడు మరదలు బార్య– అందరితో కొలువు తర్చేరు అవదాన్లుగారు

"ఏమర్రా! మా అమ్మ కాకరకాయ కాశీలో వొదిలేసింది రేపటికి ఆ కూరగాని తేలేదు గదా!

అనుమానంగా అడిగేరు అవధాన్లుగారు

"లేదండీ! మాకామాత్రం తెలీదంటారా!"

సమాధానం చెప్పేడు పెద్ద కొడుకు

భూన బోంతరాళాలు బ్రద్ద లయేలా పిడుగు పడింది ఎక్కడో గాలి మహావృక్షాలను సైతం పెల్లగించి వేస్తోంది

ఇంతలో అవధాన్లుగారి శిష్యుడు రామశర్మ వర్షంలో తడుసుకుంటూ వచ్చాడు

"ఏరా శర్మ ఇలా వచ్చావు?

అనుమానంగా అడిగేరు అవదాన్లుగారు

"గురువుగారూ! నది పొంగుతోంది ఈ వర్షం ఇలాగే కురిస్తే అర్ధరాత్రికి నదికి వరదొచ్చి ఊళ్ళోకి నీళ్ళొచ్చేస్తాయి!

అమ్మో! అయితే రేపు తద్దినం!

మాతృదేవ్యైనమః

సూరమ్మగారు గుండెల మీద చెయ్యేసుకున్నారు

ఇలాగైతే రేపు రావలసిన బ్రాహ్మళ్ళు రారే!

పెద్ద కోడలు మరింత ఆందోళన పడింది

అవధాన్లుగారు వింటున్నారు రేపు తల్లి తద్దినం అబాసయిపోతుందేమోనని ఆలోచించడం లేదాయన

నది వొడ్డున కాపురాలున్న వాళ్ల గతి?

ప్రశ్నించారు శిష్యుడ్ని

గంగపాలే పెదవి విరిచాడు రామశర్మ

అవదాన్లుగారు ఆలోచనలో పడ్డారు రెండు నిముషాలయేక-

ఒరేయి! ప్రెసిడెంటుగారింటికి వెళ్ళు ఆయన్ని తీసుకుని హెడ్ మాష్టరు గారింటికి వెళ్లి ఆయనతో చెప్పి స్కూలు తాళాలు తీయించు నది ఒడ్డున కాపురం వుండే వాళ్లందర్నీ ఈ రాత్రికి ఆ స్కూల్లో వుండమను

ఆయన దోరణికి అందరూ ఆశ్చర్య పోయారు

*　　　*　　　*

తెల్లవారు జామయింది

కుంభవృష్టి కురుస్తూనే వుంది

సూరమ్మగారు తోడికోడలు మడి కట్టుకున్నారు

ఆ రాత్రి నదికి బాగా వరదొచ్చింది

ఊరు సగానికి పైగా మునిగి పోయింది

కలవారి ఈ లోగిళ్లకి పరవాలేక పోయింది గా

ఆ పాటి ఈపాటి వాళ్ల ఇళ్లన్నీ మునిగిపోయాయి

అవధాన్లు గారిల్లు ఎత్తు ప్రదేశంలో ఉండడం వలన ఆయనింటికి వరద ప్రమాదం లేక పోయింది

వరద భయం వలన ఊళ్లో వున్న బీద బిక్కి ఆయనింటి చుట్టూ చేరేరు కాని ఎవరికీ ఆశ్రయం అడగడానికి ధైర్యం చాలలేదు పైగా ఆ వేళ వాళ్లింట్లో తద్దినం తాము చూస్తే అది మైలవుతుంది అలాగే వర్షంలో నిలబడ్డారు జనమంతా

అపరాహ్ణం అయింది

దీక్షితు లగ్రహారానికి కూడా వరద ప్రమాదం సంభవించడం వలన అక్కడ నుండి రావలసిన భోక్తలు రాలేదు

ఏం చెయ్యాలో ఎవరికీ బోధ పడడంలేదు.

అవధాన్లుగారు కొడుకుని పిలిచేరు

"ఒరేయి పెద్దవాడా! పెరటి తలుపులు తీయించు వర్షంలో తడుస్తున్న వాళ్లందర్నీ ఆ పాకల్లోకి వెళ్లమను అమ్మతో చెప్పి నాలుగయిదు కుంచాల చొప్పున అయిదారు వాయిలు దించి అన్నం వండమను పాకలో చేరిన వాళ్లందరికీ ఇంత ప్రసాదం పెట్టమను

చాలా ప్రశాంతంగా తల్లి తద్దినం తగలడి పోతోందేనని ఎంత మాత్రం బాధ పడకుండా కొడుక్కి పురమాయించేరు అవధాన్లుగారు

అనాచారం చేసినా పితృ కార్యాలకి అవరోధం కలిగినా ఎంత మాత్రమూ సహించలేని తన తండ్రి మరో జాతి వాళ్ల నెవళ్లనో తన ఇంట్లోకి తీసుకు-వచ్చి తిండి పెడుతున్నాడు అది కూడా ఒక ప్రక్క తన తల్లి తద్దినం అభాసయి పోతూన్న సమ-యంలో!!

ఆశ్చర్య పోవడం కూడా మర్చి పోయాడా కొడుకు!

పెరట్లో కొంజా తలుపు తీసేరు బీద బిక్కి జనం అంతా పెరట్లో వున్న పెద్ద పాకలోకి చేరేరు

ప్రకృతి భీకరంగా గర్జిస్తూనే వుంది కుభ వృష్టి కురుస్తూనే వుంది నదికి వరద హెచ్చయింది స్కూల్లోకి చేరినంత మంది స్కూల్లోకి చేరారు అవధాన్లుగారి పెరట్లో కూడా చాలామంది తలదాచుకున్నారు

పాకలో చేరిన వాళ్ల కోసం బస్తా బియ్యం వార్చేరు సూరమ్మగారు, తోటికోడలు, కోడళ్ళు కలసి

తమ్ముడు, కొడుకులు, మనవలు వడ్డించడంతో-అంత వర్షంలోనూ పాకలో చేరిన వాళ్లందరూ తృప్తిగా తిన్నారు అవదాన్లుగారే దగ్గరుండి వాళ్లందరికీ కావలసినవి వడ్డించేరు

అత్తగారి తద్దినం అభాసయి పోయిందని సూరమ్మ గారికైతే మహాదుఃఖంగా వుంద పితృ కార్యం భగ్నమైతే ఎంత మాత్రమూ సహించలేని అవధాన్లుగారు అంత తాపీగా వచ్చిన వాళ్లందరికీ భోజనం పెట్టిస్తూ వాళ్ల యోగ క్షేమాలు కను-క్కుంటూ తల్లి తద్దినమ్మనే సంగతే మరచి పోయి-నట్లు పట్టించుకోకుండా తిరగడం చూస్తూ వుంటే ఆవిడకి చాలా ఆశ్చర్యంగా వుంది అయితే మనసులో భావాలు మనసులోనే తప్ప బయటకు చెప్పే సాహసం ఆవిడకేగాదు ఆ యింట్లో ఎవరికీ లేదు

సాయంత్రానికి వర్షం కొంచెంతగ్గింది రాత్రికి బాగా తగ్గింది వరద పొంగు కూడా తగ్గుముఖం పట్టింది

అవదాన్లు గారికి కృతజ్ఞతలు చెప్పుకుని అందరూ వెళ్లి పోయారు

*　　　*　　　*

తెల్లవారింది

ప్రకృతి పూర్తిగా మామూలు స్థితికి వచ్చింది

నరసింహావదాన్లుగారు జపం పూర్తి చేసుకుని దేవుడి పటం ముందు నుండి లేచారు

సూరమ్మగారు వేడి పాలందించేరు

ప్రశాంతిగా వాలు కర్చీలో కూర్చుని పాలు తాగే-రాయన

మహా పండితుడు అన్నీ తెలిసినవాడు, కర్మిష్ఠి అయిన అవదాన్లుగారు తల్లి తద్దినం అభాసు చేసుకుని అడ్డమైన వాళ్లకీ ఆతిద్యం ఇచ్చేరని ఊళ్లో కొంపరనుకుంటున్నారు

తలుపు వార నిలబడి తలవంచుకుని ఆ నాలుగు ముక్కలూ అనేసారు సూరమ్మగారు నిన్నటి నుండి మనసు దహించుకు పోతోందావిడకి

పాలు తాగేసి గ్లాసు ఎదురు గుండా వున్న బల్లమీద పెట్టారు అవధాన్లుగారు రాత్రి నుండి భార్య వైఖరి గమనిస్తూనే వున్నారాయన ఆయన పెదవుల మీద చిరుదరహాసం మెరిసింది

వెర్రిదానా! నిన్నటి తుఫాను వరదలకి కొన్ని వేలు లక్షల మంది నిరాశ్రయులై పోయారు మన గ్రామంలో కొన్ని వందల మందికి ఇళ్ళు మునిగి పోయాయి వాళ్లందరూ అన్నార్తులే అమ్మా! ఆకలి! అంటూ ఇంటికి వచ్చిన అర్థిని వాడి కడుపు నింపకుండా ఎన్నడైనా నా తల్లి పంపించిందా! అటువంటి కారుణ్యమూర్తి అయిన నా తల్లి తద్దినం నాడు నా పెరట్లోనే కొన్ని వందల మంది ఆకలితో నకనకలాడుతూ వుంటే వాళ్ల సంగతే పట్టించుకోకుండా నేను నా తల్లి తద్దినం పెడితే మాత్రం ఆవిడ సంతోషిస్తుందా! అందుకే ఆవిడ ఆత్మకి సంతృప్తి కలిగే విధంగానే నేను ప్రవర్తించానే తప్ప మరే విధమైన అప్రాచ్యపు పనీ చెయ్యలేదు. ఆకలిగొన్న వాడికి ఇంత అన్నం పెట్టడమే ఈశ్వర పూజ అదే పితృ దేవతకు ప్రీతి అయినా ఆబ్దికం పెట్టడం సాధ్యం గానప్పుడు శాస్త్రాలు కొన్ని ఆపద్ధర్మాలు సూచించాయి తద్దినం కుదరక పోతే శరకం పెట్టవచ్చు అదీ కుదరకపోతే హిరణ్యం ఇవ్వవచ్చు నువ్వు కుశంకలు పెట్టుకుని మనసును పాడు చేసుకోకు ఇప్పుడే వస్తాను తలుపేసుకో

ఉత్తరీయం పైన వేసుకుని శివాలయం వైపు అడుగు లేసారు నరసింహావధాన్లుగారు

ఆయన వెళ్లిన వైపే చూస్తూ మనసులోనే ఆయనకి చెయ్యెత్తి నమస్కరించారు సూరమ్మ-గారు

□

అమరప్రియదర్శిని

ఛీఛీ యెంతటి నీచహీనమగు దుశ్చేష్టన్ వింటిమిన్ గంటిమిన్
నీచుక మూర్ఖులు హీన రాక్షసులు దుర్నీతిన్నిందిరాగాంధినిన్
త్రాచుక రేచులు రేగినట్టులుగ సంత్రాసమ్ముగా జంపుచున్
ఆచూపించిరి మాతనిర్గతక దుష్టాగ్రమ్మునున్మాదులై

ఓరీ దుష్ట కిరాతులార! వినలేరో, చూడలేరో, స్పృహన్
లేరో, భ్రాంతిని నున్నవారో, భవినుల్లేఖ్య కృతంబై సుధా
సారం బస్మదుదార సత్య సమతా సర్వోదయా భావ సం
భారాయాను సురాజ్య నేత్రి సుఖ సౌభాగ్య ప్రదన్నిందిరన్
ఘోరంబైన విధిన్ వధింపజనునే కూలుండహో దుర్గతిన్

జీవము లేని దేహముగ, చీకటి క్రమ్మిన కాళరాత్రిగా,
రావము లేని యిళ్ళులు, విరామము లేని విలాప రావముల్
ఏవల జూడ నయ్యెడల నిబ్బడి ముబ్బడిగాగ దేశమం
దావరి తమ్ములయ్యొ ప్రియమౌ ప్రియదర్శిని కన్ను మూయగన్

ఆనాడు మత మూర్ఖుడై ఒక దుర్మార్గ
　　　　చరితుండు గాంధీని జంపినాడు
ఈనాడు మత మూర్ఖు లిర్వురొక్కుమ్మడిన్
　　　　జాత్యేందిరాగాంధి జంపినారు
నాడు వాడతి భక్తి నటియించి మోసాన
　　　　జాతి పితన్ ప్రేల్చి చంపినాడు
నేడంగ రక్షకులే నీచులై వంచనన్
　　　　జాతి నేత్రిని కాల్చి చంపినారు

నాటికిని నేటికి ఎనెన్ని నాళ్ళు గడిచె
నైన మత మూర్ఖ తిండైన నణగలేదు
మానవత్వమ్ము తరుగుట మానలేదు
సమత వాదమ్ము ముందుకు సాగలేదు

—డా. అంతటి నరసింహం

సీరియల్

ఒకే అమ్మ కథ — అన్నపూర్ణ

(గత సంచిక తరువాయి)

రోజులు గడుస్తున్నాయి. అమృత నటిస్తున్న రెండు పిక్చర్లూ దాదాపు పూర్తి కావచ్చాయి. ఈలోగా నటి చంద్రవంకకు క్యాన్సర్ ఐందన్న వార్త బయటికి పొక్కింది. అది ఆమెకు ఎంతో ఆనందంగా తోచినా భీమసేనరావుకు కొంతమంది నిర్మాతలకు, తోటి నటీ నటులకు నిరుత్సాహమని-పించింది. ముఖ్యంగా ఆ వార్తను హీరో వీరేన్ నమ్మలేక పోయాడు. అది విన్న మరుక్షణం అతడు ఖంగారుగా అమృత ఇంటికి వచ్చాడు.

తన ఇంటికి వచ్చిన అతన్ని ఎంతో సాదరంగా ఆహ్వానించింది అమృత.

చంద్రా! నేను విన్నది నిజమేనా? అడిగాడు అదోలా జాలిగా అమృత వైపు చూస్తూ.

ఏమిటి నాకు క్యాన్సర్ ఐన సంగతేనా? – చాలా తేలిగ్గా అడిగేసింది అమృత.

ఔను.

ఆ క్యాన్సర్ ఏదో నిజంగా వచ్చినా సంతోషిస్తాను వీరేన్‌గారూ.

మరి అలా చెప్పుకుంటున్నారు అంతా?

కావాలని నేనే చెప్పాను కొందరికి.

కావాలని అబద్ధం చెప్పావా? ఎందుకు చంద్రా, నీ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నావ్?

బవిష్యత్తు ఉజ్వలమే కావచ్చు నాకు మాత్రం బ్రతుకు దుర్భరంగా ఉందండీ ఇక్కడ. మీకు లోగడే చెప్పాను నా మనస్తత్వం. ఇష్టంలేని పని చేసినా, ఆత్మహత్య చేసుకొని చచ్చినా ఒకటే. బ్రతుక దలుచుకొంటే నాకు మనశ్శాంతి కావాలి. అది లభించే చోటుకు నేను వెళ్తాను. శాంతి అన్నది ఫలాన చోట దొరుకుతుందని నేను ఇంకా నిర్ణ-యానికి రాలేదు కాని, దాన్ని ఎక్కడ ఉందో వెతుక్కొంటూ మాత్రం వెళ్ళాలని అనుకొంటు-న్నాను.

పోనీ సినిమాల్లో నటించటం ఇష్టం లేకపోతే – ఎక్కడికో వెళ్ళి లేని కష్టాలు కొని తెచ్చుకోవటం దేనికి? ఇక్కడే ఎవరినైనా వివాహం చేసుకొని స్థిరపడవచ్చుగా?

అది అసంభవం.

ఎందుకని చంద్రా? నీవు అంగీకరిస్తే నేనే పెళ్ళి చేసుకుంటాను. అటువంటప్పుడు నీ వివాహం అసంభవం ఎలా అవుతుంది?'

వీరేన్‌కు ఏమని సమాధానం చెప్పాలో వెంటనే తోచలేదు అమృతకు.

"నేను ఇంతవరకు పెళ్ళి చేసుకోలేదు. సంబంధాలు రాక కాదు. గొప్ప గొప్ప వాళ్ళే లక్షలు లక్షలు కట్నం గుమ్మరిస్తామని వచ్చారు. ఐతే వివాహబంధం నా లగ్జరీ జీవితానికి అడ్డు వస్తుందేమోననే నేను అలాంటి ఆలోచనలు మానేశాను. ఆనాడు నీవు నా అహంమీద దెబ్బ కొట్టి – కళ్ళు తెరిపించిన తర్వాత ఇంతవరకు నేను బ్రతికిన బ్రతుకులో అర్థం లేదని-పించింది. ఏమిటో అప్పట్నుంచీ నీవంటే అదో రకమైన ఆరాధనా బావం నాలో. మనిషికి కాకుండా మనసుకు మాత్రమే విలువ ఇచ్చే నీవంటే నా కెంతో ఇష్టం. చాలా కాలంగా నా మనసులో ఉన్న విషయాన్ని ఈరోజు ధైర్యం చేసి బయటికి చెప్పే-శాను. ఏమంటావ్ చంద్రా?" – అడిగాడు వీరేన్.

"మీరు నా విషయంలో తప్పటడుగు వేశారు వీరేన్! నా గత చరిత్ర మీకు తెలియదు. ఐనా పునర్వివాహం చేసుకోవాలని నాకు లేదు" – అనేసింది అమృత.

"అంటే నీకు లోగడే ఒకరితో వివాహమైందా? ఐనా ఫరవాలేదు చంద్రా. ఇప్పటికీ నీవంటే నాకు ఇష్టమే.

నాకు మాత్రం ఇష్టం లేదు. ఒకరి అర్ధాంగిగా బ్రతకాలని నేను కోరుకోవటం లేదు. అసలు వివాహం, సంసార జీవితం – వాటికి సంబంధించిన ఆలోచనలు నాలో ఏ కోశానా లేవు. మరో మాట ఒక పురుషుడు ఎదుటి స్త్రీని ప్రేమించినా ఆరా-ధించినా ఆమెను తన కాబోయే అర్ధాంగిగానే కాదు, సోదరిగా – ఓ సాటి మనిషిగా ఆ పని చెయ్యవచ్చు. నా మాటలకు మీ మనసు నొచ్చితే నన్ను క్షమించండి. ఆలస్యంగా నైనా వివాహం చేసుకోవా-లన్న సంకల్పం మీకు కలుగటం నాకు సంతోషంగానే ఉంది. ఐతే మిమ్మల్నే ఆరాధించే మరో స్త్రీ మూర్తిని ఎవరినైనా చేసుకొని సుఖ పెట్టండి. అదే నా ఆకాంక్ష.

అలాగే చంద్రా! నీ మనస్సు నాకు తెలుసు. నువ్వు వివాహానికి అంగీకరించవని తెలిసీ ఆశను చంపుకోలేక అడిగాను. నిజాన్ని నిర్భయంగా చెప్పావు. ఇంతవరకు నాలో ఉన్న సందిగ్ధం తొలగి పోయింది ఇప్పుడు. సరేగాని చంద్రా, నీకు ప్రథమంగా వివాహం ఎప్పుడు జరిగింది? నీ భర్త ఏమైపోయాడు?

అయన చనిపోయారు. ఐనా నేను పసుపు కుంకుమలు చెరిపేసుకోలేదు. మీరంతా బావిస్తు-న్నట్టు నేను బీమసేనరావుగార్కి అన్నగారి కూతుర్ని కూడా కాదు. నా జీవితమే ఒక చిత్రమైన కథ వీరేన్-గారూ.

'భీమసేనరావుగారు మీ బాబాయి కాదా! ఏమిటి చంద్రా, చాలా కొత్త కొత్త విషయాలు చెప్పేస్తు-న్నావ్ ఈవేళ? నీ జీవితమే ఒక కద అంటున్నావ్? ఆది నేను తెలుసుకో కూడదా?

అలాంటి నిర్బంధం ఏమీ లేదు. ఇక్కడినుంచీ వెళ్ళబోయే ముందు మీకు అన్ని వివరాలూ చెబు-తాను. ఈలోగా మాత్రం నేను మీకు ఇప్పుడు చెప్పినవేవీ బయటికి పొక్కనివ్వకండి. ఇందువల్ల నాకంటే బీమసేనరావుగారే ఎక్కువ ఇబ్బంది పడవలసి వస్తుంది. నాకు క్యాన్సర్ లేదన్న విషయం కూడా ఎవరికీ చెప్పవద్దు. ఇది నా వ్యక్తిగత అభ్యర్థన వీరేన్‌గారూ! – అంటూ చేతులు జోడించింది అమృత.

అలాగే చంద్రా. అని – మరి కాసేపు అక్కడే కూర్చుని ఆ మాట ఈమాటా మాట్లాడి వెళ్ళిపోయాడు వీరేన్.

* * *

జరిగిన కథ 13 : 'చారెడేసి కళ్ళు' సినిమా హీరోయిన్‌గా చంద్రవంక పేరుతో అమృతకు మంచి గుర్తింపు వచ్చింది. ఫైమకు శ్రీకుమారి అనే పేరుతో సహాయ నటిగా గుర్తింపు వచ్చింది. ఆనంద్ అమృతను కలుస్తాడు.

అమృతా! నేను నీకు తండ్రిలాంటి వాణ్ని నామాట కాదనకు నువ్విప్పుడు మామూలి వ్యక్తివి కాదు మహానటి చంద్రవంకవు! నిజంగా నీకు ఇప్పుడు వచ్చే ఆపర్లు ఇంతకుముందు ఏ నటికీ ఇలా అవి తక్కువ వ్యవదిలో రావటం నేను చూడలేదు ఇప్పటికీ మించిపోయింది లేదు నీకు క్యాన్సర్ లేనట్లు డాక్టర్లచేత ప్రకటనలు చేయిస్తాను ఇంతవరకు నువ్వు తిరస్కరించిన అన్ని పిక్చర్లు తిరిగి నీకేవచ్చేట్లు చేస్తాను ఒక్క తెలుగులో నే కాదు తమిళం, హిందీ కన్నడ – అన్ని భాషల్లోనూ నటించి అఖిల భారత నటివై పో వచ్చిన



అవకాశాలను వినియోగించుకొని కోట్లు సంపాదించుకోవచ్చు డబ్బుతో ఈ లోకంలో సాధించలేనిది ఏదీ లేదు మంచికైనా చెడుకైనా డబ్బే ముఖ్యం ఇంకో హామీ కూడా – ఇక ముందు నువ్వు చేసే పిక్చర్లకు సంబంధించిన పారితోషికాలన్నీ నువ్వే తీసుకొని నీ పేర బ్యాంకులో వేసుకో ఇల్లు కొను, కారు కొను – నీ వాళ్ళందర్నీ తీసుకువచ్చి హాయిగా ఆనందంగా బ్రతుకు – అంటూ చివరి సారి అన్నట్లు తను చెప్పవలసింది చెప్పాడు భీమసేనరావు

ఇప్పుడు అమృత నటిస్తున్న రెండు పిక్చర్లూ పూర్తైపోయాయి సెన్సార్ వాళ్ళు సర్టిపికెట్లు ఇచ్చారు రిలీజ్ డేట్స్ ఎనౌన్స్ చేయటం కూడా జరిగి పోయింది తాను ఇక ఆనంద్ దగ్గిరికి హైద్రాబాద్ వెళ్ళదలి చినట్లు చెప్పింది అమృత దానిమీద తను చెప్పవలసింది చెప్పాడు బీమసేనరావు

బీమసేనరావుగారూ! మీరు నా బాబాయే కూతురిలానే చూసుకున్నారు-మీరు నన్ను అందుకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు ఐతే సినిమాలలో నటించాలన్న ఉబలాటం డబ్బు ద్వారా లభించే ఐహిక సుఖాల్ని పొందాలన్న ఆలోచన నాకు లేదు ఈ మాట ఇంతకుముందే చెప్పాను ఇప్పుడు చెబుతున్నాను కూడా నేను సినిమాల్లో నటించగా వచ్చే పారితోషికాలను మీరు తీసుకుంటున్నారన్న కోపం నాలో ఏ కోశానా లేదు అలాంటి ఉద్దేశ్యం నాకు ఉంటే ఏనాడో మీ మొహంమీదే అనేసేదాన్ని బాబాయిగారూ! ఒక నటిగా ఉండవలసిన ఆశ ఆకాంక్ష దీక్ష కృషి చేసేశక్తి – నాలో లేవండీ అవి శైమలో ఉన్నాయి అవకాశముంటే ఆమెకు తోడ్పడండి నన్ను మాత్రం నా దారికి వదిలేయండి అని ఖచ్చితంగా చెప్పేసింది అమృత

సరే నీ ఇష్టం అమృతా నేను ఎల్లుండి హైదరాబాద్ వెళుతున్నాను నాతో వస్తానంటే ప్లేన్ టిక్కెట్ బుక్ చేస్తాను అన్నాడు బీమసేనరావు చివరికి

మీతోపాటే వచ్చేస్తాను బాబాయిగారూ! ఐతే అడ్రసు ఇస్తాను ఏర్‌పోర్ట్‌కు రమ్మని ఆనంద్‌కు టెలిగ్రామ్ ఇవ్వండి అంది అమృత అలాగే ఆనంద్ అడ్రసు తీసుకొని వెళ్ళాడు బీమసేనరావు

అక్కా! ఎల్లుండినుంచీ నువ్వు నాకు కనిపించవన్నమాట! ఇక నా భవిష్యత్తుకోసం ఆరాటపడే వాళ్లెవరక్కా ఇక్కడ? అంది శైమ అమృతను కౌగలించుకొని బావురు మంటూ

కృషితో నాస్తి దుర్భిక్షం శ్రమపడు శైమా తప్పక అభివృద్ధిని సాధిస్తావ్ ఈ సాయంత్రం మనం వీరేన్‌గారి ఇంటికి వెళ్లాలి నీ గురించి ఆయనకు గట్టిగా చెబుతాలే నామాట తీసివేయరు వీరేన్‌గారు నాకు ఆ నమ్మకం ఉంది అంది అమృత నిండు మనసుతో

"తప్పకుండా వెళ్దాం అక్కా! అంది శైమ కళ్ళు తుడుచుకొంటూ ఇద్దరూ కలిసి ఆ సాయంత్రం వీరేన్‌గారి ఇంటికి వెళ్లారు

ఒక అమ్మ కథ

ఆనాడు ఆదివారం –

'పిన్నీ' మా ఆఫీసులో పని చేస్తున్నదీ, నా మనసుకు ఎంతో నచ్చిందీ అని చెప్పలా? ఆ అమ్మాయి ఈ రోజు సాయంత్రం మన ఇంటికి వస్తుంది నేనె టీ'కి రమ్మన్నా అని చెప్పాడు ఆనంద్ ఉదయం

ఇప్పుడు ఆనంద్ ఇంట్లో కావలసినంత ప్రశాంతత అమృతకు

ఆ రోజు భీమసేనరావు ఇచ్చిన టెలిగ్రామ్ చూసుకొని ఏర్‌పోర్ట్‌కు వచ్చాడు ఆనంద్

ఏర్‌పోర్టు దగ్గిర భీమసేనరావును వదిలి, ఆనంద్‌తో కలిసి టాక్సీలో అతడి ఇంటికి వచ్చేయటంతో మద్రాసులో సినీ జీవితాన్ని, అక్కడ తారసపడిన మనుషుల్ని, ఎదురైన సంఘటనలను పూర్తిగా మరిచిపోయింది అమృత కాకపోతే ఆనంద్ ఇంటి చుట్టు పక్కల జనంలో కొందరు, 'మీరు హీరోయిన్ చంద్రవంకకదూ?' అంటూ తన నట జీవితాన్ని గుర్తు చేస్తున్నారు లేదు నా పేరు అమృత ఒకవేళ నేను చంద్రవంకలా ఉన్నానేమోగాని – ఆమెను మాత్రం కాను' అని తీయగా అబద్ధమాడి తప్పించుకొంటోంది

ఉదయం ఆఫీసుకు వెళ్ళిన ఆనంద్ తిరిగి వచ్చేది సాయంత్రం ఆరుగంటలకే ప్రాతఃకాలాన కొంతసేపు దైవ ప్రార్థనతో గడుపుతోంది భోంచేశాక ఏదో పుస్తకం చదవటంలో నిమగ్నమైపోతోంది ఆనంద్ రాకతో ఏవో కబుర్లు అమృతకు తెలియకుండానే మధుకు ఉత్తరం రాశాడు ఆనంద్ ఆ తర్వాత 'మధుబాబును ఒకసారి చూడాలని ఉంది ఉత్తరం రాయి ఆనంద్' అని అమృతే తన కోర్కెను వ్యక్తం చేసింది ఆ పని ఎప్పుడో చేశానని చెప్పాడు ఆనంద్ కానీ, ఇంకా రాలేదు మధు

ఆనంద్ చెప్పినట్లే సాయంకాలం నాలుగయ్యేసరికి ఒక యువతి వచ్చింది

చామన చాయలో ఎంతో ఆకర్షణీయంగా ఉంది వేషభాషలో చాలా నిరాడంబరత కనిపిస్తోంది అందుకే ఎంతో నచ్చింది ఆ అమ్మాయి అమృతకు

ఈమె పేరు విజయ పిన్నీ' విజయా' నేను చెప్పలా మా పిన్ని – అమృత ఈవిడే అంటూ ఒకరిని ఒకరికి పరిచయం చేశాడు ఆనంద్

విజయ పేరు విన్న అమృతకు ఏమిటో స్ఫురణకు వచ్చినట్లుంది విజయ మాత్రం ఒక విధమైన గౌరవభావం వ్యక్తం చేసింది అమృత పట్ల

ముగ్గురూ కూర్చుని ఆ కబుర్లు ఈ కబుర్లు మాట్లాడుకున్న తర్వాత-

ఆనంద్‌గారి మనసును నేను అర్థం చేసుకున్నాను అమృతగారూ వారికి నన్ను వివాహం చేసుకోవాలని ఉన్నట్లుంది చూస్తుంటే అంది విజయ ఎలాంటి బిడియం అభినయించకుండా

అందుకు మీ అభిప్రాయం? అడిగింది అమృత టక్కున

ఆనంద్‌గారి పట్ల నాకు సదభిప్రాయమే ఉంది కాకపోతే నేను అందుకు తగననిపిస్తోంది

ఎందుకని?

నిజానిజాలు తెలియక ఆయన అభిప్రాయపడ్డారు కానీ యదార్థం తెలిస్తే ఆనంద్‌గారే నన్ను వ్యతిరేకించవచ్చు

'ఏమిటి ఆ యదార్థం?

ఇన్ని రోజులూ సందర్భం కలిసి రాక చెప్పలేదు ఆనంద్‌గారికి ఐనా మొన్నటివరకు ఆయన నన్ను సాటి మనిషిగా గౌరవిస్తున్నారనుకొన్నాను తప్పితే నామీద జాలి పెంచుకొంటున్నారని అనుకోలేదు కొద్ది రోజుల క్రితమే ఆనంద్‌గారి మనసు కనిపెట్టాను అప్పట్నుంచీ నిజానిజాలేమిటో ఆయనకు తెలియ చెప్పాలనే ఆరాటపడుతున్నాను అందుకు ఇప్పుడు అవకాశం దొరికింది కాబట్టి చెబుతున్నాను

చెప్పబోయేది నాకు తెలుసు విజయా' నువ్వు వివాహితవు నీ భర్త ఒక వ్యసనపరుడు అతడికి కావలసింది నువ్వుకాదు నీ డబ్బుకోసం నిన్ను తరచూ పుట్టింటికి పంపేవాడు చివరికి నీవు విసిగి – అతడినుంచి విడిపోయావ్ నీ కాళ్ళమీద నువ్వు నిలబడటంకోసం ఈ హైద్రాబాద్ వచ్చి మీ అక్కబావల అండనచేరి ఉద్యోగం చేసుకుంటున్నావ్ అంతేగా? అంది అమృత కాలజ్ఞానిలా

ఔను' ఈ విషయాలన్నీ మీ కెలాతెలుసు? – విజయ ఆశ్చర్యానికి ఆనంద్ ఉత్సుకతకు అంతేలేదు

నీ పేరు విజయ అని వినగానే నాకు జగన్ గుర్తుకు వచ్చాడు అతడి భార్యపేరు విజయ ఆమె జగన్‌కు చివరిగా వ్రాసిన ఉత్తరాన్ని పూర్తిగా చదివాను అప్పుడు నేను అతడి ఇంట్లోనే ఉన్నాను తన స్వార్థంకోసం ఈ లోకాన్నే తల్లక్రిందులు చేయగల సమర్థుడు జగన్ నన్ను తన పిన్ని కూతురిగా బయటి నలుగురికి చెప్పి, ఇంట్లో ప్రేయసిగా సుఖాలు అందించమన్నాడు అంతేకాదు నా సూట్‌కేస్‌లోంచీ డబ్బు కాజేశాడు చివరికి డబ్బుకోసమే నన్ను ఒక తుచ్ఛురాలికి అమ్మివేశాడు ఏదైనా నువ్వు చాలా తెలివైన పని చేశావ్ విజయా' గతాన్ని ఒక పీడకలగా మరిచిపో నిన్ను ఆనందం తప్పకుండా చేసుకుంటాడు అన్నమాటకు కట్టుబడి లోకాన్ని ఎదిరించి నిలబడగల ధీశాలి మా ఆనంద్ అని చెప్పింది అమృత సగర్వంగా

గతాన్ని నేను ఏనాడో మరిచిపోయాను ఇక భవిష్యత్తు – ఆనంద్‌గారి నిర్ణయం మీద అది ఆధారపడి ఉంది అంది విజయ


'నా నిర్ణయంలో మార్పులేదు విజయా' నిన్ను ప్రేమించకముందే నీ గతం తెలుసుకొని ఉండాలి తీరా ప్రేమించాక – నీ గత చరిత్ర ఏమైనా ఇప్పుడు నా మనసును మార్చుకోలేను మరోమాట విజయా'

నువ్వు ఇది ఒక షరతుగా భావించుకున్నా పర్వాలేదు పిన్నిమాత్రం మనతోపాటు ఇక్కడే ఉండి పోతుంది అన్నాడు ఆనంద్

అందుకు నాకు ఎలాంటి అభ్యంతరం లేదు అంది విజయ

మీ ఇద్దరి మాటేమోగాని ఇక్కడ ఉండటం, ఉండక పోవటం – అది నా ఇష్టాయిష్టాల మీదే ఆధారపడి ఉంటుందని మాత్రం మర్చిపోకండి ' – అంది అమృత వాళ్ళ మధ్య కలుగజేసుకొని

చాలాసేపు అలాగే కూర్చున్నారు మాట్లాడుకొంటూ అమృతను సినీనటి చంద్రవంకగా తెలియ చెప్పాడు ఆనంద్ ఆ విషయం బయటపెట్టవద్దని విజయను అభ్యర్థించింది అమృత తర్వాత వాళ్ళ సంభాషణ సినిమాల మీదికి మళ్ళింది



ఆ మర్నాడే మధు వచ్చాడు . ఆనంద్ వ్రాసిన ఉత్తరం అంది చాలా రోజులే ఐనా ముమ్మరమైన వ్యవసాయపు పనులు ఉండటంతో ఇంటి దగ్గిరి-నుంచి బయలుదేరటం కొంచెం ఆలస్యమయింది

పిన్నీ!" – అమృత కనిపించగానే అవ్యక్తానుభూతితో నిండిపోయింది మదు మనస్సు

మధుబాబూ! – ఎందుకో కళ్ళు చెమర్చాయి' అమృతకు నేను నీకు గుర్తు ఉన్నానా? అడిగింది జాలిగొలిపే కంఠంతో

నువ్వు గుర్తు లేకపోవటం, నేను నిన్ను మర్చిపోవటం! ఈ ఆలోచన నీకు ఎలా కలిగింది పిన్నీ? ఇంత కాలానికి నిన్ను చూడగలుగుతున్నందుకు నిజంగా నేను ఎంత సంతోష పడుతున్నానో ఇప్పుడు! – అన్నాడు మదు నిండు కంఠంతో

కూర్చో మదుబాబూ కాఫీ తెస్తాను' అని లోపలికి వెళ్ళింది

ఏమిటి మధుబాబూ విశేషాలు? పద్మ ఎలా ఉంది? పిల్లలా? , కాఫీ తెచ్చి ఇచ్చి అతడికి ఎదురుగా కుర్చీలో కూర్చుంటూ అడిగింది

.ప్రస్తుతానికి ఒక ఆడపిల్ల పిన్నీ మా పాపకు ఎవరి పేరు పెట్టామో తెలుసా? నీ పేరు – అమృత! ఆ పేరు పెట్టాలని పట్టు పట్టింది నేను కాదు, పద్మంటే నమ్ముతావా?

'పద్మ నా పట్ల అంత మారిపోయిందా!

నిజం పిన్నీ! నీ విషయంలో తన తప్పును తాను తెలుసుకో గలిగింది పద్మ ఆమెలో ఆ పరిమార్పు రావటానికి ఓ బలీయమైన కారణం ఉంది నువ్వు ఇల్లు వదిలి వెళ్ళిన కొత్తల్లోనే రాజారావు ఒక కారు ఏక్సిడెంట్‌లో చిక్కుకున్నాడు ఆ ప్రమాదం కారణంగా అతడి కుడి కాలు తీసివేయవలసి వచ్చింది – హాస్పిటల్లో ఉండగా రాజారావు అన్ని నిజాలు బయట పెట్టేశాడు అమృతను ఏడ్పించి, అభాండాలు వేయబట్టే నాకీ గతి పట్టింది నిజానికి ఆమె నిప్పులాంటిది – అంటూ ఒకటే పరితాపం అతడిది అప్పుడే పద్మలో మార్పు వచ్చింది ఎక్కడ ఉన్నా నిన్ను తిరిగి ఇంటికి తీసుకు రమ్మని ఒకటే పోరు పెట్టటం జరిగింది దాంతో నీ కోసమని ఆనంద్ వాళ్ళ ఊరు వెళ్ళాను నీవు ఆ ఊరు రానట్లు తెలిసింది ఆనంద్ కూడా ఇల్లు వదిలి ఎటో వెళ్ళిపోయినట్లు చెప్పారు వాళ్ళ పెద్దలు ఇక నీ గురించి ఎక్కడ వెతకను? నా మీద కోపం వచ్చింది గామలు, ఆనంద్ ఒక్క ఉత్తరం ముక్క కూడా రాయలేదు మొన్నటి వరకు

పద్మలో పరిమార్పు రావటం – నా కెంతో సంతోషంగా ఉంది మధుబాబూ కాకపోతే రాజారావుకు ఒక కాలు తీసెశారంటేనే నాకు బాధగా అనిపిస్తోంది

నీది జాలి గుండె పిన్నీ

మీ బామ్మగారు ఏమంటున్నారు నన్ను గురించి?

"ఆవిడ నిన్ను కలువరించని రోజు లేదు పిన్నీ

ఒక అమ్మ కథ

పద్మ, బామ్మ – ఇద్దరూ కూడా నిన్ను నాతో కూడా తీసుకు వచ్చేయమన్నారు ఇప్పుడు మా అమృతకు ఒంట్లో బావుండలేదు అనారోగ్యంతో ఉన్న ఆ పసిదాన్ని తీసుకొని ఇంత దూరం రావటం ఇబ్బంది అనే వాళ్ళు రాలేదు అదీ కాకుండా నిన్ను నాతో కూడా తీసుకు వస్తానని పద్మ వాళ్ళకు మాట ఇచ్చి ఒక్కడినే బయలుదేరి వచ్చాను '

పద్మను, అత్తగారినీ – ముఖ్యంగా నీ కూతురు అమృతను చూడాలని నాకు ఎంతగానో ఉంది కానీ ఇప్పట్లో నేను మన ఊరు రాలేను అక్కడి అశాంతి వాతావరణాన్ని ప్రస్తుతానికి భరించలేను వీలుంటే మీ అమ్మాయికి ఒంట్లో కులాసా చిక్కిన తర్వాత వాళ్ళనే ఇక్కడికి తీసుకురా నీమాట కాదంటున్నందుకు మన్నించు మధుబాబూ '

పోనీలే పిన్నీ నీ ఇష్టం ఎలా ఉంటే అలాగే కానీ మరోమాట ఈమధ్య పద్మ పత్రికలు చూసి, సినిమా నటిగా చలామణీ ఔతున్న చంద్రవంక మీ పిన్నేనండి ఒక్కసారి మద్రాసు వెళ్ళండి' అని ఒకటే గొడవ మొదలు పెట్టింది 'పోలికలు ఉంటే ఉండవచ్చు గాని ఆ చంద్రవంక మా పిన్ని ఎంతమాత్రం కాదు అసలు ఆమెకు అలాంటి ఉద్దేశ్యాలు ఏ కోశానా లేవు ముక్కు మొఖం తెలియని మద్రాసు వెళ్ళి నేను తిప్పలు పడలేను' అని ఆమె మాటలు కొట్టి పారేశాను చివరికి నువ్వు ఇక్కడే ఉన్నట్టు ఆనంద్ ఉత్తరం రాయటంతో తన అంచనాలే తప్పని ఒప్పేసుకొంది పద్మ

పద్మ అంచనా తప్పు కాదు మధుబాబూ నిజమే! కొన్ని విచిత్ర పరిస్థితుల్లో నేను చంద్రవంక పేరుతో సినిమాల్లో నటించవలసి వచ్చింది తర్వాత ఆ అశాంతి వాతావరణాన్ని భరించలేక ఈ మధ్యే ఇక్కడికి వచ్చేశాను ఆనంద్ తన ఉత్తరంలో ఈ వివరాలేమీ రాయలేదా?"

లేదు పిన్నీ నువ్వు ప్రస్తుతం తన దగ్గిరే ఉన్నదనీ, చూడాలనిపిస్తే వచ్చి చూడమనీ – రెండేరెండు ముక్కలు వ్రాశాడు వాడు ఉత్తరం అందిన రోజే రెక్కలు కట్టుకొని ఇక్కడ వాలాలనుకున్నాను కాకపోతే ముమ్మరమైన వ్యవసాయపు పనులు తగలటంవల్ల రాలేకపోయాను

'ఈ రోజు నువ్వు వస్తావ్ చాలా మంచివార్తలు చెప్పావ్ నా కెంతో ఆనందంగా ఉంది ఇంకోమాట మధుబాబూ, ఆనంద్ త్వరలో వివాహం చేసుకొనే ఉద్దేశ్యంలో ఉన్నట్టు కనిపిస్తున్నాడు ఆ వివాహానికి పద్మను, బామ్మగార్ని, నీ కూతుర్ని తీసుకు వచ్చెయ్ వాళ్ళను కూడా చూస్తే నాకెంతో సంతృప్తిగా ఉంటుంది అంది అమృత

అలాగే పిన్నీ అని, "ఆనాడు నువ్వు ఆనంద్ వాళ్ళ ఊరు వెళ్ళకుండా ఎక్కడికి వెళ్లావ్?" అటూ తీరుబడిగా మిగతా వివరాలు అడగసాగాడు మధు ఇంకా ఆఫీసునుంచీ ఇంటికి రాలేదు ఆనంద్.

'వినటానికి నీకు ఉత్సాహంగా ఉంటే చెప్పటానికి నాకేం అభ్యంతరంలేదు మధు బాబూ ' అంటూ తన అన్ని అనుభవాలనూ ఆత్మీయంగా వివరించసాగింది అమృత మదుకు

37

"పిన్నీ! ఈ వేళ్టి న్యూస్ పేపరు చూడు – నువ్వు నటించిన 'చారెడేసి కళ్ళు' సినిమాను ఉత్తమ చిత్రంగానూ, నిన్ను ఉత్తమ నటిగానూ గుర్తించి అవార్డులు ప్రకటించింది ప్రభుత్వం , నువ్వు నటించి ఈ మధ్య విడుదలైన రెండు సినిమాలూ వందరోజులు పండుగ జరుపుకోబోతున్నయ్ ఈ సమయంలో నువ్వు 'నట జీవితాన్ని వదలుకొని కళామ తల్లికి దూరంగా వెళ్ళిపోవటం ఎంతో విచారకరం' అని సినిమా పెద్దలు బాధపడుతున్నారు అంటూ తన చేతనున్న పేపరు అమృతకు అందించబోయాడు ఆనంద్

"పేపర్లో ఉన్నదేమిటో నువ్వు చదివావు నాకు చెప్పావు ఇంకెందుకు నాకు ఇది? అంటూ ఆ పేపరును అందుకోలేదు అమృత

" ఏదీ, నన్ను చూడ నివ్వండి' అంటూ ఆ పత్రికను విజయ అందుకొంది

విజయ, ఆనంద్‌లకు కొద్దిరోజుల క్రితమే వివాహమైంది నిరాడంబరంగా మధు తాను ఇచ్చిన మాటకు కట్టుబడినట్టు నాంచారమ్మగార్ని, పద్మను, అమృతను తనతోపాటే తీసుకొని వచ్చాడు ఆనంద్ పెళ్ళికి అప్పుడు పద్మ కనపరిచిన అభిమానానికీ, నాంచారమ్మ చూపించిన వాత్సల్యానికీ ఎంతో ఉప్పొంగి పోయింది అమృత వాళ్ళు అక్కడ ఉన్నన్ని రోజులూ చిన్న అమృతను ఎత్తుకొని దింపలేదు ఆమె చివరకు తాము వెళ్ళిపోతూ అమృతను కూడా స్వగ్రామం వచ్చేయమన్నారు తమతోపాటే. కానీ, అలా చేయలేనని నిర్మొహమాటంగా చెప్పేసింది ఆమె వాళ్ళకు బలవంతంచేసి లాభంలేదనుకొని నిరాశగా వెళ్ళిపోయారు వాళ్ళు

ఇప్పుడు విజయ, ఆనంద్‌ల కాపురం మూడు పువ్వుల ఆరు కాయలుగా భాసిల్లుతోంది ఆ నూతన దంపతుల మధ్య తాను ఉండాలంటే ఎంతో బాధగా ఉంది అమృతకు . ఏటైనా వెళ్ళిపోవాలి కానీ, ఎటు? – అదే అంతు పట్టటంలేదు ఆమెకు ఏమైనా తిరిగి తన అత్తగారింటికి – ఆ ఊరుమాత్రం వెళ్లకూడదన్నది అమృత పట్టుదల

సినిమా చూస్తున్న జనం నటి చంద్రవంకను మరిచిపోలేరేమోగాని ఆమె మాత్రం తన సినీ జీవితాన్ని ఏనాడో మరిచిపోయింది అమృత అందువల్లే ఇప్పుడు తనకు ప్రభుత్వం ఆ వార్డులు ప్రకటించినట్టు తెలిసీ మురిసిపోలేదు ఆమె డబ్బుమీదకాదు, బిరుదులు, బహుమతులన్నా కూడా అమృతకు ఇష్టంలేదు

నిజమే అత్తయ్యగారూ ఆయన చెప్పింది' అంది విజయ, పేపరును అమృత చేతికి ఇచ్చి

మీ ఆయన మాటల మీద నాకు నమ్మకంలేదనా నువ్వు చెబుతున్నావ్? అసలు నాకు ఇవేవీ ఇష్టంలేదు విజయా' అని అక్కణ్ణుంచీ వెళ్ళి-పోయింది ఆ పేపరు పట్టుకొని

చాలాసేపు ఒంటరిగా కూర్చొంది అమృత తనకు ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల గురించి తెలుసు-కోవాలని లేకపోయినా, దినపత్రిక ఆ రోజుదే కాబట్టి ఏవైనా వార్తలు చదువుదామని పేపరు మడత విప్పి మొదటి పేజీ దగ్గిరనుంచీ చూడటం మొదలు పెట్టింది, తర్వాత

అదృష్టానికి దూరంగా వెళ్ళిన మహానటి – మొదటి పేజీలోనే తనను గురించి పెద్ద హెడ్డింగ్-పెట్టి వ్రాశారు పత్రిక వాళ్ళు ఆ ప్రక్కనే అవార్డు పొందిన చిత్రాలు, నటీనటుల పేర్లు దర్శకుల-లాంటి – అన్ని వివరాలు ప్రకటించారు అవి చదివీ ఉత్తేజం చెందలేదు అమృత యధాలాపంగా మరోపేజీ తీసేసరికి 'కావలెను అన్న ప్రకటన కళ్ళబడింది తనకేమైనా పనికి వస్తుందేమోనని ఆ ప్రకటన పూర్తిగా చదివింది

దాంతో అమృతకు ఉత్సాహం అనిపించి లేచి ఆనంద్' అంటూ లోపలికి వెళ్ళింది

ఏమిటి పిన్నీ? – అంటూ భార్యకు సాయపడుతూ వంట గదిలో ఉన్న ఆనంద్ ఇవతలికి వచ్చాడు

ఈ ప్రకటన చూడు ఆ జాబ్‌కు నేను సరిపోతాను అనిపిస్తోంది అంటూ ఆనంద్‌కు చూపించింది ప్రకటనను

నువ్వు ఆయాగా చేరటమా? వద్దు పిన్నీ అన్నాడు ఆనంద్ బాధగా ప్రకటన చదివి

ఏం తల్లి దండ్రులు లేని ఇద్దరు పిల్లలు– వాళ్ళ ఆలన పాలన చూసుకోవటం, చదువు చెప్పటం– వృద్ధులైనదంపతులకు సేవ చేయటమేగా నాకు ఉండే పని? ఇది నాకేం కష్టంకాదు ఇందులో తప్పుకూడా ఏమీ కనిపించటంలేదు ఆనంద్ అవీ కాకుండా ఈ ప్రకటన ఇచ్చిన వాళ్ళది ఒక కుగ్రామమట పల్లెటూరు ప్రశాంతమైన వాతా-వరణం' ఈ విషయంలో నువ్వు నాకు సహకరించు తప్పితే అభ్యంతరం పెట్టవద్దు ఒకవేళ అక్కడి పరిస్థితులు నచ్చకపోతే తిరిగి ఇక్కడికే– నీ దగ్గరికే వచ్చేస్తాను ఏమంటావ్ ఆనంద్? – అడిగింది అమృత

అంతగా ఆశపడి అడుగుతున్న ఆమె మాటలను కాదనలేక పోయాడు ఆనంద్ విజయకు కూడా చివరికి అతడే నచ్చ చెప్పవలసి వచ్చింది

అమృత తాను ఉద్యోగార్థియై వెళుతున్న రోజు


ఆనంద్' ఆవేశంకంటే రక్త సంబంధ గొప్పది నీ తల్లి దండ్రులకు నీ మీద కలకాలం కోపం ఉండదు నీవుకూడా గతాన్ని మరచిపోయి విజయను తీసుకొని ఒకసారి మీ ఊరు వెళ్ళిరా పెద్దలు మనసు మార్చుకుని మీ దాంపత్యాన్ని తప్పక ఆమోదిస్తారు వాళ్ళలో పరివర్తన లేకపోతే– నీ ఆత్మాభిమానాన్ని చంపుకొని బ్రతకమని మాత్రం నేను సలహా ఇవ్వను ఏమంటావ్? అని అడిగింది అమృత

నేను కూడా అదే అనుకున్నాను పిన్నీ కన్న కొడుకుగా నా ధర్మాన్ని నేను నిర్వర్తిస్తాను సరేగాని పిన్నీ నీవు ఆ ఊరు వెళ్ళగానే- అన్ని పరిస్థితులను తెలుపుతూ నాకు వెంటనే ఉత్తరం వ్రాయి నీకు అక్కడి పద్ధతులు ఏ మాత్రం నచ్చక పోయినా వెంటనే వచ్చేయ్ ఒక వేళ ఉద్యోగంలో నే ఉండి పోయేట్లైతే తెలియ జెయ్యి నేనే అప్పుడప్పుడు విజయతో సహా అక్కడికి వచ్చి పోతూం-టాను అన్నాడు ఆనంద్ విజయ కూడా అంతే చెప్పింది

వాళ్ళిద్దరి దగ్గిరా వీడ్కోలు తీసుకొని బస్ ఎక్కింది అమృత

(ఇంకా ఉంది)

ఇవేమన పద్యాలు



బ్రతుకులన్ని మాయ భవ బంధములు మాయ
తెలివి మాయ తన్ను తెలియమాయ
మాయనెఱువాడె మర్మజ్ఞుడగు యోగి
విశ్వదాభిరామ వినురవేమ.

పిల్లలు వారి మానసిక ప్రవృత్తులు

పిల్లలు - తెలివిలేమి



డాక్టర్ (శ్రీమతి) జయానాగరాజ
మానసిక వేత్త

"మా పాప అస్సలు ఏడ్వనే ఏడ్వదండి ఎంచక్కా నిదురపోతూ వుంటుంది ' లేక మా బాబు ఆకలివేస్తే కూడా అధగడండి తనంతట తను ఆడుకుంటూ వుంటాడు మారాం అస్సలు చేయడు అని సగర్వంగా చెప్పుకునే తల్లులు ఎందరో! కాని తగు మాత్రంగా నిద్రపోవడం లేవడం ఆకలితో ఏడ్వడం, తల్లిని చూచి ఆనందంతో కండ్లు మెరవడం, చిన్నగా చిరునవ్వు నవ్వడం యివన్నీ బాల్యంలోని సహజగుణాలు చేయవలసిన పనులు చేయకుండా స్థాణువులా పడివుండి మంచి పాప' అనబడే బిడ్డ తెలివి-తక్కువది అని తలంచరు చాలామంది

మూడు నెలలోపుగా "మెడలు నిలపడం," తల్లిని, దండ్రిని గుర్తుపట్టడం, తన కాలు చెయ్యి పరీక్షగా చూస్తూ తనను తాను తెలుసుకోవడం, మూడు నుంచి నాలుగు నెలలలోపు బోర్లపడం, ఐదవ-నెలలో కూర్చోగలగడం, పాకడం మొదలైన శైశవక్రీడ లొనర్చడం ఎనిమిది తొమ్మిది నెలలో నడక "అమ్మ, తాతా, పాప అనడం మొదటి జన్మదినోత్సవం నాటికి తప్పటడుగులు వేసి నడవడం, అందరినీ పేరు పేరునా గుర్తు పట్టుతూ పాపా దా అమ్మ పో ' పిట్టహత్ అనే రెండు పదాల మాటలు అంటారు బిడ్డలు, మెదడు-పెరుగుదల తెలివితేటలు సరిగ్గా గనుక వుంటే కాని మేదడు పెరుగుదలలో గనుక అంతరాయం వస్తే తెలివి లేమి తనానికి దారి-తీస్తుంది మొదటి సంత్సరం నుంచి నాలుగో ఏడువరకు చాలా చురుకుగా పనిచేస్తుంది.మెదడు అన్ని మాటలు చెప్పడం సంగతులు గుర్తు పుంచుకుని చెప్పడం (రిమెంబరెన్స్ అండ్ రీకాల్) పలానా అప్పుడు పలానా సంగతి జరిగింది యిప్పుడదే జరగవచ్చు (యాబ్ స్ట్రాక్షన్) అని తలపోయడం, చెప్పింది వెంటనే తెలుసుకోవడం గుర్తు పట్టడం (రికగ్నిషన్) ఒక్కసారి చెప్పింది మరవకుండా వుండడం (కన్ సాలిడేషన్) మొదలైన-వన్నీ అలవడతాయి అందుకే మనం మూడొ ఏట పిల్లలనుబడికి పంపడం జరుగుతుంది మా వాళ్లందరికీ వారసత్వం అంది అందరూ ఆలస్యంగా మాట్లాడతారు అని అనుకోవడం ఎప్పుడో ఆరేళ్లనాడు మాట్లాడతారు అంటే పిల్లలలో లోపం వుందనే అనుకోవాలి నడకలో గాని మాటల్లోగాని ఆలశ్యం గనుక గమనిస్తే అది తెలివిలేమితనం మూలంగా సంక్రమించిందనే చెప్పాలి

కొంత మంది పిల్లల్లో అన్నీ సరిగ్గా వున్నా యించుమించు చదవవేసిన నాడు చదివింది గుర్తు వుండకపోవడం వ్రాయలేకపోవడం, చదవ-లేకపోవడం లాంటి లక్షణాలు కనుపిస్తాయి చదవకముందు కాకరకాయ చదివింతరువాత కీకరకాయ అన్నట్లుంటుంది వీరి సంగతి దీనికి కూడా తెలివితెటలలోపమే కారణం (ఇంటలెక్చ్యు-వల్ డెఫిసిట్)

తెలివిలేమితనంలో ఎన్నోరకాలు బుద్ధి మాంద్యం (స్లో లెర్నర్) వీరికి జ్ఞాపకశక్తి సమయాను కూలత వుండదు పెరుగుదలలో ఎక్కువతేడా కని-పించకపోయినా చాకచక్యంలో వెనుకబడి వుంటారు వీరు పెద్ద చదువు చదవలేరు మేదావులు కాలేరు 'జడ్డితనం (ఎడ్యుకబ్లీ రిటార్డెడ్) వీరు ఏదో వ్యవ-హారికంగా పనికివచ్చే చదువు తమ జీవనోపాధికి సరిపోయే వృత్తిని నేర్చుకోగలరు వికాస విహీనత వీరికి చదువు ఏమాత్రం అబ్బదు చాలా ప్రయత్నం మీద ఏదో ఒక చిన్న వృత్తిని ఒకరి చేతి క్రింద శిక్షణ క్రింద చేయగలుగుతారు (ట్రెయినబుల్ గ్రూప్)-మరోతెగ పూర్తి బుద్ధిహీనత' (ఇన్స్టిట్యూషన్ టైప్) వీరు జీవితంలో ఏమీ చేయలేరు అలా ప్రాణాలతో నిరర్థక జీవితాన్ని గడుపుతుంటారు

సామాన్యంగా కాక పెద్ద తలతో పుట్టే పిల్లలకు తెలివితేటలు ఎక్కువ వుంటాయనుకుంటారు కొందరు కాని ఆ పెద్ద తలకాయలో నీళ్లు వుంటాయి (హైడ్రో కెఫాలస్) మెదడుకు నీరు-కమ్మిందని సాధారణంగా చెప్పుకునే జబ్బుయిది అందులో వుండేది మామూలు నీరుకాదుగాని వెన్నె-ముక మెదడులో వుంటే ఒక రకమైన రసం (సెరిబ్రో స్పైనల్-ఫ్లూయిడ్) అది పుట్టుకతో, లేక పుట్టిన వెంటనే పొడ చూపుతుంది ఎక్కువగా పెరగక ఒకస్థాయిలో వుండిపోతే అంత ప్రమాదంకాదు (అరెస్టెడ్ హైడ్రో కెఫాలస్) కాని విపరీతంగాపెరు-గుతూ పోతే మెదడునుఒక ప్రక్కకు త్రోసి పుచ్చు-తుంది ఈ రసం మరి తెలివితేటలు పూర్తిగా లోపిస్తాయి

తల చాలా చిన్నగా వుంటుంది కొందరికి (మైక్రో-కెఫాలీ) ఈ తలలో మెదడు చాలా తక్కువగా వుంటుందని ఇది కూడా పుట్టుకతోనే సంక్రమించే-జాడ్యం దాతువులు (జీన్స్)తక్కువ వున్నా, ఎక్కువ వున్నా కూడా మెదడు మీద దెబ్బ తీస్తుంది మంగోలిసం ఒక రకమైన రుగ్మత, ఇది జన్మధాతువు-లకు సంబంధించినది

బిడ్డ గర్భాశయమందు వున్నప్పుడు మూడు నెలల వరకు ఎదగిన పిండానికి తల్లికి సంక్రమించిన జబ్బులద్వారా తెలివిలేమి సంక్రమించవచ్చును మసూచికం, పచ్చకామర్లు, క్షయ, యితరేతరమైన అంటువ్యాధులు, లైంగికంగా వచ్చే జబ్బులు అన్నీ కూడా గర్భాశయం శిశువుకు అంటుకుంటాయి శారీరక వైకల్యం కలగకపోయినా మెదడు మీద దెబ్బతీసి తెలివి హీనమైన (రెటార్డెడ్) బిడ్డలు కలుగుతారు గర్భంలో వున్నప్పుడు కుడి కడుపుకు దెబ్బతగిలినా, మూర్ఛరోగం వచ్చినా, రక్తపుపోటు ఎక్కువగా కలిగినా, గర్భిణీ స్త్రీల వాయురోగం" (టాక్సీమియా ఆఫ్ ప్రెగ్నెన్సీ) కలిగినా కూడా పుట్ట-బోయే బిడ్డకు హానికలుగుతుంది కొంతమంది తల్లులు గర్భాన్ని విచ్ఛిన్నం చేసుకోడానికి మందులు వాడుతారు ఆ మందులు కూడా పిండం మీద వ్యతిరేకంగా పరిణమిస్తాయిగాని గర్భంపోదు అటువంటి పిల్లలు కూడా మతిహీనతతో పుట్టు-తారు

బిడ్డలు పుట్టే సమయంలో ఎక్కువకాలం పట్టినా, కాళ్ళు ముందరగా వుండి పుట్టినా (బ్రీచ్



డెలివరీ) పుట్టిన వెంటనే ఏడ్వకపోయినా ప్రాణవాయువు చాలక మెదడు దెబ్బతింటుంది (ఎనోక్సియా ఎట్‌బర్త్) ఇలాగే నెలలు తక్కువగా పుట్టి కొంతమందికి తెలివిలేమి సంక్రమించవచ్చును పుట్టిన వెంటనే కూడా వచ్చుకామెర్లు చంటి పిల్లలకు రావచ్చును ఈ జాఢ్యం కూడా ప్రమాదకరమే


ఒక్క ఏడాదిలోపు పిల్లలకు మంచం మీద నుంచో లేక వుయ్యాలలో నుంచో పడి తలకు దెబ్బలు తగులుతాయి లేదా ఎక్కువగా జ్వరంవచ్చి వాయువులాగా వస్తుంది చంటి బిడ్డ జబ్బులు. కోరింత దగ్గు, వుబ్బుకామెర్లు, కడుపులో బల్ల మొదలైన జబ్బులు కూడా బిడ్డ మెదడును పాడుచేసి ఎడ్డివానిగా తయారుచేస్తాయి

తల్లికి బిడ్డకు సంక్రమించే అవాంతరాలవల్ల వచ్చే తెలివిలేమితనం సుమారు 23% శాతం నుంచి 28% వరకూ వున్నది ధాతువులలేమి, వయస్సు మీరిన తల్లిదండ్రులకు పుట్టే పిల్లలు, తల్లిదండ్రుల రక్తంలో పం. (ఆర్‌హెచ్ ఫాక్టర్) మూలంగా సంక్రమించే జాడ్యం మేనరికంవలన వచ్చే చేటు, అంతా కలిసి మరో 15 నుంచి 20 శాతం వరకూ వుంటాయి దీనిని అరికట్టాలంటే తల్లిదండ్రులు తమ పుట్టబోయే బిడ్డగురించి, అటుపై పుట్టిన పిదప తగు జాగ్రత్తలు తీసుకోవలసి వుంటుంది అంతేగాని చీకటింట పంది శివుడిస్తే కంటి" అని తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోకపోతే మరి తెలివిలేమి బిడ్డలు పుట్టడం తథ్యం

ఏ శారీరక లోపాలు లేనిదే కొంతమంది పిల్లలు మందగొడితనంగా వుంటారు వీరు నిజంగా మతిహీనులు కారు కాని తమ చుట్టూవున్న వాతావరణంగాని, తమ తల్లి దండ్రులుగాని తమను ఉత్తేజ పరిచేటట్లు చేయలేదన్నమాట (సూడో రిటార్డేషన్) ఇటువంటి పిల్లలు వ్యక్తిగతంగా చురుకుతనాన్ని అలవరచుకోరు ఎక్కువగా వత్తిడి, వయస్సుకు కావలసిన ఆహ్లాదము లేనినాడు కూడా మనస్సు కుంటుపడి ఏమీ చేయడానికి తోచక మందంగా వుండి పోతారు ఆడుకునే ఆటవస్తువులు తోటివయస్సు స్నేహితులు ఓపికగా నేర్పే తల్లి దండ్రులు, మనస్సును ఉత్తేజపరిచే పరికథల లేమి కూడా యిటువంటి మందకొడితనాన్నికి దోహదం చేస్తుంది (ఎమోషనల్ స్టరవ్టింగ్) ఈ చిన్నారులను ఉత్తేజపరచి చక్కటి బిడ్డలుగా మలచవచ్చును

తల్లిదండ్రుల నుంచి వేరుపడ్డ బిడ్డలు, అనాథాశ్రమాలలో పెరుగుతున్న పిల్లలు, చిన్నప్పుడే చదువు నెపంతో ఆరేండ్లలోపు బిడ్డలను హాస్టల్సులో పెరగ నివ్వడం, ఇవన్నీ కూడా పిల్లలనుకృంగతీస్తాయి మానసికంగా కృంగిపోయిన పిల్లలు చలాకీగా వుండలేరని వేరే చెప్ప నవసరంలేదు □

ధర్మపథం



మనశ్చాంచల్యము

మనస్సు ఎప్పుడూ చలిస్తూనే ఉంటుంది అది క్షణ కాలమైనా నిలకడగా ఉండదు దాన్ని నిశ్చలంగా ఉంచాలనే దృఢ సంకల్పంతోనే మహర్షులు అడవులలో నివసించేవారు వారు స్థిర సంకల్పంతో, కఠిన నియమాలతో తపస్సు చేస్తూ ఉండినా, ఒక్కొక్కప్పుడు మనశ్చాంచల్యానికి లోబడేవారు ఇక సామాన్యుల సంగతి చెప్పనక్కర్లేదు మనం భగవంతుని ధ్యానానికి కూర్చున్నా, పూజకు కూర్చున్నా మనస్సును నిలకడగా ఉంచుకోవాలనే దృఢ సంకల్పంతోనే ఉంటాము మనస్సును గట్టిగా ఉంచినా, అది క్షణంలోనే ఇతర విషయాల మీదికి పోతుంది మన ప్రయత్నం విఫలమైపోతుంది మనశ్చాంచల్యం గురించి, చాలా చిన్నప్పుడు విన్న పద్యం తరచుగా గుర్తుకు వస్తూ ఉంటుంది దానిలో కొంచెం భాగం స్ఫురణకు రాలేదు కాని, దాని అభిప్రాయం ఇది-

రెండు కప్పల బరువును తెలుసుకోడానికి తూచే తక్కెడలో ఉంచేటప్పుడు, ఒక కప్పను త్రాసులో పెట్టి, మరొకదానిని రెండో వైపు పెట్టే సరికి మొదటి కప్ప త్రాసు నుంచి తప్పించుకుపోతుంది దానిని తిరిగి త్రాసులో పెట్టేసరికి రెండో కప్ప త్రాసు నుంచి దాటువేస్తుంది రెండు కప్పలూ త్రాసులో ఉండడం కుదరనే కుదరదు దీనినే కప్పల తక్కెడ వ్యవహారమని అంటారు మనస్సు కూడా అలాంటిదే! వలలో చిక్కిన అడవి పంది, దానిని రాపాడి నలగగొట్టి, త్రాళ్ళు తెంపి, పారిపోవునట్లు మనస్సును నిర్బంధంలో ఉంచినా, తప్పించుకొనిపోతుంది మిక్కిలి శ్రమపడి చేపను గాలంతో పట్టి బుట్టలో వెయ్యగా అది మిడి పడుతుంది ఆ రీతిగనే మనస్సు మిక్కిలి చలిస్తూ ఉంటుంది ఈ విధంగా నేను నిలిపిన చోట నిలవకుండా ఇటునటు తొలగిపోతూ నన్ను నానా చిక్కులూ పెడుతున్న ఈ మనస్సుతో పోరలేకుండా ఉన్నాను ఓ దేవా! నన్ను కనికరించి ఆ మనస్సు నాకు లొంగి ఉండేటట్లు చెయ్యి"

ఇలా మనశ్చాంచల్యానికి చక్కని దృష్టాంతాలు చూపబడినవి మనస్సును నిలకడగా ఉంచడం కొంత వరకూ అసాధ్యమే! అయినా, నిరుత్సాహ పడక నిరంతరం దాని స్థిరత్వా ప్రయత్నం చేస్తూనే ఉండాలి అలా ప్రయత్నం చెయ్యగా, చెయ్యగా, కొన్నాళ్ళకు మనస్సును చలింపకుండా నిలపవచ్చును దానికి ప్రశాంతమైన ఏకాంత ప్రదేశం ఎంతో అనుకూలంగా ఉంటుంది మనస్సును స్థిరంగా నిలపగలిగితే ఎట్టి కార్యాన్నయినా సాధించవచ్చును- □

—బులుసు వేంకటరమణయ్య

ఈ తరం యువతరం

బాధ్యత లెరుగని భారత యువకులు
అయినారు అమెరికన్ ఆలకాపరులు
అవుతున్నారు షాంపూలను స్వాహా
చేసే హిప్పీలు
విద్యా గంధం విలువ తెలియని
విద్యార్థులు
అవుతున్నారు హీరోల ఫానులై
వ్యర్థులు
ప్రతి యువతి కావాలనుకుంటుంది
సినీ తార
జీవిత పరమార్థం విస్మరించి మనసార
పడకటింటికి పరిమితం కావల్సిన
శృంగారం
నడి బజారులో స్వైర విహారం
ధన మదాంధులు, కామాంధులు
అందమైన ప్రతి స్త్రీ తమ సొంతం
కావాలని
దివా రాత్రులు సంచరిస్తారు ద్విపాద
పశువులు
వ్యభిచారం వేశ్యా వాటికలనే పరిమితం
గతం
వాడ వాడలా ఏ వేళనైనా లభ్యం
ప్రస్తుతం
దర్జాకొరకు, మతిమరపు కొరకు
మాన్యులు
అనాగరికతో వ్యసనపరులై
సామాన్యులు
సేవిస్తున్నారు మధువును నాడు, నేడు

— శారద మిత్ర

వారఫలం

30-11-1984 శుక్రవారం మొదలు 6-12-1984 గురువారం వరకు

★ **మేషం :** మీది భారీ వ్యాపార మయినా, పత్రికా వ్యాసంగ మయినా, గ్రంథ రచన య్మెనా బాగా లాభ ప్రదాయకంగా ఉండే వారం అనవసరంగా నెత్తి కొచ్చిన వ్యాజ్యాలందు మనో వేదన తీరి పోతుంది క్రొత్త మెషినరీ కొనుగోలు చేయాలనే సంకల్పం నెరవేరుతుంది స్త్రీలకు అనుకూల వార్తలు వింటారు

★ **వృషభం :** ప్రభుత్వ రంగాన ప్రసిద్ధులను కలిసికో గలరు వ్యవహార పరిష్కారాన్ని అందికోగలరు మిత్రులకు సహాయం చేయగలుగుతారు క్రయ విక్రయాలందు ఆదాయం ఆర్జింప గలుగుతారు స్త్రీలకు కుటుంబానందం, ఉద్యోగమందు ఉత్సాహం రేకెత్త గల వారం

★ **మిధునం :** ఇది మంచిది, ఇది కాదు యిలా చేయనా, వద్దా అనే మీమాంసతో కాల యాపన చేయకండి, పనులు పోగొట్టుకోకండి వస్తు సేకరణ శ్రమకరమ్మైనా, వ్యాపారంలో జాప్యం ఉన్నా ప్రయత్న లోపం చేయకండి, అంతా సుకరం కాగలదు స్త్రీలకు సభా గౌరవం కొందరకు, పత్రికా గౌరవం కొందరకు లభ్యం కావటం నిశ్చయం

★ **కర్కాటకం :** పేరు ప్రఖ్యాతులకు ప్రాకులాడకండి కాని పోని వ్యవహారాలలో జోక్యం చేసుకోకండి ధనార్జనా ప్రయత్నాలు విరమించుకోకండి ఉద్యోగ యత్నాలు శ్రమకరమ్మైనా మానుకోకండి అంతా సుఖంగా ఆనంద దాయకంగా నెరవేరగల వారమే స్త్రీలకు శుభ కార్య తత్పరత

★ **సింహం .** అన్ని విదాలా అన్ని రంగాలలో, ముఖ్యంగా రాజకీయ రంగాన మీకు మేలున్నది మిత్రులో, అధికారులో సహాయం చేయనున్నారు పోగొట్టుకున్న ఉద్యోగం మరలా అందటం విశేషం గదా! స్త్రీలకు లావా దేవీలలో అనుకూలం, నూతనాంశాలు గ్రహింపునకు రావటం, సాహితీ మార్గాన పేరు ప్రఖ్యాతులార్జించటం చెప్పదగిన ముఖ్యాంశాలు

★ **కన్య .** శని' గ్రహాను గ్రహాన, ధనలబ్ధికి, క్రయ విక్రయాను కూలతకు, వ్యాపారమందు నూతనోత్సాహం ఏర్పడి తీరుతుంది 'లాటరీ 'రేసుల' లాంటి వ్యవహారాలలో అనుబవమున్న వారు తీవ్రంగా యత్నించ దగినవారం స్త్రీలకు కుటుంబ సౌఖ్యం, శుబకార్య చర్చలు అప్రయత్న దనాదాయం చేకూరగల వారం గ్రహించండి

★ **తుల :** అసాధ్యమయినా విషయమ్మైనా సుసాధ్యంగా పరిణమిస్తుంది మీ ఆరోగ్యంలో మార్పు రావటం కూడా గమనింప గలుగుతారు ప్రజారంగంలో మీ ప్రతిష్ట హెచ్చెడిమార్గాలుంటాయి ఎంతో కాలంగా ఎదురు చూచే వ్యవహారం ఈ వారం సానుకూలం స్త్రీలకు - ఒడిదుడుకులు లేకుండా, లాభదాయకంగా వారం గడుస్తుంది

★ **వృశ్చికం :** అపనిందలు రాకుండా చూచుకోండి అనవసరమ్మైన వ్యవహారాలలో జోక్యం కలుగ జేసికోకండి వివాదగ్రస్త విషయాలలో తలదూర్చకండి ఇతరుల చేజిక్కిన ద్రవ్యం అందటం చాలా కష్టం కదా! అయినా శ్రమించాలి గృహాదాయం చాలా మందికి లభ్యం కాగలదు స్త్రీలకు వస్తు సేకరణకు, బంధు సమాదరణకు, ఆదాయానికి అవకాశమున్నది

★ **ధనుస్సు :** విరోధి వర్గంతో ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది క్రయ విక్రయ రూపాప ధనార్జన చేయగలరు ఇతరుల బాధ్యత పైన వేసికోవటం ఏ మంత మంచిది కాదు కొందరకు సభా గౌరవానికి ఆస్కారమున్నది స్త్రీలకు హటాత్తుగా ఆస్తి సంక్రమణకు ఆస్కారం గలవారం

★ **మకరం :** పరులకుసహాయం చేయటం మానవ లక్షణ మయినా, అదే పనిగా వ్యర్థంగా కాలయాపన చేయకండి వృత్తిరీత్యా బాగా శ్రమించపలసిన వారం పోగొట్టుకొన్న ఉద్యోగ సంపాదనా యత్నంలో నిమగ్నులు కాగలరు కొందరకు సర్వానుకూలత, కొందరకు కొన్ని వారాల్లైన పిదప మేలు సంభవం స్త్రీలకు ఖరీదైన వస్తువులు కొనే అవకాశమున్నది

★ **కుంభం :** ఎవరెవరికి ఎంతెంత యిచ్చారో, ఎంత చేతి కందిందో, ఏ వ్యవహార మందు ఏం లభ్యమయిందో గమనించి మెలగండి మితాలూకు వస్తులు పోగొట్టు కొంటారేమో, జాగ్రత్త పడండి వృత్తియందు వికాసమున్నది మరలా ఉద్యోగంలో చేరుతారు స్త్రీలకు నూతనాంశాలు గ్రహించటం, కించిత్తు ధనాదాయాన్ని పొందటం సూచితం

★ **మీనం :** క్రయ విక్రయ లాభ మున్నది అవసరాలకు ద్రవ్య మందుతుంది అధిక విద్యార్జనావకాశాలేర్పడుతాయి విద్యా రంగంలో ప్రముఖులను కలిసికోగలుగుతారు స్త్రీలకు అప్రయత్న ధన లాభం, వ్యవహారానుకూలం, నూతన గృహ నిర్మాణయత్నాలందు నిమగ్నత చెప్పదగిన అంశాలు

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి




జలుబూ, పడిశెంతో పాపకి కంటికి కునుకులేదు

విక్స్ వేపోరబ్‌తో యిక ఆ రాత్రి హాయిగా నిద్ర పట్టింది
(అప్పుడే మరి తల్లి మమత కనిపించేది)

ఈ జలుబుతో వచ్చిన తిప్పలేమిటంటే, తన దాకా వస్తేనేగాని తెలియదు మరి. అవడానికి మామూలు జలుబే, కాని దాంతో రాత్రంతా నిద్రకి నోచుకోరు. యిక ముక్కు దిబ్బెడ వెయ్యడం, కారడం. ఖళ్ళు - ఖళ్ళుమని దగ్గు, ఒళ్ళంతా నెప్పులూను. పడిశెం పది రోగాల పెట్టు! పసిపాప ఎలా భరించగలదు గనక! అటువంటప్పుడేగదా తల్లి ఆపేక్ష, చల్లని చేతుల చమత్కారం కనిపించేది– పాప ముక్కుకి, గుండెలకి, గొంతుకి, వీపుకి ఆ ఆపేక్షతో విక్స్ వేపోరబ్ రాసినప్పుడు.
ఆ వీపుమీద విక్స్ వేపోరబ్ రాయడం మర్చిపోకండేం? అలా చెయ్యకపోతే, మీరు పడ్డ శ్రమంతా ఆమాత్రంగానే ఉండిపోతుందిక.
మమతతో నిండిన మాలీసుతో తన క్రియని ప్రారంభిస్తుందిక. దీనిలోని ఔషధీయుక్తమైన ఆవిరితో ముక్కుదిబ్బెడ పోతుంది. మరి దాంతోనే శరీరంపైన దీని ప్రభావంతో ఒంటి నెప్పినుంచి ఉపశమనం కలుగుతుంది.
ఈ రకంగా మమతతో నిండిన ఉపచారంతో పాప హాయిగా నిద్రపోతుంది. యిక ప్రొద్దున్నే కళ్ళు తెరవగానే మునపటిలాగా కులాసాగా వుంటుంది.





విక్స్ వేపోరబ్

ఇస్తుంది హాయిగా
ఊపిరి పీల్చుకునేలాంటి ఉపశమనం
ఇక కులాసాగా ఉండగలిగే అనుభవం.

తిరునామములు – సమగ్ర పరిశీలనము:–

శ్రీ వైష్ణవ సంప్రదాయానికి పరమ ప్రమాణాలు రెండు పరాశర పారాశర్యాది ముని దృష్ట సంస్కృత వేదాంత భాగ మొకటి, శర కోప మునీంద్రాది పరిదృష్ట ద్రవిడ వేదాంత భాగ మొకటి ద్రవిడ వేదాంత భగవత్స్వరూప గుణ విభవాదులను తనివి-తీర అనుభవించిన ఆళ్వారులు పాడినది, తాళ లయాన్వితమై పాడదగినది శరకోపముని తన రచనలలో తిరునామచ్చొల్ అని వాడడంవల్ల వీటన్నిటికీ తిరునామములు అనే వ్యవహారం ఏర్పడింది ఈ ద్రావిడ తిరునామ లక్షణానికి ఏమాత్రము తీసిపోని తెలుగు గేయాలు తెలుగు తిరునామములు వీటి అర్థం శ్రేష్ఠమైన భగవన్నామ వైభవ ప్రతిపాదక గేయాలు అని అన్నమాచార్య, రామదాస, వేంకట్రాద్రి సామి, త్యాగరాజాదుల కీర్తనలు భక్తి పారమ్య దృష్టితో ఈ కోవవే అయినా, విశిష్టా ద్వైత, శ్రీ వైష్ణవ సంప్రదాయ ప్రతిపాదక-ముద్రవే నివి గనుక తిరునామాలు కావు కేవలం ఆ సంప్రదాయ ప్రతిపాదకాలే తిరునామాలు వీటిని దివ్య నామాలనడం కూడ ఉంది కన్నడులు పురందర దాసాది భక్తవరుల కీర్తనలను దేవర నామ అని వ్యవహరిస్తారు తెలుగు దేశంలో శ్రీ వైష్ణవులలో వ్యాప్తిలో ఉన్న ఈ తిరునామాలను డాక్టర్ కిడాంబి నరసింహాచార్యులు సేకరించి ప్రచు-రించారు ఈయన నిజామాబాద్ జిల్లా ఆర్మూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపన్యాసకులు ఈయన తాము సేకరించిన తిరునామాలను తలస్పర్శిగా పరిశోధించి "తిరునామములు – సమగ్ర పరిశీ-లనము" అనే సిద్ధాంత వ్యాసం సమర్పించి కాకతీయ విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టం పొందారు ఈ గ్రంథం అవిష్కరణ అక్టోబర్ 20 వ తేదిన శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ యాజమాన్యాన జరిగింది అధ్యక్షత వహించిన డాక్టర్ దాశరధి కృష్ణమా-చార్యులు, గ్రంథావిష్కర్త, రాష్ట్ర ప్రభుత్వ సమా-చార సాంస్కృతిక శాఖ కమిషనర్ శ్రీ పి వి ఆర్ కె ప్రసాద్, వక్తలు, శుభాకాంక్షులు ప్రొఫెసర్ ఎం కులశేఖరరావు, మహా విద్వాంసులు శ్రీ మరింగంటి శ్రీ రంగాచార్యులు, ప్రొఫెసర్ కోవెల సుప్రసన్న, డాక్టర్ బి నరసింహాచార్య గ్రంథ వైశిష్ట్యాన్ని, గ్రంథకర్త కృషిని వివరించారు కిన్నెర సంస్థ అధ్యక్షులు, మాజీ పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం వి నారాయణరావు ప్రారంభంలో స్వాగతం చెప్పారు గ్రంథకర్త డాక్టర్ కిడాంబి నరసింహాచార్యులు కృతజ్ఞత తెలిపిన తర్వాత కిన్నెర కార్యదర్శి శ్రీ మద్దాళి రఘురాం వందన సమర్పణ చేశారు ఈ గ్రంథాన్ని ఆంగ్ల, హిందీ [illegible] అనువదిస్తే చాల ప్రఖ్యాతి కలుగు-[illegible] కర్తకు నా సలహా

వారపత్రిక 30-11-'84

హైదరాబాద్ నోట్‌బుక్

శ్రీ ధన్వంతరి జయంతి:–

విష్ణ్వంశావతారమైన ధన్వంతరి జననం గురించి ఇతిహాస పురాణాలలో విబిన్నత ఉన్నా, అమృత మధన అమృత మధన సమయంలో క్షీరాబ్ధినుంచి ఆవరించినట్టున్న కథ ఎక్కువ వ్యాప్తిలో ఉంది సుశ్రుతుడు చెప్పిన ధన్వంతరి కౌశీతకీ బ్రాహ్మణంలో ఉల్లేఖించిన ధన్వంతరి ఒకరే కావచ్చునని, ఆతని కాలం క్రీస్తు పూర్వం 2500 అని, అతడే శల్య తంత్రానికి మూల పురుషుడని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ది హిస్టరీ ఆఫ్ మెడిసన్ ఇన్‌చార్జి డాక్టర్ బి రామారావు నిర్ణయించారు 5 వ శతాబ్దిలో విక్రమాదిత్యుని ఆస్థానంలో వున్న ధన్వంతరి వేరు అయన గొప్ప వైద్యుడు కావచ్చును డాక్టర్ రామారావు ఉదహరించిన అపూర్వమైన

ధన్వంతరిః దివోదాసః
కాశిరాజః తథాశ్వినౌ,
నకులం సహదేవశ్చ
షడేతే వ్యాధి ఘాతకాః


అనే శ్లోకం నుంచీ కూడా ధన్వంతరి ప్రాచీనత్వం నిరూపితం ఈ ధన్వంతరి జయంతిని గోపాలా-చార్యులుగా లక్ష్మీపతి మెమోరియల్ ఆయుర్వేద శాస్త్ర పరిశోధక మండలి అక్టోబర్ 23 న త్యాగరాజ గాన సభలో వైభవోపేతంగా జరిపింది ఈ ఉత్సవానికి భారతీయ హోమియో వైద్యశాఖ డైరెక్టరు డాక్టర్ జి శ్రీ రామచంద్ర వరప్రసాదరావు అద్యక్షత వహించారు రాష్ట్ర ప్రభుత్వ వైద్యం ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నరేంద్ర లూథర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు శ్రీమతి సబద్ర ధన్వంతరి ప్రార్థన, అన్నమాచార్యుల బ్రహ్మ కడిగిన పాదము కీర్తన పాడిన పిదప మండలి అధ్యక్షులు, ఉస్మానియా మెడికల్ కాలేజి సమ్మాన్యా-చార్యులు డాక్టర్ డి వి సుబ్బారెడ్డి స్వాగతం చెప్పారు ధన్వంతం, గోపాలాచార్యులు, లక్ష్మిపతి చిత్రాలను పూలమాలతో అలంకరించిన పిదప ప్రఖ్యాత పౌరాణికులు శ్రీ కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు వివిధ పురాణాలలో చన్వంతరి ప్రాదుర్భావం గురించి వివరించారు డాక్టర్ బి లక్ష్మీదేవి ఆరోగ్యంకోసం మానవుడు ఆచరించవలసిన దిన చర్య తెలిపే 'ఆరోగ్య గీతం ఆలపించిన పిదప వైద్యశాస్త్రి అనే పేరుతో ఆయుర్వేద మహోపాధ్యాయ డాక్టర్ వేటూరి శంకర-శాస్త్రి మండలి పక్షాన ప్రచురించిన ఆచారాలు – అంతర్యాలు అనే గ్రందాన్ని ముఖ్యాతిధి శ్రీ నరేంద్ర లూథర్ ఆవిష్కరించారు దీనిలో సామాన్య ప్రజా-రోగ్యంకోసం అనుసరించవలసిన పద్ధతులు తెలి[illegible] 15 వ్యాసాలున్నాయి వాటిని గురించి ఇన్‌స్టిట్యూ[illegible] ఆఫ్ ది హిస్టరీ ఆఫ్ మెడిసన్ ఇన్‌చార్జి డాక్టర్ [illegible] రామారావు ప్రసంగించారు అనంతరం అధ్యక్షుల డాక్టర్ శ్రీరామచంద్రవరప్రసాదరావు వైద్య చింతామణి కర్త వల్లభేంద్రుల చిత్రపటం ఆవిష్క-రించారు భారతీయ వైద్యశాఖ మాజీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఐ సంజీవరావు ప్రసంగిస్తూ వల్లబేంద్రులు 16 వ శతాబ్దంలో ఉన్న గొప్ప వైద్యులని ఆయన రచించిన వైద్య చింతామణి తెలుగుదేశంలో విశేష వ్యాప్తిగల గ్రంథమని అన్నారు తర్వాత ముఖ్య అతిధి ఆయుర్వేదాచార్య శ్రీ వెంపటి కోటేశ్వరశాస్త్రిని సన్మానించారు శ్రీ శాస్త్రి తెనాలి వాస్తవ్యులైన గొప్ప వైద్యులు మాత్రమే కాక వ్యాకరణాదీతర శాస్త్రా-లోను విద్వాంసులు, సంస్కృతకవులు శ్రీ లూథర్ ప్రసంగిస్తూ, అన్ని వైద్య పద్ధతుల సమన్వయం అవసరమని, వచ్చే ప్రణాళికలో ఆయుర్వేదాభి-వృద్ధికి ఇప్పటికన్నా ఇబ్బడి ముబ్బడిగా డబ్బు కేటాయిస్తామని అన్నారు అధ్యక్షులు శ్రీ ప్రసాదరావు తమ ప్రసంగంలో ఆయుర్వేదం గడచిన నాలుగు దశాబ్దాలుగాను, విదేశీయుల పాలన వల్లనూ వెనుక బడిందని, కాని, దానికి గొప్ప భవిష్యత్తు ఉందని అన్నారు వైద్యులు చికిత్సకన్నా రోగ నిరోధానికి ఎక్కువ ప్రయత్నించాలని అన్నారు మండలి సంయుక్త కార్యదర్శి శ్రీ యాదగిరి వంధన సమర్పణ తర్వాత నాట్యాచార్యులు శ్రీ వి ఎస్ రామమూర్తి శిష్య బృందం నాట్య ప్రదర్శనం జరిగింది ప్రదర్శనంలోని అలరిప్పు, జతి స్వరం, ధన్వంతరి ప్రాదుర్భావం, మురళీ గానలోల, ఒకపరి ఒకపరి నటన మాడినార్, నౌకా చరిత్ర, మహిషాసురమర్దని తిల్లానలలో ధన్వంతరి ప్రాదుర్భావం, మహిషాసుర-మర్దని ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి నాట్య ప్రదర్శనంలో కుమారీమణులు వేటూరి చందన, అత్తిలరాయ్, నీరజాసేన్, బుక్కపట్నం మురాళీ రాజగోపాల్, కె అపర్ణ, రజతారావు పాల్గొన్నారు నట్టువాంగం శ్రీమతి మంజులా రామస్వామి నిర్వహించారు మృదంగం శ్రీ బాలు శాస్త్రి

ఉపశ్రుతి:–

ఒక మహా పండితుని గురించి చర్చ జరుగుతూంది ఆయన అంత నైష్ఠికులు ఆయన కుమారులు పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నా తాగుబోతులెలా అయ్యారో? – అన్నాను తండ్రిగారు నిర్యాణానంతరం స్వర్గంలో చేసే సోమ పాన రంభా సంభోగాలను కుమారులు ఇహలోకంలోనే ప్రారంభించారు ప్రయోగాత్మకంగా – అని చలోక్తి విసిరారు సహ పత్రకారులు శ్రీ పి రామప్రసాద్

–తిరుమల రామచంద్ర

పరీక్షల సమయమా ?
కష్టపడి చదివే
సమయం...



పూర్తిగా ఆరోగ్యంగా
ఉండాల్సిన సమయం,
కాంప్లాన్®
తీసుకోవలసిన
సమయం.

కేవలం కాంప్లాన్®లోనే అతనికి అవసరమయ్యే అధిక పోషణనిచ్చే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి.

పిల్లలూ బాగా ఆరోగ్యంగా ఉండటం అవసరం, అది మరి వాళ్ళు పరీక్షలకి చదువుతూన్నప్పుడు మరీ అవసరం. అందుకే మరి తల్లులకు తెలుసు పరీక్షల సమయం అంటే కాంప్లాన్ తీసుకోవలసిన సమయం అని

<u>ప్రోటీన్లు, హుటాహుటీగా పెరుగుదలకు తోడుపడే పోషక పదార్థాలు</u> కాంప్లాన్‌లో ప్రోటీన్లు (20%) ఉండటమే కాకుండా పిల్లలకోసం అత్యుత్తమమైన ప్రోటీన్లు (పాల ప్రోటీన్లు) ఉన్నాయి. దాంతోబాటే, పిల్లల అధిక పోషణకు అవసరమయ్యే 22 యితర కీలక ఆహార పదార్థాలు, అంటే కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ పదార్థాలూ అటువంటివి ఉన్నాయి.

మీ పిల్లలకి యివ్వడం మొదలెట్టండి కాంప్లాన్—రోజుకు రెండుసార్లు ప్రతిరోజూ.

కాంప్లాన్ రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ-కుంకుమపువ్వు, ఐస్‌క్రీం,స్ట్రాబెరీ సువాసనలలో దొరుకుతుంది—ప్లెయిన్ (సాదా) గా కూడా దీని రుచి అంటే మరి పిల్లలకెంతో ఇష్టం!

ప్రొటీన్	రిబొఫ్లానిక్
కొవ్వు పదార్థాలు	నికొటినమైడ్
కార్బొహైడ్రేట్	కాల్షియమ్
కేల్షియమ్	పాంటొథెనేట్
ఫాస్ఫరస్	కోలిన్
సోడియం, క్లోరైడ్	పైరిడాక్సిన్ (బి6)
(సఎల్ రూపంలో)	విటమిన్ బి12
పొటాషియమ్	ఫోలిక్ ఏసిడ్
ఐరన్	విటమిన్ సి
అయోడిన్	విటమిన్ డి
విటమిన్ ఎ	విటమిన్ ఇ
విటమిన్ బి1	విటమిన్ కె

పాలు కలప నవసరం లేదు



కాంప్లాన్® – సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం



శ్రీ విజయరామ కంబైన్స్
నిర్మాత
అట్లూరి తులసీదాస్
దర్శకత్వం
ఎ.మోహన గాంధి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్
ఎ.సారథి
చక్రవర్తి • పరుచూరి బ్రదర్స్ • ప్రసాద్ బాబు